

# ముఖారి రాగం

పసితనంలోనే తల్లిని కోల్పోయింది. ఊహ తెలిసేసరికి తండ్రి కూడా మరణించాడు. ఆస్తికి ఏకైక వారసురాల యిన ఆమెను మేనమామ చేరదీశాడు. ఆమె ఆస్తిని అతని స్వార్థానికి ఉపయోగించినా ఆమె కాదనలేదు. ఆనందమే ఎరుగని ఆమె జీవితం లో మలుపు ?

## తమిరిశ జానకి



"రండమ్మా... రండి..." ఆదరపూర్వకమైన చిరునవ్వుతో ఎదురువొచ్చింది ముత్యాలు

ముందే ఉత్తరం రావడంవల్ల తను హైదరాబాద్ వెళ్ళి, అమ్మాయిగార్ని కూడా ఉండి తీసుకొచ్చాడు రాజన్న.

చిన్నగా నవ్వుతూ ముత్యాలు పలకరింపుకి బదులిచ్చిందేగాని, వెంటనే లోపలికి నడవలేదు స్వరూప.

ఆ గేటు లోపల అడుగు పెట్టగానే ఆమెకి కలిగిన హృదయ స్పందనకి పులకరింతలకి, భావనా మధురిమకి మనసు తొట్రుపడిన మాట నిజం... తీయని బాధలో.... అనిర్వచనీయమైన భావోద్రేకంలో మనసుపడే తడబాటు అది.

తప్పిపోయిన బిడ్డకి కన్నతల్లి కనిపించగానే కలిగే ఆనందం వంటిది ఆమె మానసిక స్థితి ఈ క్షణంలో.

పదిహేను సంవత్సరాల తర్వాత తిరిగి ఆ ఊళ్ళో... స్వంత ఊళ్ళో తను పుట్టి పెరిగిన ఊళ్ళో... స్వంత ఇంట్లో అడుగు పెట్టింది. ఆపేక్షతో ఆ పరిసరాల్ని... ఆ ఇంటిని తన చూపుల్తో తడిమింది. గుండె గొంతుకలో కొట్టుమిట్టాడిన అనుభూతికి లోనైంది. కళ్ళు చెమర్చాయి.

"అమ్మగారూ... ఆగిపోయారేం? రండి లోపలికి అన్నట్టు చూసింది ముత్యాలు. సామాను లోపల గదిలో పెట్టి వొచ్చాడు రాజన్న. చెమరించిన కళ్ళలో గత జ్ఞాపకాల తెరలు అల్లల్లాడాయి స్పందన అనే గాలి ఊపుకి.

అక్కడ... వరండా మెట్ల కింద... మట్టిలోవేసి ఉంది చుక్కల ముగ్గు. కానీ ఆమె కళ్ళకి ఆ ముగ్గు స్థానంలో రెండే రెండు గీతలు కనపడుతున్నాయి... ఆ గీతల్లో ఒక గీత తానుగా, మరో గీత తన తండ్రిగా కనపడుతున్నాయి.

"ఏవిటి నాన్నగారూ! మీరు వేస్తున్నారా ముగ్గు?"

"ఏం చేస్తాం మరి? పనిమనిషి రాలేదీ పూట"

"అయితే మీకు ముగ్గులెయ్యడం వొచ్చా?" కళ్ళు అందంగా తిప్పుతూ ఆశ్చర్యం వొలకబోసింది చిన్నారి చిట్టి స్వరూప.

"ఓ.... బ్రహ్మాండంగా వేస్తాను. ఇదిగో స్వరూప చూడు చిటికెలో వేసేస్తాను... ఒక గీత తిన్నగా గీసి అలాగే దాని కింద మరో గీత గీశాడు ముకుందరావు.

"అంతేనా ముగ్గు?"

"అంతేనమ్మా. ఏం? బావులేదా?"

"బానే ఉందనుకో రైలు పట్టాల్లాగా.. దీనిమీద రైలు బొమ్మ కూడా వేసేస్తే?..."

"అల్లరి పిల్లా... ముద్దుగా కూతురి చెవి పట్టుకుని లాగాడు. అప్రయత్నంగా స్వరూప చెయ్యి తన ఎడమ చెవిమీదకి వెళ్ళింది. ఆలోచనల బారినుంచి బలవంతంగా మనసుని మళ్ళించుకుని వరండా మెట్లు ఎక్కింది. ఇంటి లోపల అడుగు పెడుతుంటే మరిన్ని

స్మృతులతో ఎద బరువెక్కింది.

"ముందు అమ్మాయిగారికి వేడి వేడి కాఫీ ఇవ్వు" అని రాజన్న భార్యని కంగారు పెడుతుంటే.."అమ్మాయిగారి స్నానానికి నీళ్ళు తోడి సిద్ధం చెయ్యమని భర్తని కంగారు పెడుతోంది ముత్యాలు. ఇద్దరూ ఎవరి పనిమీద వాళ్ళు వెళ్ళగానే ఆ గదిలో వున్న ప్రతి వస్తువునీ పరిశీలనగా చూస్తూ నిలబడింది స్వరూప.

పాత ఫర్నిచరే... ఎన్నేళ్ళ నాటిదో... ఎప్పటిదో... తనకి ఊహ తెల్సిన నాటిదే ఉంది ఆ గదిలో...

పాతవైనా ఎంతో అందమైనవి... చాలా గట్టివి... ఒక్కటీ విరగలేదు. నగిషీలు చెక్కిన ఆ కుర్చీలు, సోఫా, బల్లలు... అన్నీ శుభ్రంగా తుడిచి అందంగా సర్ది ఉంచాడు రాజన్న. గుండ్రటి టీ పాయ్ మీద ఫ్లవర్ వాజ్‌లో ఆ రోజే పెట్టిన జూకా మందారాలు నవ్వులు వెదజల్లుతున్నాయి.

గోడకి ఉన్న పెద్ద వెంకటేశ్వరస్వామి పటానికి గుచ్చి ఉన్న అగరొత్తులు ఆ గదిని పరిమళ భరితం చేస్తున్నాయి. ఆ గదినే కాదు... స్వరూప జ్ఞాపకాలని కూడా...

నిశ్చలంగా ఆనాటినుంచి ఈ నాటివరకూ ఇలా ఈ గోడకి అంటి పెట్టుకుని ఉన్న ఈ స్వామి ఎన్ని లీలలు చేశాడు? ఏమీ ఎరగనట్టు ఎలా చూస్తున్నాడో!...


"స్వామికి నమస్కరించమ్మా..." అగరొత్తులు వెలిగిస్తూ అన్నాడు ముకుందరావు.

"అగరొత్తులు పటానికి నేను పెడతానివాళ" చేతులు జోడిస్తూ అంది.

"నీకు అందదు కదమ్మా..."

"నువ్వు నన్నెత్తుకో... అందుతుంది..."

"అబ్బో... గట్టిదానివే..." మురిసిపోతూ కూతుర్ని ఎత్తుకున్నాడు. తను గట్టిదా?...



ప్పి... అప్రయత్నంగా నిట్టూర్చింది స్వరూప. ఆ పెద్ద కుర్చీ మీద చెయ్యి వేసింది ఆప్యాయంగా... ప్రేమగా.. ప్రాణంలేని వస్తువులమీద ప్రేమా?... ఔను.. తన తండ్రి ఎపుడూ కూర్చునే కుర్చీ అది.. దాన్ని చూస్తుంటే తండ్రి అందులో కూర్చుని ఉన్నట్టే కనపడుతోంది...

"అమ్మాయిగారూ కాఫీ..."

"ఊ" అందుకుంది కాఫీ గ్లాసు ముత్యాలు చేతిలోంచి.

కాఫీ తాగి, స్నానం చేసి ముందు వరండాలోకి వొచ్చింది.

ముత్యాలు వంట పనిలో ఉంది.

రాజన్న చెట్లకి నీళ్ళు పోస్తున్నాడు.

కాంపౌండ్‌లో కుడివైపు మూలగా మామిడి చెట్టు... నిండా పిందెలతో ఉంది... ఆ చెట్టు... ఔను... తన తండ్రి స్వయంగా తన చేతుల్తో నాటిన ఆ మామిడి చెట్టు కళ్ళ ముందు తండ్రిని నిలబెట్టింది మళ్ళీ.

"ఎప్పుడో... ఎన్నేళ్ళకో కాస్తుంది కదా నాన్నగారూ... పైగా మీకు మామిడి పళ్ళంటే ఇష్టమే లేదు. అసలు తినరు కదా? ఎందుకంత కష్టపడి ఎక్కడ నించో తెచ్చి పాతి పెడుతున్నారు?" తండ్రి వీపు మీద వాలిపోయి, ఊగుతూ అడిగింది స్వరూప.

"ఎన్నేళ్ళకో కాస్తే మటుకేం? నా చిన్నారి తల్లి తింటుందిగా..." మురిపెంగా తన గారాల పట్టిని చూసుకున్నాడు.

"మన దొడ్లో ఇన్ని రకాల పూల మొక్కలుంటే ఇంకా ఏవేవో పూల మొక్కలు ఎక్కడెక్కడి నించో తెప్పిస్తూనే ఉంటారెందుకూ మీరు?" మళ్ళీ వెలిబుచ్చింది మరో సందేహం.

"నువ్వు ప్రతిరోజూ జడ నిండా పూలు ఏడాది పొడుగునా పెట్టుకోవాలి... అందుకని... ఏ సీజన్లో పూలు ఆ సీజన్లో ఎప్పుడూ మన ఇంట్లో పూస్తూనే ఉండాలి"

కిలకిలా నవ్వింది.

పెద్దయిపోయాక నేనీ ఊళ్ళో ఉండనుగా నాన్నగారూ! వేరే ఊరెళ్ళిపోతానుగా?"

తెల్లబోయాడు ముకుందరావు "వేరే ఊరెళ్ళిపోతావా?"

"ఔను... పక్కింట్లో ఆ అక్క ఇంకో ఊరెందుకెళ్ళిపోయిందని నేనడిగితే, ఏ ఆడ పిల్లయినా పెద్దయి పెళ్ళయ్యాక, అత్తారింటికి వేరే ఊరెళ్ళిపోవాల్సిందేనని మీరేగా చెప్పారు మొన్న?"

"ఓ... అదా?" ఆ పిల్ల మాట అర్థమైందిపుడు.

"నిజమేనమ్మా... కానీ.. నిన్ను వేరే ఊరు పంపించను. ఈ ఊరి సంబంధమే, రాజాలాంటి సంబంధం చూసి చేస్తాను... మీ ఇద్దరూ ఈ ఇంట్లోనే నా కళ్ళముందే ఉండాలి"

ముకుందరావుకి పుట్టిన పిల్లలు మొదటి ముగ్గురూ బతకలేదు. తర్వాత చాలా సంవత్సరాలకి పుట్టింది స్వరూప. భార్య పోవడంతో తల్లీ, తండ్రీ తానే అయి పెంచుకొస్తున్న ఆయనకి కూతురంటే అపురూపం.

***

స్వరూప తొమ్మిదో తరగతిలో ఉండగా రెండుసార్లు ముకుందరావుకి మైల్డ్‌గా హార్ట్ ఎటాక్ రావడంతో బెంగ పెట్టేసుకున్నాడు కూతురి గురించి.

అందుకే పదో తరగతి పూర్తవగానే, పదిహేనేళ్ళకే కూతురి పెళ్ళి నిశ్చయించేశాడు. అబ్బాయికి ఏదైనా ఉద్యోగం ఈ ఊళ్ళోనే వేయించి కూతురు, అల్లుడు తన ఇంట్లోనే ఉండేలా ఏర్పాటు... పెళ్ళి ఘనంగా జరిగిపోయింది.

కానీ దురదృష్టవశాత్తూ... పెళ్ళి జరిగిన రోజు సాయంత్రం పెరట్లో ఆ చివరెక్కడో మూలగా ఉన్న నీళ్ళ గదిలోంచి ఇవతలికి వస్తున్న పెళ్ళి కొడుకుని తేలు కుట్టి... అది చాలా ప్రమాదకరమైన, విషపూరితమైన తేలు కావడంతో.. ప్రాణం విడిచాడు అతను.

ఈ వార్త చెవుల పడుతూనే కుప్పలా కూలిపోయాడు ముకుందరావు. మళ్ళీ ఆయన లేచి తిరిగింది లేదు. అసలే బలహీనంగా ఉన్న గుండె తట్టుకోలేకపోయింది.

కూతురి చేతిని బావమరిది సంజీవి చేతుల్లో పెట్టి కన్నుమూశాడు.

*     *     *

"ఎక్కడికి వెళ్తున్నాం మావయ్యా?"

"మా ఊరు"

"నేను కూడానా?"

"ఔనమ్మా... ఇంకనించీ మాతోపాటే మువ్వాను"

"మరిక్కడ ఈ ఇంట్లో ఎవరూ ఉండరా?"

"రాజన్నని, ముత్యాల్ని ఔట్ హౌస్‌లో ఉంటూ, ఈ ఇల్లు కనిపెట్టుకుని ఉండమన్నాను. పొలం పనులు చూడటానికి వేనిటు పక్కకొచ్చినపుడు దిగడానికి ఉండాలిగా ఈ ఇల్లు...



సింహం

"అడవిలోకి సరదాగా వెళ్ళారు రేవంత్, రేవతి. సడన్‌గా వారికెదురుగా ఓ సింహం వచ్చింది! కంగారుపడిన రేవతి— "షూట్... షూట్!" అంటూ అరిచింది.

"సారీ! నా కెమెరాలో ఫిల్మ్ అయిపోయింది!" నింపాదిగా బదులిచ్చాడు రేవంత్.

—జోకర్ (హైదరాబాద్)

అప్పుడప్పుడు హైదరాబాదొచ్చి కనపడమన్నాను కూడా రాజన్నని''

అలా... పదిహేనేళ్ళ కిందట... తన పదిహేనో ఏట... ఆ ఇంట్లోంచి ఆ ఊర్నించి వొచ్చేసింది స్వరూప తన తండ్రి కన్న కలల్ని కలలు గానే ఉంచి.

తనకొచ్చిన కుట్లు, అల్లికలు, కత్తిరింపులూ అన్నీ స్వరూపకి నేర్పి ఎప్పుడూ ఏదో ఒకటి ఆ పిల్ల చేత కుట్టిస్తూనే ఉండేది మేనమామ సంజీవి భార్య కనకం. వాళ్ళకి అయిదుగురు కూతుళ్ళు. ఆ అయిదుగురికి అత్తయ్యకీ తనకీ కావాల్సిన జాకెట్లు తనే కుట్టేది స్వరూప. ఎప్పుడూ ఊరికే కూర్చునేది కాదు. ఏదో ఒక పని కల్పించుకుని చేస్తూనే ఉండేది. ఎటొచ్చీ ఆ పిల్ల వెనక ఉన్న ఆస్తి పాస్తులు ఆ పిల్లని ఇంట్లో వెట్టిచాకిరీ పాలపడకుండా చేశాయి. మావయ్యా, అత్తయ్యా ఎలా చెప్తే అలా ప్రతి విషయంలోనూ వాళ్ళ ఇష్ట ప్రకారమే నడుచుకునేది.

ఏడాది గిర్రున తిరిగింది.

''స్వరూపని చదువులో పెడతారా?''

''ఉష్.... గట్టిగా అనకు, ఆ పిల్ల వినగలదు''

''ఏం వింటే?'' అర్థం కాలేదు కనకానికి.

''నువ్వో పిచ్చిదానివి... లేకపోతే ఆ మాట అడగవు''

''మీ ఉద్దేశం ఏమిటో? నాకేం అర్థంకాలేదు''

''ఏవుందీ? అమాయకంగా, మన చెప్పు చేతల్లో ఇపుడున్నట్టే ఉండడం మంచిది. చదువులో పెట్టామంటే.. అందర్లోనూ తిరుగుతూ నలుగుర్నీ చూసి అన్ని విషయాలూ తెల్సుకుని తెలివిమీరిపోగలదు.. ఆస్తిపాస్తులున్న పిల్ల మన చెయ్యి జారిపోవచ్చు. మన చెప్పు చేతల్లో ఉండకపోవచ్చు... ఆస్తి ఈ గడప దాటి పోకుండా ఉండాలంటే మన అవసరాలకీ, మన ఖర్చులకీ ఆ పిల్ల ఆస్తి ఉపయోగించుకోవాలంటే ఆ పిల్లని చదువులో పెట్టకుండా ఉండాలి'' వివరించి చెప్పాడు సంజీవి.

''అబ్బ! ఎంత గొప్ప బుర్రండీ మీది..'' సంబరపడిపోయింది కనకం.

''ఇంక మీకెందుకూ... నాకొదిలి పెట్టండి ఆ పూచీ అంతా. ఆ పిల్ల మనసు, ఆలోచనలూ దేనిమీదకీ పోకుండా నాలుగ్గోడల మధ్య ఉండేలా చూసుకుంటాను. ఆ పరిస్థితిలో ఉన్న ఆడది ఎలా తలొంచుకుని పడి వుండాలో లెక్చర్లు దంచుతూ ఆ పిల్లకి బ్రెయిన్‌వాష్ చేసే బాధ్యత నాది... సరేనా''? భరోసా ఇచ్చేసింది.

''అయితే... ఇంక మన బతుకులో బంగారం పండినట్టే. వొచ్చే జీతం ఇంటి ఖర్చులకే సరిపోదు. అయిదుగురాడపిల్లల పెళ్ళిళ్ళు ఎలా చేస్తానా అన్న దిగులు నేనింక పడనక్కర్లేదు. ఆపిల్ల ఆస్తితో మన పిల్లల పెళ్ళిళ్లు దివ్యంగా చేసేయచ్చు.

***

''ఈ రోజుల్లో ఆడ పిల్లల పెళ్ళిళ్ళు చెయ్యడం అంటే మాటలా? ఏ సంబంధానికి

వెళ్ళినా వేలకివేలు కట్నాలడుగుతున్నారు. ఈ వరస చూస్తుంటే... అసలెప్పటికి నా కూతుళ్ళ పెళ్ళిళ్ళు చెయ్యలేనేమో అనిపిస్తోంది.''

మావయ్య మాటలకి ఏం మాట్లాడాలో తెలియలేదు స్వరూపకి విని ఊరుకుంది.

''ఈ దిగుల్తో మంచం పడతానేమోనని అదో బెంగ పట్టుకుంది నాకు. ఇంక ఈ కుటుంబానికి ఆ దేవుడే దిక్కు''

''మీరలా మాట్లాడితే నాకు ఏడుపొస్తుంది. బెంగతో మంచానపడి మా కన్యాయం చెయ్యకండి. అమ్మాయి స్వరూప మనసు వెన్నలాంటిది. మన పరిస్థితి అర్థం చేసుకోగలదు' కనకం గొంతులో ఎక్కడలేని దీనత్వం వొలికింది.

''ఏమిటో! ఆడపిల్ల సొమ్ము మీద చెయ్యి వెయ్యాలంటే ప్రాణం చచ్చిపోతుందనుకో సిగ్గుతో''

''మనకి మన పిల్లలెంతో... స్వరూప అంతే మనకి. దాని దగ్గిర మీరు మొహమాటపడనక్కర్లేదు. ఏమ్మా.. అంతే కదూ...'' అసలు సంగతేమిటో తెలియకపోయినా, అంతే నన్నట్టుగా తల ఊపింది స్వరూప అత్తయ్య మాటలకి.

''చూడమ్మా... వేలకివేలు చేతిలో ఉంటేగానీ ఆడపిల్ల పెళ్ళి చెయ్యటం కుదిరేలాలేదు. పెద్దదానికి మంచి సంబంధం ఒకటి నా దృష్టిలో ఉంది. నువ్వు మరోలా అనుకోకపోతే నీ పొలాల్లో ఒక ఎకరం బేరానికి పెట్టి ఆ సొమ్ము పిల్ల పెళ్ళికి వాడుకోమంటావా?... పోనీ... అప్పుగా...''

''అయ్యో! అదేమిటి మావయ్యా... నన్ను పర్మిషన్ అడుగుతున్నావా?... అత్తయ్య చెప్పినట్టు మీకు మీ పిల్లలెంతో నేనూ అంతేకదా! ఔనా? కాదా?''

!'ఎందుక్కాదమ్మా?''

''మరి... అలాంటపుడు... ఆ పొలాలూ... ఆ ఇల్లూ.. ఆ ఆస్తి అంతా మనందరిదీను నా ఒక్కదానిదే ఎందుకవుతుంది? నేనుమటుకు ఏం చేసుకుంటాను అంత ఆస్తి? నీకెపుడు




## తలనొప్పి మందు

మనలో చాలామందికి విపరీతంగా తలనొప్పి వస్తూ వుంటుంది. కొందరికైతేఎన్ని మందులు వాడినా తగ్గదు. అలాంటివారికో చిట్కావైద్యం. ఓ యాపిల్‌ను తీసుకుని రెండుముక్కలు చేయండి. ఆ ముక్కలకు రెండువక్కలా ఉప్పు రాయండి. తర్వాత నెమ్మదిగా బుగ్గలో వుంచుకుని తినండి. రెండువారాలలో మీకు ఫలితం కలిపిస్తుంది.

ఇతర వ్యాధులతో బాధపడ్తూ ఉప్పు మానిన వాళ్లు ఈ ప్రయత్నం చేయవద్దు. ఎందుకంటే ఉప్పు లేకుండా ఈ వైద్యం పనిచేయదు.

—జూపిటర్

కావాలంటే అపుడు ఎలా కావాలంటే అలా అవసరాలకి వాడుకుందుకు నాకేమీ అభ్యంతరం లేదు, అప్పుగా కాదు... అచ్చంగానే'' మనస్ఫూర్తిగా జవాబిచ్చింది.

అత్తయ్య, మావయ్య తప్ప తనకి మాత్రం ఇంకెవరున్నారు? వాళ్ళింట్లోనే కదా తనున్నది! తన బాగోగులు వాళ్ళేగా చూసుకుంటారు... ఆస్తి వాళ్ళచేతుల్లో పెట్టడంలోనూ, వాళ్ళ అవసరాలకి తన ఆస్తి ఉపయోగపడటంలోనూ తప్పేముంది?...

''ఆ... ఏదోలేమ్మా... నీ పర్మిషన్ లేకుండా నీ డబ్బు వాడుకుంటే రేపొద్దున ఏవైనా గొడవలొస్తే...'' అర్థోక్తిలో ఆగిపోయాడు సంజీవి.

''గొడవలెలా వస్తాయి మావయ్యా? ఆస్తంతటికీ హక్కుదారిణిని నేనే కదా... నీకా భయం అక్కర్లేదు... నువ్వెక్కడ సంతకం పెట్టమంటే అక్కడ సంతకం పెడతాను. నాకు మాత్రం మీరు తప్ప మరెవరున్నారు? నాకు ఆశ్రయం ఇచ్చిన మిమ్మల్ని నమ్మకపోతే ఇంకెవర్ని నమ్ముతాను?...'' నిశ్చింతగా అన్నీ మామయ్య చేతుల్లో పెట్టింది స్వరూప.

తన తాహతుకి మించిన గొప్ప గొప్ప సంబంధాలే తీసుకొచ్చి మూడెకరాలు అమ్మేసి ముగ్గురి కూతుళ్ళ పెళ్ళిళ్ళు అయ్యాయనిపించాడు సంజీవి... ఏ మాత్రం బాధపడలేదు స్వరూప. పైగా మావయ్య కుటుంబాన్ని ఆదుకోగలుగుతున్నందుకు తృప్తి పడింది.

మేనకోడలి మంచితనం సంజీవి పాలిట వరమైంది. అతని జల్సాలు రోజురోజుకీ ఎక్కువయ్యాయి. చీరలూ, నగలూ సంఖ్యలో పెంచుకునే తాపత్రయంలో మునిగితేలుతున్న కనకానికి భర్తని గురించి పట్టించుకునే అవసరం, సమయం లేకపోయాయి.

***

రోజులు గడుస్తున్న కొద్దీ ఏదో తెలియని ఒంటరితనం, ఏదోదిగులు ఆవరించడం మొదలుపెట్టాయి స్వరూపని. ఊరికే కూర్చోకుండా ఎపుడూ ఏదో పని చేస్తూనే ఉంటుంది. కానీ అదంతా యాంత్రికం... మనసులో ఏదో వెలితి ఉండనే ఉంటోంది... ఇంట్లో నలుగురూ తిరుగుతూనే ఉన్నా తనని ఒంటరితనం విడవలేదన్న భావన మనసులో ఎందుకు కలుగుతుందో తనకే తెలియక కలవరపడటం మామూలైపోయింది.

తన దిగులూ, తన కలవరం... ఇదీ అని చెప్పలేని తనలోని గుబులూ తక్కిన వాళ్ళ ఎదుట బయటపడకుండా దిగమింగుకుని, చిరునవ్వుతో తిరగడం అలవర్చుకుంది... కానీ, అలా కూడా బతకనివ్వదే ఈ లోకం...

తను క్రిందటి జన్మలో ఎంతపాపం చేసుకున్నందువల్ల ఈ జన్మలో తన బ్రతుకిలా అయిందన్న అర్థం వొచ్చేలా ప్రతిరోజూ ఇరుగు పొరుగు వాళ్ళు మాటలంటుంటే, అక్కర్లేని సానుభూతి కురిపిస్తూ వాళ్ళేదో మహాపుణ్యాత్ములు తను పాపాత్మురాలు అన్నట్టు చూస్తుంటే... తను చిరునవ్వుతో తిరగటం.. మామూలుగా ఉండటం వాళ్ళ దృష్టిలో నేరమేమో అన్న భావం బలపడి కుమిలిపోయేది... కుంచించుకుపోయేది లోలోపల...

కట్టుకున్న చీర కాస్త పొందికగా కట్టుకున్నా... రోజుకి రెండుసార్లు జుట్టు దువ్వుకుని

జడ అల్లుకున్నా అత్తయ్య ఎందుకలా కళ్ళూ ముక్కూ చిట్లిస్తుందో అంతు పట్టేది కాదు... కాయగూరల వాడొస్తే.. అత్తయ్య నీళ్ళ గదిలో ఉంది కదా తను వెళ్ళి కూరలు తీసుకుందామని వీధి గుమ్మంలోకి వెళ్తే మావయ్య ఎందుకలా ముఖం ముటముటలాడించుకుని కొరకొరా చూస్తాడో అర్థమయ్యేది కాదు....

తనేం తప్పుచేసింది? నిత్యం మనసుని పురుగులా తొలిచేది ఈ ప్రశ్న? దీనికి సమాధానం ఎవరుచెప్తారు ఎవరి నడగాలి?... బుర్ర వేడెక్కిపోయేది ఆలోచనల్తో..

***

ఆ రోజు...

వంటింట్లోంచి ముందుగదిలోకి రాబోయి.. మావయ్య ఎవరితోనో మాట్లాడుతుండటం గమనించి... ఎందుకులే వాళ్ళమధ్య మంచి వెళ్ళటం అని, ఇవతలే ఆగిపోయింది.

వాళ్ళ మాటల్లో తన పేరు స్పష్టంగా వినిపించింది.


“ఔను గానీ... నీ చెల్లెలి కూతురు స్వరూపక్కూడా ఏదన్నా మంచి సంబంధం చూసి పెళ్ళి చెయ్యరాదూ?”

“పెళ్ళా? మళ్ళీ పెళ్ళా?” సంజీవి గొంతులో తృణీకార భావం.

“మళ్ళీ పెళ్ళా అని అంత ఆశ్చర్యపోతావేమిటయ్యా? ఇది వరకు జరిగిన పెళ్ళసలు జరిగినట్టే లెక్క కాదు”

“చాల్లే... పిచ్చి మాటలు మాట్లాడకు.. ఆ పిల్ల వింటే బాధ పడగలదు. ఆడవాళ్ళు పెళ్ళి, భర్త అనే విషయాల్లో ఎంత సెంటిమెంటల్‌గా ఉంటారో నీకు తెలియదు కాబోలు...” చిరాకు ప్రదర్శించాడు స్నేహితుడి మీద.

“చెప్పావు లేవోయ్... నీ బోటి వాళ్ళే వాళ్ళనలా తయారుచేస్తున్నారు... ఎంత



వయసుందనీ ఆ పిల్లకి? ఆ ఈడుకింకా పెళ్ళిళ్ళే చేసుకోవట్లేదు ఎంతో మంది... ఏం పాపం చేసిందనీ ఆ పిల్ల జీవితం అలా తెల్లారటానికి?''

''ఇదిగో మవ్వాట్టే మాట్లాడకు... మళ్ళీ పెళ్ళిమాట ఎత్తడం నా కిష్టంలేదు. ఉన్నదాన్ని ఉన్నట్టు ఉండనీ...'' పుల్ల విరిచినట్టే మాట్లాడాడు సంజీవి.

మావయ్య ఇచ్చిన ఆ జవాబు చెవుల్లో మారుమోగుతూనే ఉంది స్వరూపకి. ఆ రాత్రంతా... ఆలోచనల్తో నిద్రే పట్టలేదు.

అసలిన్నాళ్ళూ ఈ రకమైన ఆలోచనలే రాలేదు. ఇపుడు... మావయ్య స్నేహితుడి మంచి మనసు పుణ్యమా అని లోకమంటే ఏమిటో తెల్సుకోవల్సింది చాలా ఉందని అర్థమవుతోంది.

మూడు ముళ్ళు వేసిన వాడి ముఖం సరిగా చూడనైనా చూడకుండానే ఈ లోకం వొదిలిపెట్టి వెళ్ళిపోయాడా మనిషి... ఎంత గుర్తు తెచ్చుకుందామన్నా గుర్తుకు రావట్లేదు తనకి ఆయనగారి రూపం సిగ్గువల్ల సరిగా చూడలేదప్పుడు. అటువంటి తను... మళ్ళీ పెళ్ళి మాట ఎత్తితే సెంటిమెంటుతో బాధపడతానన్న అభిప్రాయం వెలిబుచ్చాడు మావయ్య...

అంటే దాన్నిబట్టి మామయ్య ఉద్దేశ్యం అర్థమైపోవట్లేదూ?

అసలీ విషయమై ఆయనెప్పుడూ తన దగ్గర ప్రస్తావించలేదే... తన అభిప్రాయం ఏమిటో తెల్సుకుందామని ఎన్నడూ ప్రయత్నించలేదే...

తన భవిష్యత్తు గురించి తనతో ఎప్పుడూ చర్చించలేదే...

నా మంచి చెడ్డా మీదే భారం అని, తను మనస్ఫూర్తిగా వాళ్ళని నమ్మినపుడు.. తన సుఖం, తన సంతోషం గురించి ఆలోచించిన వాడైతే... తన భవిష్యత్తు బాగుండాలని అనుకున్న వాడైతే... మళ్ళీ పెళ్ళిగురించిన ప్రస్తావన తన దగ్గర తీసుకురాకుండా ఉండేవాడా?

కలుక్కుమంది స్వరూప మనసు ఈ ఆలోచనతో. అంతలోనే మళ్ళీ తడబాటు.. ఇలాంటి తలపులు తనలో కలగకూడదేమో...

మావయ్య అన్నట్టు... ఇలాంటి ఊహలు రావడం కూడా పాపం అవుతుందేమో!... ఆడది తప్పనిసరిగా సెంటిమెంట్సుతోనే జీవితం గడపాలేమో!...

స్వరూప మనసులో చెలరేగుతున్న ఆలోచనలు ... రెండు రకాలుగానూ ఊగిసలాడుతున్నాయి... ఇటువంటి సందిగ్ధావస్థలో మంచి చెడ్డలుతనతో చర్చించే నా అన్న ప్రాణి ఏదీ ఈ ఇంట్లో?...

తండ్రి గుర్తొచ్చి ఒక్కసారిగా దుఃఖం ముంచుకొచ్చింది ఆమెకి.

తల్లి ప్రేమ లసలే ఎరగదు...

తల్లీ, తండ్రీ తానే అయి కంటికి రెప్పలా పెంచిన ఆ తండ్రిని కూడా పోగొట్టుకున్న నిర్భాగ్యురాలు తను...



సంపద ఎంత ఉంటే ఏం లాభం?...

కన్న వాళ్ళు ఉంటే మరే కలిమీ అక్కర్లేదు...

కానీ... కానీ... ఆ కన్న వాళ్ళు లేనపుడు... ఈ ఆస్తి కూడా లేకపోయి ఉంటే తన బ్రతుకు దుర్భరమయ్యేది కదా?... ఈ ప్రశ్న స్వరూప మనసుని జాగృతం చేసింది... ఈ

ప్రశ్న స్వరూపని తుళ్ళిపడేట్టు చేసింది.

అప్రయత్నంగా చేతులు జోడించింది ఆ భగవంతుడిని తల్చుకుని...

* * *

నాలుగో కూతురి పెళ్ళి కూడా అతి తేలిగ్గా అయిందనిపించేశాడు సంజీవి.

స్వరూప ఆస్తి పూర్తిగా తమ ఆస్తిగావే భావించుకుంటున్నారు భార్యాభర్తలిద్దరూ.

ఇరుగూ పొరుగూ ఎక్కడ, ఏం నేర్పి పెట్టేస్తారోనని ఎవరిళ్ళకీ స్వరూపని వెళ్ళనిచ్చేది కాదు కనకం.

''మాయదారి లోకం మంచిది కాదమ్మా... నీ బోటి పిల్ల అడుగు బయటపెట్టే లోకం కాదు'' అస్తమానం ఈ మాట అంటూ ఉండేది.

ఏడవాలో, నవ్వాలో తెలిసేది కాదు స్వరూపకి.

ఒక విధంగా ఆవిడన్న మాట కొంత నిజమే అయినా, తనబాగు కోసం కాక, ఆవిడ స్వార్థంతో ఆవిడామాట అంటున్నదేమోనన్న ఊహ మనసుని కలుక్కుమనిపించేది. అంతలోనే... అటువంటి ఊహ వొచ్చినందుకు చెంపలు వేసుకునేది. మరి దాన్ని గురించి ఆలోచించకుండా మనసు మళ్ళించుకుని ఏదో ఒక పని అంది పుచ్చుకునేది. మొదట మొదట కొత్తల్లో... స్వరూప ఇంటి పనులుచేస్తుంటే ''అయ్యో నువ్వెందుకమ్మా'' అనేది కనకం.

కానీ, రానురాను ఆ మాట అనడం మానేసింది.

తర్వాత మెల్లి మెల్లిగా స్వరూపకి అన్ని పనులూ అప్పగించేసింది తను. హాల్లో మంచం నడి మధ్యలో కూర్చుని ఆజ్ఞలు జారీ చేస్తూ.

పనులు చెయ్యటం నామోషిగా గానీ, అదో తప్పుగాగానీ ఎప్పుడూ అనుకోలేదు స్వరూప. తన కూతుళ్ళకి ఏ పని చెప్పకుండా అన్ని పనులూ తనకే చెప్తుందేమిటి అత్తయ్య అని కూడా ఎప్పుడూ అనుకోలేదు.

ఇంట్లో పనిమనిషిని పెట్టకుండా, బోలెడంత ఆస్తికి వారసురాలైన తన చేత ఇంట్లో అన్ని పనులూ అత్తయ్య చేయిస్తోందన్న భావం ఏనాడూ కలగలేదు.

ఆ ఇంట్లోని వాళ్ళల్లో తనూ ఒకతెగా అనుకుందే తప్ప, వాళ్ళు వేరూ, తను వేరూ అని ఎప్పుడూ కల్లో కూడా అనుకోలేదు.

స్వరూప ఆస్తిపాస్తులు తమవే అన్నట్టు హాయిగా అనుభవిస్తున్నందుకే కాక... ఇంట్లో పనులు చెయ్యడానికి స్వరూప ఎప్పటికీ తమ ఇంట్లోనే ఉంటుందన్న సంతోషం కూడా ఉంది కనకానికి.

ఆ సంతోషంతోనే అప్పుడప్పుడు స్వరూపని పొగిడేస్తూ ఉంటుంది ''నీ అంత బుద్ధిమంతురాలు లేదు.. నీ అంత మంచి పిల్ల లేదు'' అంటూ.

ఆ పొగడ్తలు తన ముందరి కాళ్ళకి బంధాలని తెలియదు లౌక్యం తెలియని స్వరూపకి.

ఆ పొగడ్తలు.. అవసరార్థం నాలిక చివర్నించి వొస్తున్న పలుకులని తెలియదు నిర్మల మనస్కురాలు స్వరూపకి.

అసలు నిజానికి అవి పొగడ్తలని అనుకోలేదెప్పుడూ. తన మంచితనాన్నిగుర్తించిన అత్తయ్య మనస్ఫూర్తిగా అంటోందనే అనుకుంది.

* * *

ఆ రోజు...

“ పండగొస్తోంది కదా.. మనల్నే బజారెళ్ళి మనకి నచ్చిన బట్టలు కొని తెచ్చుకోమన్నారు నాన్నగారు” ఆఖరి కూతురు శుభతో అత్తయ్య అంటున్నపుడు అక్కడే ఉన్న స్వరూప సంబరపడింది ఆ ‘మనం’లో తను కూడా ఉందనుకుని.

గబగబా తను కూడా జడ వేసుకుని మొహం కడుక్కుంది వెళ్ళడానికి వాళ్ళతో.

ఎప్పుడూ తీసికెళ్ళరు తనని...

ఇవాళ ఏకళనున్నాడో మావయ్య అందర్నీ వెళ్ళమన్నాడు కాబోలనుకుంది.

“స్వరూపా... స్వరూపా...”

“వొస్తున్నా అత్తయ్యా”

“ఏం చేస్తున్నావు?”

“చీర మార్చుకుందామని..”

“ఇప్పుడెందుకూ చీర మార్చడం?”

“అదే.. మనం ఇప్పుడు బజారువెళ్తాం కదా?”

“నువ్వు కూడా వస్తావా? ఇంకా నయమే.. ఎందుకులేమ్మా... నాకు మాత్రం తెలియదూ బయటికి నలుగుర్లోకి వెళ్ళాలంటే నీకు మనసెంత కష్టంగా ఉంటుందో?... పాపం... ఎందుకులే.. ఎవరికన్నా మొహం చూపించాలంటే నీ లాంటి పిల్లకి ఎంత ఇబ్బందిగా ఉంటుందో నేనర్థం చేసుకోగలను... నచ్చినవి చూపి మేము తెస్తాంగా బట్టలు.. నీ



## సీటు

“నీకు సరిగ్గా కన్పిస్తోందా?” సినిమాహాల్లో భార్యని అడిగాడు రేవంత్.

“కనిపిస్తోంది!” బదులిచ్చింది రేవతి.

“సీట్ బావుందా?”

“బాగుంది!”

“అయితే నువ్వొచ్చి నా సీట్లో కూర్చో!” అన్నాడు రేవంత్.

--జోకర్ (హైదరాబాద్)

కెందుకు... హాయిగా ఇంట్లో కూచో... కూరా, అన్నం వండేసి చారు పెట్టు... మరి వెళ్ళిరామా?''

అవాక్కయి నిలబడింది స్వరూప.

బయటికి నలుగుర్లోకి తను వెళ్ళాలనుకోవడం పొరపాటేనా?...

ఎవరికైన మొహం చూపించాలంటే ఇబ్బందిగా బాధపడకపోవడం తన తప్పేనా?

సిగ్గుతో చితికిపోయింది మనసు....

పాపం... పాపం... అంటూనే ఎంత చక్కగా చురక అంటించింది అత్తయ్య...

ప్చ్... ఆవిడనెందుకూ అనుకోవడం?...

సిగ్గూ, అభిమానం లేనిదానిలా తనెందుకు తొందరపడాలి.

తనదే పొరపాటు... కాస్త ముందూ వెనకా ఆలోచించవలసింది...

తనని తనే తిట్టుకుంటూ వంటపనిలో పడింది.

''అమ్మాయ్!... కాస్త తలుపేసుకో... నేనలా బయటికెళ్ళొస్తాను'' మావయ్య పిలుపుతో ఇవతలకొచ్చింది వీధి తలుపు వేసుకోడానికి.

వంట ముగించి స్టౌవ్ ఆర్పిందో లేదో తలుపెవరో కొట్టినట్టయింది.

ఎవరూ అంటూ తలుపు తీసి చూస్తే ఎదురుగా మావయ్య రెండో అల్లుడు రాఘవరావు... చేతిలో ఎయిర్ బ్యాగ్‌తో.

''మీరా ... రండి... అరుణా, పాప ఏరీ?''

''లేదు... నేనొక్కడినే వొచ్చాను... ఆఫీసుపనిమీద ఈ ఊరొచ్చాను...''

''అలాగా... రండి....'' ముందు మంచినీళ్ళు అందించింది.

''ఎవరూ లేరా ఇంట్లో?'' ఎక్కడా చడీ చప్పుడు లేకపోతే అడిగాడు.

''మావయ్య బయటికెళ్ళొస్తానని వెళ్ళారు. అత్తయ్య, శుభ బజారెళ్ళారు... ఇప్పుడొచ్చేస్తారు... కాఫీ తెస్తానుండండి.''

అతను కాఫీ తాగి, స్నానం చేసివొచ్చి ఆ మాటా ఈ మాటా మాట్లాడుతుంటే, అక్కడే ఎదురుగా కుర్చీలో కూర్చుంది.

''మీరెప్పుడైనా మాఊరు రాకూడదూ... ఇల్లు కదిలినట్టూ ఉంటుంది... మా ఊరు చూసినట్టూ ఉంటుంది'' స్వరూపకి కాస్త ఛేంజ్‌గా ఉంటుందన్న ఉద్దేశంతో అన్నాడు రాఘవరావు.

తను వెళ్ళినా, వెళ్ళకపోయినా... ఆసలతని ఆహ్వానానికి ఏనుగెక్కినంత సంబరమైంది.

''అలాగే... అత్తయ్యనడిగి ఎప్పుడైనావొస్తాలెండి...'' కృతజ్ఞతగా చూసింది.

ఎప్పుడూ ఏదో ఒకటి చెప్తూ, ఉన్న ఊళ్ళోనే ఎక్కడికీ వెళ్ళనివ్వరు తనని... పొరుగూరు పంపుతారా? ఈ ఆలోచన...

స్వరూపలోని పంజరాన్ని చిటికెలో మాయం చేసింది. ఎక్కడలేని నీరసం ఆవహించినట్టయింది. నీలినీడలు కదలాడాయి కళ్ళల్లో.

"ఒక్కరే ఇంట్లో ఉండిపోయారేం? మీరూ అత్తయ్యగారూ వాళ్ళతో బయటికి వెళ్ళకపోయారా?"

"ఆ..." ఒక్కక్షణం తడబడిపోయింది వెంటనే బదులివ్వలేక. మరుక్షణం తేలిగ్గా నవ్వేసింది "ఏమిటో... వెళ్ళాలనిపించలేదు... అందుకే ఇంట్లో ఉండిపోయాను..."

"లాభం లేదు... మీరు మారాలి..."

చటుక్కున తలెత్తి చూసింది అతని మాటలకి.

"ఔనండీ... మీలో మార్పు రావాలి... ఎన్నాళ్ళిలా? ఏదో తప్పు చేసిన వాళ్ళల్లా ఇంట్లోనే దాక్కుంటారు... బయటికి పోనంటే ఎలా?... నలుగుర్లోనూ మూవ్ అవడం అలవాటు చేసుకోండి... మీ పద్ధతేం నాకు నచ్చలేదు..."

స్వరూప గుండె దడదడలాడినట్టయింది...

భయంవల్లకాదు...

ఎదురు చూడని ఆప్యాయతకి...

ఊహించని అభిమానానికి...

అల్చిప్పల్లాంటి ఆమె కళ్ళల్లో కన్నీటి ముత్యాలు పుట్టుకొచ్చాయి...

మనసుకి కష్టం తోచికాదు... బాధవల్ల అంతకంటే కాదు...

కావల్సినవాళ్ళు... కష్టంలో అక్కున చేర్చుకుని... ఆప్యాయతగా... ప్రేమగా నాలుగు మాటలు చెప్తూ, ధైర్యాన్ని కలగజేస్తూ, బాధపడవద్దని మంచిమనసుతో మందలిస్తున్నట్టుగా ఉన్న ఆ మాటలకి కళ్ళల్లో నిలిచిన ఆ ముత్యాలు ఆనంద బాష్పాలు.

తల దించుకుంది అతని కంటపడకుండా.

"మూఢాచారాలు పోవాలి పోవాలి అని గోలపెట్టేదీ మీ ఆడవాళ్ళే... అవి పోకుండా వాటిని అంటిపెట్టుకుని వేలాడేదీ మీ ఆడవాళ్ళే..." నవ్వుతూనే అన్నా చాలా పదునుగా



## నిజం!

ఈగ మనకు ఎంతో చిరాకును కల్గించే కీటకం! ఇంట్లో ఏ మూల తీపి వస్తువు ఉన్నా ఈగలు ముసురుకొంటాయి!

అయితే ఈగలు తాము పుట్టిన దగ్గర్నుంచి చనిపోయేంతవరకూ కొన్ని వందల అడుగుల దూరం మాత్రమే ఎగుర్తాయట! ఇది వింతగా అన్పించినా... నిజంగా నిజం!

—జూపిటర్

ధ్వనించాయి అతని పలుకులు. ఇంకా... ఇంకా... అతనలా మాట్లాడుతుంటే ఎంతసేపైనా వింటూ కూచోవాలనిపించింది స్వరూపకి.

తండ్రి పోయిన తర్వాత... మనసులో ఏకల్మషమూ లేకుండా... ఇంత చనువుగా... మంచిమనసుతో ఏ స్వార్థమూ లేకుండా... తనతో ఎవరూ మాట్లాడలేదనిపించింది...

"అల్లుడుగారా?... ఎంత సేపైంది వొచ్చి?... అయ్యో... మీరొచ్చేటప్పటికి మేమింట్లో లేకుండా పోయామా? ఉత్తరమ్ముక్క రాశారు కాదు వొస్తున్నట్టు..." గుమ్మంలోంచే అల్లుడిని చూసి, హడావిడిపడిపోతూ లోపలికొస్తున్న అత్తయ్య గొంతువిని, కూర్చున్న చోటినుంచి లేచింది స్వరూప.

ఆవిడ తనవంక అదోలా చూడటం గమనించి చివుక్కుమంది మనసు... ఎందుకు? ఎందుకలా చూస్తోంది? అర్థం కాలేదు...

మళ్ళీ అంతలోనే తనకి తనే సర్ది చెప్పుకుంది... ఛ... ఛ... అనవసరంగా అత్తయ్యనెందుకూ అనుకోడం? తనలోని కలవరపాటు మూలంగా... తన మనసే లేనిపోనివి ఊహించుకుంటోందనుకోవాలి. అంతే...

అత్తగారూ, అల్లుడూ మాట్లాడుకుంటుంటే తను మెల్లిగా వంటింట్లోకి నడిచింది అతనికోసం మళ్ళీ బియ్యం పడేసేందుకు.

మరో రెండు మూడు నిమిషాల్లో, అత్తయ్య వంటింట్లోకివొచ్చి ... తను బజార్నించి కొనితెచ్చిన స్వీట్లు రెండు మూడు ఓ ప్లేట్లో పెడుతూ "ఇవి అతనికి ఇచ్చిరా" అంది.

ఆ పని తనకే చెప్తోందనుకుని ప్లేటు అందుకోబోయింది స్వరూప.

"నువ్వొద్దులే... అమ్మాయికి చెప్పాను... అదిస్తుందిలే... నువ్వు పాపం పన్లో ఉన్నావుగా..." ఛెళ్ళున కొట్టినట్టయింది స్వరూపకి.

అయినాసరే... తన మనసు నొచ్చుకున్నట్టు పైకి ఏమాత్రం కనపడనివ్వలేదు.

మామూలుగా ఉండడానికే ప్రయత్నించింది. శుభ వచ్చి ప్లేటు పట్టికెళ్ళింది రాఘవరావుకివ్వడానికి.

అల్లుడు గురించి అత్తయ్య ఏదో చెప్తుంటే... ఉండబట్టలేక అత్తయ్యతో చెప్పుకోవాలనిపించింది... స్టవ్ మీద అన్నం గిన్నెపెడుతూ అంది "వన్నెప్పుడైనా వాళ్ళ ఊరు రమ్మన్నారత్తయ్యా..."

చురుక్కుమనేట్టు చూసిందావిడ "ఇంకేవన్నాడూ?"

ఆ చూపులకి విస్తుపోయింది.

"ఊ... ఊహూ... లేదు... ఇంకేమీ అన్లేదు..." ఆ ప్రశ్న కలిగించిన తుళ్ళిపాటుకి తడబాటు తప్పలేదు మరి.

అసలా ప్రశ్న ఎందుకు?

ఏవిటో ఆవిడ ఉద్దేశం మరి?

మరింకేమీ మాట్లాడాలనిపించక మౌనంగా ఉండిపోయింది. ఊరుకున్నంత ఉత్తమం బోడిగుండంత సుఖం... తండ్రి ఎప్పుడూ అంటూ ఉండే ఆ సామెత గుర్తొచ్చి నవ్వొచ్చింది. తనలో తనే నవ్వుకుంటున్న ఆ పిల్లని చూసి అరికాలిమంట నెత్తికెక్కింది కనకానికి.

ఆ విసుగులో, ఆ కోపంలో తాగబోయిన మంచినీళ్ళ గ్లాసు చెయ్యి జారింది.

అది కాస్తా కాలిమీద పడటంతో... దాని అంచుగుచ్చుకుని మంటపుట్టి, ఉసూరుమంటూ నేలమీద కూలబడింది.


***

అందరి భోజనాలూ అయ్యాక అప్పుడు... కొనుక్కొచ్చిన కొత్త బట్టల ప్యాకెట్లు లోపలి గదిలో కూర్చుని అత్తయ్య విప్పుతుంటే, కుతూహలంగా తనూ అక్కడే నిలబడి చూస్తోంది స్వరూప.

తన చీర తన ఒంటిమీద వేసుకుని, చూసుకుని మురిసిపోతున్న శుభ, తల్లి చేతిలో ఉన్న మరో చీరవంక చూస్తూ అంది "ఆ చీరకూడా నాకెంతో నచ్చిపోయిందమ్మా... అదికూడా నాకే కావాలి."

"ఇది వొద్దు అదే ఎక్కువ నచ్చిందన్నావుగా నీకు! ఇది స్వరూపకిద్దాం అనుకున్నాంగా?"

"అహ... అదికూడా నాకే కావాలి... పోనీ ఓ పని చేద్దాం... దీనిబదులు స్వరూపకి నేను వాడుకునే చీరల్లో ఒకటి ఇస్తాను... నా ఎర్ర పాలియెస్టర్ చీర అయిదారుసార్లేగా కట్టాను... అదిస్తాలే దీనిబదులు... అసలు తనకి ఎక్కువ చీరలెందుకేంటి? బయటికెక్కడికి



వెళ్ళదుగా? నేనైతే రోజూ కాలేజీకెళ్ళాలి...'' ముద్దుగా గుమస్తా తల్లిచేతిలో చీర లాక్కుంది.

"అదీ నిజమేలే... చిన్నదానివైనా బాగానే ఆలోచించి చెప్పావు... ఏమంటావు స్వరూపా?''

ఏమంటుంది? తనేమంటుంది?

తనకసలు ఎక్కువ చీరలెందుకని వాళ్ళంటున్నప్పుడు ఇంక తనేం మాట్లాడాలి?

బయటికెక్కడికీ వెళ్ళదుగా అంటే... ఆ అవకాశం మీరే నాకివ్వట్లేదని నోరువిప్పి చెప్పుకోవాలా? అది మీ మనసుకి తెలియని విషయమైతే కదా నేను కొత్తగా చెప్పుకునేందుకు?...

ఈ ఖర్చులు పెట్టే డబ్బంతా నాదే అయినప్పుడు... ఇలా... శుభ కట్టివిడిచిన చీరలే ఎప్పుడూ నామొహాన పడేస్తూ ఉండటం న్యాయమా అని అడగాలా?...

ఏమడగను?... ఎలా అడగను?

ఏం మాట్లాడను?...

వొద్దొద్దు... కొన్ని సందర్భాలలో నన్నిలా మూగదాన్నిగా ఉండనివ్వండి...

అప్పుడేకదా నేను మీ దృష్టిలో మంచిదాన్ని... లేకపోతే పొగరుమోతు దాన్నిగా నన్ను మీరు చిత్రించరూ? పెద్దదానిగా పేరు తెచ్చుకోవాలని నాకు లేదు... మంచిదనిపించుకోవా లనే ఎప్పుడూ నాతాపత్రయం... అదే నా బలహీనత...

ప్రతి మనిషికీ ఏదో ఓ బలహీనత ఉంటూనే ఉంటుందని నాన్నయ్యే కాలోలు ఓసారి మాటల్లో అంటుండగా విన్నాను. అదే నిజమైతే... నాకున్న బలహీనత ఇదే... లోలోపల నేనెంత కుమిలిపోయినా పర్వాలేదుగానీ... పొగరుమోతునని, పెద్దదాన్నని అనిపించుకోడం ఇష్టంలేదు.

అందుకే... అందుకే... కొన్ని కొన్ని సందర్భాలలో మూగదాన్నిగా అయిపోనివ్వండి నన్ను... చిరునవ్వే సమాధానంగా నిలబడనివ్వండి నన్ను... మౌనం అర్ధాంగీకారం అంటారు...

కానీ... నా మౌనాన్ని మీరు పూర్తి అంగీకారంగానే భావించుకోవచ్చు... మీకే సందేహం అక్కర్లేదు.

"ఏమిటి స్వరూపా... జవాబు చెప్పకుండా అలా బొమ్మల్లే నిలబడ్డావు?..." రవ్వంత విసుగు శుభ గొంతులో.

"ఆ... మీ ఇష్టం... మీ ఇష్టం శుభా... నాకేదైనా ఫర్వాలేదు... నువ్వు చెప్పినట్టు... నేను బయటికెక్కడికీ వెళ్ళేదాన్ని కాదుకదా!..."

"అబ్బా! బతికించావు... మంచిదానివి..." రెండు కొత్త చీరలూ గబగబా తన పెట్లో పడేసుకుంది శుభ.

***

మర్నాడు సాయంత్రం రాఘవరావు ఊరెళ్ళిపోతూ... అత్తగారితో ఓ ముక్క అన్నాడు "స్వరూపగారినీ, శుభనీ ఎప్పుడైనా మా ఊరు పంపించండి. సరదాగా నాల్రోజులుంటారు. "

"అలాగే. దానిదేవుంది నాయనా... శుభవొస్తుందిలే... స్వరూప ఎక్కడికి కదలదు... బలవంత పెట్టటం నాకు ఇష్టం ఉండదు... ఏం చేస్తాం?... ఆ పిల్ల పరిస్థితి అటువంటిది... జాలిపడి ఊరుకోవటం తప్ప ఏం చేస్తాం?" అత్తయ్య ఇచ్చిన ఈ జవాబు విని ఏడవలేక నవ్వుకుంది స్వరూప.

ఇదే జవాబు... 'ఎవరు చెప్పినా వినిపించుకోని మొండిదన్నమాట స్వరూప' అన్న అభిప్రాయం కలిగించింది రాఘవరావులో.

అందుకే అతను మరోమాట అనలేదు.

కనకానికి కావల్సిందీ అదే...

ముందు ముందు మరోసారెప్పుడూ కూడా మళ్ళీ అతను స్వరూపని వాళ్ళ ఊరు పంపించమని అడగకుండా ఉండడమే కావల్సింది...

"ఏదో ... ఎవరి ఖర్మ ఎలా ఉంటే అలా జరుగుతుంది... ఆ పిల్ల నుదిటిన అలా రాసిపెట్టాడా దేవుడు... మార్చడం మనవల్ల అవుతుందా?... మన చేతుల్లో ఏమీలేదు... మనం మాత్రం ఏం చేస్తాం?... ఆ జీవితం అలావెళ్ళిపోవల్సిందే నాలుగ్గోడల మధ్యా... తప్పుతుందామరి... తప్పిద్దామని చూస్తే ఆ పిల్ల మనసు కష్టపెట్టిన వాళ్ళం అవుతాం... ఎందుకులే..." మొహంలో ఎక్కడలేని జాలీ ప్రదర్శిస్తూ అన్నాడు సంజీవి.

వాళ్ళ మాటల్ని ఖండిస్తూ ఏదో చెప్పాలని... ఎన్నో మాట్లాడాలని తనలో కలుగుతున్న ఆవేశాన్ని ప్రయత్న పూర్వకంగా అణిచిపెట్టుకుని మౌనాన్నే ఆశ్రయించింది స్వరూప.

ఆ మౌనంలో రాజుకుంటున్న అగ్నిపర్వతం ఏరోజు బద్దలవుతుందో ఆమెకే తెలియని స్థితి...



## అభిప్రాయం

"రాత్రి జరిగిన వాదనలో నీ అభిప్రాయంతో నేను ఏకీభవిస్తాను!" అన్నాడు నెమ్మదిగా రేవంత్... కోపంగా కూర్చున్న భార్యతో.

"అందువల్ల లాభంలేదు. నేను ఆ అభిప్రాయాన్ని మార్చేసుకున్నాను!" కసుగ్గా బదులిచ్చింది రేవతి.

—జోకర్ (హైదరాబాద్)

ఇంక ఇతరులకేం తెలుస్తుంది?

ఎలా కనిపిస్తుంది?

ఎంత చిత్రమైనది మనిషి మనసు?

ద్వంద్వమైన ఆలోచనలు ఒకే మనసులో ఎంత చక్కగా చోటుచేసుకుని కూర్చుంటా యి?

ఏమని భాష్యం చెప్పుకోవాలి మనసుకి?

ఎలా వర్ణించాలి దాన్ని మాటల్లో?

అయినా అందరి మనసూ ఒక్కలా ఎందుకుంటుంది?...

"తనకెందుకింత సున్నితమైన మనసిచ్చాడా దేవుడు?... చెప్పాలనుకున్నది కూడా పైకి గట్టిగా చెప్పలేకపోవడం ఏమిటి?" ... ప్రశ్నించుకుంది స్వరూప తనని తనే. మావయ్య, అత్తయ్యల మాటల ప్రభావమా ఇదంతా? పాపం... పాపం... అంటూ ప్రతి నిమిషం అక్కర్లేని, అనవసరమైన... స్వార్థంతో కూడిన సానుభూతి ప్రదర్శిస్తూ... గత జన్మలో తనెంతో పాపం చేసుకోబట్టే ఈ జన్మలో తన బ్రతుకిలా బుగ్గి అయిందన్న అభిప్రాయాన్ని బలంగా తన మనసులో నాటేసిన ప్రభావమా ఇది?

తన బలహీనతని ఎదిరించడం ఎప్పటికైనా చేతనవుతుందా తనకి?...

ఇంతకీ తన మనసు పిరికిదా లేక మంచిదా? ప్రశ్నల వలయం చుట్టేస్తుంటే కలవరపడిపోయిందే తప్ప.

తనకి తను సమాధానాలు చెప్పుకోలేకపోయింది సున్నిత మనస్కురాలు స్వరూప.

***

"ఇవాళ కాలేజీకి సెలవేకదే! ఎక్కడికీ బయల్దేరావ్ పొద్దున్నే?"

"ఫ్రెండింటికమ్మా..."

"ఏం ఫ్రెండ్సో ఏమిటో?... ఈమధ్య నీకు తిరుగుళ్ళు ఎక్కువైపోయాయ్..."

"ఏ వయసొచ్చాక, ఏ కాళ్ళునెప్పులో కీళ్ళనెప్పులో పట్టుకుంటే అప్పుడెలాగూ తిరగములే... ఇప్పుడు తిరిగే వయసులో కాళ్ళు బంధించుకుని మూలకూచోవాలా?" గయ్యిమంది ఒక్కసారిగా శుభ.

"నీతో నేను వాదించలేను తల్లీ... నీ ఇష్టం... ఎక్కడికి కావాలంటే అక్కడికి ఊరేగు..." తల్లి మాట పూర్తి కాకుండానే, చెప్పులు తొడుక్కుని విసురుగా బయటికి వెళ్ళిపోయింది శుభ.

"అదన్నమాటా నిజమే... ఈ వయసులో కాకపోతే ఇంకెప్పుడు తిరుగుతారు ఫ్రెండ్సూ, షికార్లూ అంటూ... పిచ్చిపిల్ల... ఇంట్లో వాళ్ళెవరన్నా ఒక్క మాట అన్నా, అడిగినా పడదు... పోన్లే... ఎందుకు పడాలి అసలు? ఆ వయసులో అలాగే ఉంటారు...



ఉండాలి కూడానూ. అది సహజం... ఏమంటావ్?''

అక్కడే, గుమ్మానికున్న బూజు దులుపుతూ ఆ పనిలో నిమగ్నమైపోయిన స్వరూపతో యథాలాపంగా అంది కనకం.

అనడమైతే అనేసిందిగానీ, స్వరూపకూడా వయసులో చిన్నపిల్లేకదా అన్న విషయం

స్ఫురణకి రాగానే నాలిక్కొరుక్కు్ని మాట మార్చేసింది.

"ఏదో... ఆ పెళ్ళయ్యేంతవరకూ ఉంటాయి ఈ సరదాలు. మూడు ముళ్ళూ పడ్డాక తిరగడానికి ఓపికలూ ఉండవు... తీరికలూ ఉండవు..."

"ఎవరికీ తీరికలేనిది నీకేనా? మంచంమీంచి కాలుకింద పెట్టడానికి తీరికలేదు నీకు... అంతేనా?" అప్పుడే స్నానం చేసి లోపలికొస్తున్న సంజీవి ఆ మాటలంటూ పకపకా నవ్వాడు.

"మీకంతా వేళాకోళమే... నేను మంచంమీంచి కాలు కిందపెట్టకుండానే ఇల్లు నడుస్తోందా?" మూతి మూడు వంకర్లు తిప్పింది.

"అబ్బెబ్బే... ఎలా నడుస్తుందీ? పరిగెడుతుందిగానీ..." చివరిమాట మెల్లిగా, కావాలనే దీర్ఘం తీశాడు.

"ఉహూ... అరవయ్యేళ్ళొచ్చి, అడ్డగోడ పట్టుకు నడిచాట్ట వెనకటికెవడో మీలాంటివాడే ... ఈ వయసులో ఇప్పుడు వేళాకోళమాడటం నేరుస్తున్నారా?"

"తెలుగువాడి సామెతలలాగే ఏడుస్తాయేమోలే... ఇంగ్లీషు వాడేమన్నాడో తెల్సా... 'బెటర్ లేట్ దెన్ నెవర్' అన్నాడు... అంటే ఏమిటో వివరించమన్నావా? ఏపనైనా అసలు చెయ్యడం మానేసి, ఊరుకునే బదులు... కాస్త ఆలస్యంగానైనా పర్వాలేదు చేసి చావమన్నాడు."

"ఆహా... అందుకనా పాపం తమరిప్పుడు నేరుస్తున్నది? చాలా సంతోషం... చూడమ్మా స్వరూపా... మీ మావయ్యకి టిఫిన్ పట్టుకొస్తావా?"

"తెస్తానత్తయ్యా..." వంటింటివైపు నడిచింది.

"అలాగే ఆ చేత్తోనే మరో ప్లేటు మీ అత్తయ్యకి కూడా పట్టుకురామ్మా... " వెనకనించి కేకవేశాడు సంజీవి.

గుడ్లురిమి చూసింది కనకం.

స్వరూప తనక్కూడా పట్టుకొచ్చి అందిస్తుందని ఆవిడకెలాగూ తెలుసు.

***

"అదికాదు కిరణ్ ..."

"ఏదికాదు?" కొంటెగా నవ్వాడు శుభని దగ్గిరికి తీసుకుంటూ.

"అహ... ఏం లేదు... మరి..."

"ఊ... మరి..."

"నీకు... మరో ఊళ్ళో ఉద్యోగం ఎప్పుడు దొరుకుతుందా అని?"

"ఓ... అదా... ప్రయత్నిస్తూనే ఉన్నానుగా మరి... అయినా ఇంకో ఉద్యోగం కోసం కాదుగా నేను ప్రయత్నించేది!..."

"మరి దేనికి ప్రయత్నిస్తానన్నావు?..."

"ఈ ఊర్నించి ట్రాన్స్‌ఫర్‌కి... ఇదే ఉద్యోగంలో..."

"ఓ... ఎప్పుడవుతుంది ట్రాన్స్‌ఫర్?"

"ఏం చెప్పగలను నేనుమాత్రం? ఆర్నెల్లు అవచ్చు... ఏడాదికావచ్చు... లేదా మన అదృష్టం బావుంటే తొందరగానే వచ్చేయచ్చు ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు..."

"ఆ రోజు ఎంత తొందరగా వొస్తుందా అని కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్నాను..." ముద్దుగా గునిసింది శుభ.

ఆటో కుదుపుకి ఒక్కసారిగా కిరణ్ మీద పడింది.

"ఏరోజు?" చిలిపిగా ప్రశ్నిస్తూ, ఆమెని మృదువుగా పట్టుకున్నాడు.

సిగ్గుపడింది... సరిగ్గా సర్దుకుని కూర్చుంది.

"ఇవాళెందుకో తెగ సిగ్గుపడిపోతున్నావు?"

"హూ... నీదగ్గరెప్పుడూ సిగ్గు పడుతూనే ఉంటాన్నేను. ఇవాళొక్కరోజే అలా కనిపిస్తున్నానా నీకు?"

"హతోస్మి... నా దగ్గర సిగ్గుపడతానంటున్నావు... అయితే... ఇంకెవరి దగ్గిరా నీకు సిగ్గులేదా?"


"ఛీ... పో..." తనని చుట్టివున్న అతని చేతిని మృదువుగా తోసింది.

"అలాగే... నిన్ను వెంటపెట్టుకుని మరీ పోతాను."

"అందుకేగా... వేరే ఊరికి ట్రాన్స్‌ఫర్ చేయించుకోమని అడిగాను..."

"ఏమిటో నీ పిచ్చిగాని... ఒకరినొకరం ఇష్టపడ్డాం... ఇద్దరం మైనారిటీ తీరినవాళ్ళం... ఇంక భయమెందుకూ? ఎక్కడికో వేరే ఊరెళ్ళిపోయి పెళ్ళి చేసుకుని, అక్కడే ఉండిపోవాలంటావు ఈ ఊరు రాకుండా..."

"నీకు తెలియదు కిరణ్ ... పెళ్ళి చేసుకుని ఈ ఊళ్ళోనే ఉంటే, మన దోవన మనం



## కర్ణుడి భక్తులు

రామాయణ్ సీరియల్ సమయంలో రావణాసురుడు చనిపోయినప్పుడు దేశంలో చాలామంది ప్రజలు రెండు నిముషాలు మౌనాన్ని పాటించారట! అయితే ఆ పిచ్చి మహాభారత్ సమయంలో మరికాస్త ముదిరింది.

మధ్యప్రదేశ్‌లోని బస్తార్ జిల్లాలోని 50 మంది కర్ణుడి వధ తర్వాత మౌన ప్రదర్శనతో ఆగక తమ జుట్టును తీసేసి గుండు చేయించుకొన్నారట! మరి అంత సెంటిమెంటల్‌గా తల్లడిల్లిపోతే ఎలాసార్!

—జూపిటర్

బతుకుతున్నాకూడా బతకనివ్వరు అటు మీవాళ్ళూ, ఇటు మావాళ్ళూ కూడా. మా అమ్మ సంగతి నాకు తెలియనిది కాదు... మీ అమ్మ సంగతి నీకు తెలియనిది కాదు... ఇద్దరూ కూడా మన మనసులు విరిచేసి మనలో అశాంతిని రేకెత్తించే ప్రయత్నాలే చేస్తారు. కులాలు వేరైనా మనం పెళ్ళి చేసుకుని ఈ ఊళ్ళోనే ఉంటే, సుఖంగా మనల్ని బతకనివ్వరు... పెళ్ళి చేసేసుకున్న కొన్నాళ్ళ తర్వాత అయితే... అప్పుడు కొంచెం పర్వాలేదు... అప్పటికి కాస్త సద్దుమణుగుతాయి వాళ్ళ కోపతాపాలు. ఓసారి మా పెద్దక్క చెప్పింది. వాళ్ళ ఊళ్ళో... కులాలు వేరైన ఓ అమ్మాయి, అబ్బాయి ప్రేమించి పెళ్ళి చేసుకుంటే... వాళ్ళ దోవన వాళ్ళు బతుకుతూ, వేరే ఇంట్లో ఉంటున్నాకూడా వాళ్ళ పెద్దవాళ్ళు, ఇరుగుపొరుగువాళ్ళు మాటల్తో చిత్రహింస పెట్టేవారుట. ఆ బాధ భరించలేక వాళ్ళిద్దరూ కల్సి ఓ రోజు ఆత్మహత్య చేసేసుకున్నార్ట ఉత్తరం రాసిపెట్టి... అందుకే... ఏదో ఓ బలహీన క్షణాన మనం

కూడా అటువంటి ఘోరం తలపెట్టకుండా ఉండాలంటే... కనీసం మొదట్లో అయినా... మనకి బాగా తెల్సిన వాళ్ళెవరూ లేని ఊళ్ళో ఉంటే ప్రాణానికి హాయిగా ఉంటుంది... మనశ్శాంతిగా బతకొచ్చు."

"మీ అక్కయ్యా వాళ్ళ ఊరు సిటీ కాదు కాబట్టి అక్కడి వాతావరణం అలా ఉంటుంది. మనం ఉన్నది సిటీలో. ఇక్కడ పరిస్థితి అలా ఎందుకుంటుందీ? పోన్లే... ఏది ఏమైతేనేం? ట్రాన్స్‌ఫర్ వొచ్చేస్తుందిలే... కావాలని అడిగాముగా..."

"వేరే ఊరెళ్ళిపోయాక అప్పుడు పెళ్ళి చేసుకుంటే... ఆ తర్వాత మా వాళ్ళకి తెల్సినా అంత గొడవుండదు. ముందే మన గురించి వాళ్ళకి ఏమాత్రం తెల్సినా, ఇంట్లోంచి కదలకుండా నన్ను గదిలో పెట్టి తాళం వేస్తారు. వెంటనే ఏదో ఓ సంబంధం కుదిర్చేసి, నా పెళ్ళి చేసేస్తారు. అప్పుడుగాని వాళ్ళ పరువు దక్కదనుకుంటారు" శుభ మాట పూర్తవుతూనే సినిమా థియేటర్ ముందు ఆగింది ఆటో.

ఆటోకి డబ్బులిచ్చేసి, పద వెళ్దాం అన్నట్టుగా చూశాడు కిరణ్ శుభ వైపు.

తనని ఎరిగున్నవాళ్ళెవరైనా అదే సినిమాకి వొస్తే వాళ్ళ కంట పడతానేమోనన్న భయం ఓ పక్క పీకుతోంది శుభని. అందుకే తల బాగా వొంచేసుకుని, కిరణ్ ని చాటుచేసుకుని గబగబా నడిచింది.

థియేటర్లోకి వెళ్ళిపోయి, సీట్లో కూర్చున్నాక కాస్త తెరిపిన పడినట్టయింది.

లైన్లో తనదే ఆఖరి సీటు. ఇంక ఇటుపక్క కుర్చీల్లేవు. కుడి చేతివైపు కిరణ్ కూర్చున్నాడు.

లైట్లు ఆరిపోబోయేముందు, ఒక్క రెండు క్షణాల ముందు తలుపున్నవైపు చూసిన శుభ గుండెల్లో రాయి పడింది.

"కిరణ్ ... మా నాన్న..." చెవిలో చెప్పింది మెల్లగా. తలవొంచేసుకుంది భూమిలోకి.

లైట్లారిపోయాయి హాల్లో.

టార్చిలైటు వేసి, ఏ నెంబర్ కుర్చీ ఎక్కడుందో చూపిస్తున్న కుర్రాడు, శుభ తండ్రిని తాము కూర్చున్న వైపుకే తీసుకురావడం గమనించాడు కిరణ్.

తన పక్కన ఖాళీగా ఉన్న కుర్చీలోనే ఆయన కూర్చోబోతున్నాడని అర్థమైంది.

"మన పక్కనే మీ నాన్నగారు కూర్చోబోతున్నారు" ఈసారి శుభ చెవిలో తను గొణిగాడు.

"పెళ్ళికి ముందే, కాబోయే భార్య, మావగార్లతో కలిసి ఒకేసారి సినిమా చూసే అదృష్టానికి నోచుకున్నాను."

"చస్తుంటే సంధి మంత్రం అనీ..." కిరణ్ చేతి మీద గిల్లింది శుభ. ఆ వెంటనే చీర కొంగు ముసుగు వేసుకుంది కాస్త నాజూగ్గా.

"ఇదేమిటి? ఇంక సినిమా అయ్యే వరకూ ఇలా ముసుగు మనిషిలాగే కూచుంటావా?"


"అంతకంటే గత్యంతరం లేదు. వెళ్ళిపోదామన్నా ఆయన కుర్చీ ముందు నించే వెళ్ళాలి. పట్టుబడిపోతాను..."

"హతోస్మి... అసలు థియేటర్స్‌లో ఒక్కొక్క ఏజ్ గ్రూప్‌కి ఒక్కో చోట ఉండాలి సీట్లు. అప్పుడిలాంటి కష్టాలు రావు మనబోటివాళ్ళకి." నిట్టూర్చాడు కిరణ్

తనెవరో ఆయనకి తెలియదు.., అది కొంత నయం... ఆయన్ని తను మాత్రం చాలాసార్లే చూశాడు దూరంనుంచి శుభ చూపించింది ఇదివరకు.

"ఏం సినిమా బాబూ ఇది?" సీట్లో కూర్చుంటూ సంజీవి అడిగిన ప్రశ్నకి పక్కున నవ్వబోయి, నోరు నొక్కుకుంది శుభ.

జవాబు చెప్పాడు కిరణ్.



''అప్పటికప్పుడనుకుని, ఎటో పోతున్నవాడిని, ఇలా థియేటర్లో కొచ్చేశాను టిక్కెట్ కొనుక్కుని.

బయటేవో రెండు సినిమాల పేర్లు కనబడ్డాయి... అందులో ఏది ఇప్పుడు మార్నింగ్ షో అన్నది చూడలేదు. అందుకని అడుగుతున్నాను. మీ ఆవిడకి నవ్వొస్తున్నట్లుంది నా ప్రశ్నకి... సంజాయిషీ ఇచ్చుకున్నట్టే చెప్పాడు సంజీవి.

''కాబోయే ఆవిడ... ఇంకా మా పెళ్ళి కాలేదు'' పల్కరించాడు కిరణ్ .

''మన దేశం వెనుకబడ్డ దేశం వెనుకబడ్డ దేశం అని గొంతు చించుకుంటారెందుకో? కాబోయే ఆవిళ్ళతో సినిమాలకీ, షికార్లకీ తిరిగేంత డెవలప్ అయిపోతే ఇంకా వెనుకబడ్డ దేశం ఏమిటి అర్థం లేదు...'' గొప్ప డైలాగ్ కొట్టాననుకున్నాడు సంజీవి.

మొహం పూర్తిగా గోడవైపు తిప్పేసుకుని, కిరణ్ ని చాటు చేసుకుని, కుర్చీలో ఓ మూలకి ఒదిగిపోయి కూర్చుంది శుభ.

కాబోయే ఆవిళ్ళతోనూ, కావిళ్ళతోనూ తిరిగితే అభివృద్ధిచెందిన దేశం అనర్థమోనం ఓ , వెనుకపడ్డ దేశం అంటే అర్థం... బహుశా... ఆర్థికంగానూ, పారిశ్రామికంగానూ ఇంకా అభివృద్ధి చెందవలసిన దేశం అని వాళ్ళ ఉద్దేశం కాబోలు...'' అమాయకంగా మొహంపెట్టి కిరణ్ అంటుంటే, అక్కడితో సంభాషణ చాలించమన్నట్టు, అతని కాలు తొక్కింది శుభ.

''అబ్బా!''

''ఏమైంది నాయనా?''

''అబ్బే... మరేం లేదు... భార్య భర్తని ఏడిపించుకుతిన్నట్టు దోమలు కుట్టేస్తున్నాయి కాళ్ళ మీద...'' ఉడుకుమోత్తనంతో పళ్ళు కొరుక్కుంది శుభ.

''భలే ఉపమానం చెప్పావే! ఆ అమ్మాయి వినగలదు జాగ్రత్త. ఆ మూడు ముళ్ళూ పడ్డాక విన్నలాగే ఏడిపించుకు తినాలనుకుంటుంది'' గొంతు బాగా తగ్గించి, మీసాల చాటున నవ్వాడు సంజీవి. ఆయనకి ఈ మాతన వ్యక్తితో కబుర్లేసుకోవటం మహా సరదాగా ఉంది.

''వింటే మాత్రం ఏంలెండి? విని, ఇప్పుడు కొత్తగా ఆమె నేర్చుకునేదేవుంది?'' ఎక్కడలేని నీరసం గొంతులో ధ్వనించింది.

''అంటే?...'' అర్థోక్తిలో ఆగిపోయాడు.

''అంటే ఏవుందండీ?... అటువంటి లక్షణాలు ఆడపిల్లలకి పుట్టుకతోనే వచ్చేస్తాయండీ. .. నేర్చుకోనక్కర్లేదు.''

నవ్వాపుకోలేక పకపకా నవ్వేశాడు సంజీవి.

ముందు సీట్లో కూర్చున్నవాళ్ళు వెనక్కి తిరిగి చూశారు విసుగ్గా మొహాలుపెట్టి.

నాలిక్కరుచుకున్నాడు సంజీవి అంత గట్టిగా నవ్వినందుకు తెరమీద డాక్యుమెంటరీ

ఫిల్మ్ వొస్తోంది.

"అబ్బాయ్! నువ్వు హిందువ్వేనా?"

ఈ ప్రశ్నకి కొంచెం ఆశ్చర్యమే అనిపించింది కిరణ్ కి. ఆయనెందుకలా అడుగుతున్నాడో అర్థం కాలేదు.

"ఔనండీ... హిందువునే."

"మరి... ఆ పిల్ల ముసుగేసుక్కూచుంది... ముస్లిముల పిల్లా?"

"కాదండీ... ఆ... ఆ... ఔనండీ... ఔను... ముస్లింఅమ్మాయే..." ఆయన ప్రశ్నలకీ, ఇతగాడి జవాబులకీ ఒళ్ళు మండిపోతోంది శుభకి.

"అమ్మాయి పేరేం పేరు?"

ఈయన కెందుకో అంత కుతూహలం?

"జహంగీర్" నోటికొచ్చిన పేరు పేలేశాడు... ఆలోచిస్తే అనుమానం వొస్తుందని.

"అదేంటబ్బాయ్! అది మొగవాళ్ళ పేరు కాదూ?... చిన్నప్పుడు సోషల్ స్టడీస్‌లో చదువుకున్నట్టు గుర్తు..."

చదువుకున్నార్లే... చదువుకున్నవి గుర్తుపెట్టుకోవడం ఎందుకు చెప్పండి... మీలాం టి వాళ్ళని ఏడిపించుకు తినడానికాకపోతే!...

"ఆ... ఆ... ఔనండీ... అది మొగవాళ్ళ పేరే... పెళ్ళయ్యాక నేను మతం మార్చుకుని జహంగీర్ అన్న పేరు పెట్టుకోవాలనుకుంటున్నాను. అందుకని, గబుక్కున ఆ పేరొచ్చేసింది నోట్లోంచి... తన పేరు సురయ్యా... ఆ ఔనండీ... సురయ్యా... నిజ్జంగా..."

"అరే... భలేవాడివోయ్... నేనిప్పుడేదన్నా నమ్మనంటున్నానా?... అది సరేగానీ... అయితే మతం మార్చేసుకుంటావన్నమాట..."

"ఔనండీ... కట్టుకోబోయేవాళ్ళకోసం ఆ మాత్రం త్యాగం చెయ్యడంలో తప్పులేదు కదండీ?..." కాలరు సర్దుకున్నాడు గర్వంగా.



## మార్గం

"మీ అబ్బాయి బాగానే చదువుతున్నాడుకానీ... కాస్త అమ్మాయిల ధ్యాస ఎక్కువగా వున్నట్లు అనిపిస్తోంది!" అని వ్రాసిపంపింది టీచర్ ఆ కుర్రాడి తల్లి సుందరికి.

"ఆ జబ్బు నయమవడానికి మార్గముంటే చెప్పండి. మా ఆయనతోకూడా అదే సమస్య!" అంటూ జవాబు వ్రాసింది సుందరి.

—జోకర్ (హైదరాబాద్)

ఇటు తిరిగి శుభ చెవిలో గుసగుసలాడాడు "మీ మతంలో అయితే ఎంతమంది భార్యలున్నా తప్పులేదేమో కదా! అందుకే నిన్ను చేసుకుని మతం మార్చుకుందామనుకుంటున్నాను..."

"సినిమా అవనీ... నీ పని పడతాను" బదులిచ్చింది శుభ, అతి మెల్లిగా అతని చెవిలో.

"మేరీ ప్యారీమరయ్యా... ఈ జహంగీర్ మీద అంత కోపమా?"

"జహంగీరు లేదు... బాదం ఖీరూ లేదు... అయ్యవో కబుర్లు వేసుకోకు. పట్టుపడిపోగలం. ఇంటర్వెల్లో లైట్లు వెలగడానికి ముందే మనం ఇక్కడినుంచి తప్పించుకుపోవాలి."

"ఔననుకో... మరి పాపం నువ్వు, ఆయన ముందునించే రావాలి. ఎలా?"

"ఎలా ఏమిటి? ఇలాగే... పూర్తిగా ముసుగులో మునిగిపోయి."

"అసలుపొరపాటు చేశాం... ఓ బురఖా ఒకటే అద్దెకి తీసుకోవల్సింది మనం. అది తొడుక్కుని వచ్చి ఉంటే హాయిగా ఏ గొడవా ఉండేది కాదు."

"ఊ... చాల్లే... అయినా, అలా కబుర్లేసుకుంటూవేంటి అయ్యవోటి? బొత్తిగా భయం లేదే!"

"భయమెందుకూ నాకు? కాబోయే మామగార్ని ఓ ఆట ఆడిద్దామని..."

"నువ్వాడించడం కాదు... ఇప్పుడిక్కడ పట్టుబడ్డామంటే, జనం అంతా అసలు సినిమా వొదిలేసి మనల్ని చూసేలాగా, నిన్నే ఓ ఆట ఆడిస్తాడాయన."

"మజా వొస్తుంది... రేపు పేపర్లో మన పేర్లు చూసుకోవచ్చు. సినిమా హాల్లో అమర ప్రేమికుల కథ అని రాస్తారేమో!"

"అమర ప్రేమట అమర ప్రేమ... 'ఒళ్ళు కొవ్వెక్కి' అని రాస్తారు..."

"ఏమ్మా వాది అమర ప్రేమ కాదా?"

"ఇదిగో మిస్టర్... సినిమా మొదలైంది... కాస్త మమ్మల్ని చూడనిస్తారా, అలా మాట్లాడుతూనే ఉంటారా?" ముందు సీట్లో పెద్దమనిషి వెనక్కి తిరిగి కసురుకున్నంత పని చేశాడు.

"ఛ... ఛ... ప్రేమికులకి స్వాతంత్ర్యం లేకుండా పోయింది. ఉందు... మన పెళ్ళయ్యాక ఓ సినిమా హాల్ కట్టిస్తాను. మనిద్దరమే కూచుని కబుర్లు చెప్పుకుంటూ చూడచ్చు..."

"మనిద్దరమే కూచుని చూసుకునేకాడికి, ఇంట్లో వీడియో వేసుకుని చూసుకోవచ్చుగా. .. సినిమా హాల్ కట్టించడం దేనికి? తెలివితెల్లారినట్టే ఉంది."

"అదుగో... పెళ్ళి కాకముందే, అప్పుడే నా కోరికలకి అడ్డుపుల్ల వేస్తున్నావు... ఇంక పెళ్ళయ్యాక నా మాట కసలు విలువుంటుందా అని?"

"ఇదిగో మిస్టర్" ఈసారి వెనకనించి.

"ఛీ... ఛీ... ఈ సినిమా ఏం బాగు లేదు. పద పోదాం."

"అసలింతవరకూ నువ్వు తెరవంక చూశావా అని?"

"ఏం బాబూ వెళ్ళిపోతున్నారేం?" అప్పుడు కూడా వొదల్లేదు సంజీవి.

"ఏం బాగులేదండీ సినిమా" చప్పరించేశాడు ఒక్కముక్కలో.

"అసలిప్పుడే కదటయ్యా మొదలైంది!" దీర్ఘం తీశాడు ఆశ్చర్యపోతూ.

ఆయన ఆశ్చర్యంలోంచి తేరుకోకముందే, చీరకొంగులో పూర్తిగా తన మొహం చేతులు దాచేసుకుని కిరణ్ వెనక గబగబా నడిచింది శుభ. ఏమో! తన చేతికున్న గాజులో, వాచీయో గుర్తుపట్టేస్తాడేమోనన్న భయం.

"అమ్మయ్య..." బయటికి వొచ్చేశాక తేలిగ్గా గాలి పీల్చుకుంది.

"ఇప్పుడెక్కడికి?" రోడ్డు మీదికొచ్చాక అడిగాడు కిరణ్.

"ఏట్లోకి..." విసురుగా జవాబిచ్చింది ఏమీ ఎంజాయ్ చెయ్యలేకపోయామన్న చిరాకుతో.

"అదెటు?"

"అంటే?... ఎటువెళ్ళాలో తెలిస్తే నిజంగానే తీసికెళ్ళిపోతావా?" ముక్కుపుటాలదిరాయి శుభకి ఉడుకుమోత్తనమొచ్చి.

"నిర భ్యంతరంగా" కూల్‌గా జవాబిచ్చాడు.

"నిన్ను ప్రేమించడం నాదే బుద్ధి తక్కువ."

"ఏటి ఒడ్డున చల్లగాలిలో కబుర్లు చెప్పుకుంటూ కూర్చోవచ్చని. అక్కడికైతే మీ నాన్న రాకపోవచ్చు కదా అని..."

"ఓ..." సిగ్గుతో శుభ కళ్ళు అరమోడ్పులయ్యాయి.

"సారీ డియర్..." పక్కనే నడుస్తూ ముద్దుగా గునిసింది.



## పుస్తక ప్రహసనం

*పుస్తకాల గురించి ఓ చక్కటి విశ్లేషణను "మార్ప్" అనే రచయిత వెల్లడించారు. ఆయన చెప్తున్నదాన్ని బట్టి ప్రపంచంలో ప్రచురించే పుస్తకాలలో సగం మాత్రమే అమ్ముడవుతున్నాయి. అమ్ముడైన వాటిలో సగం పుస్తకాల్ని మాత్రమే కొన్నవారు చదువుతారు! అలా చదవబడిన వాటిలో సగం మాత్రమే అర్థమవుతాయట! అలా అర్థం చేసుకొన్న వాటిలో సగం పుస్తకాల్ని తప్పుగానే అర్థం చేసుకొంటారట ప్రజలు! అదండీ పుస్తకాల కథ!*

—జూపిటర్

"పర్వాలేదులే... ఇంకా ముందు ముందు నువ్వెన్ని అభాండాలు వెయ్యాలో, నేనెన్ని మొయ్యాలో... అప్పుడే ఎక్కడైంది?"

"ఏయ్... ఏదీ... ఇలా నా మొహం లోకి చూసి అను..."

"ముందు ముందు ఎలా ఎప్పుడూ నీ మొహమేగా చూడాలి. ఇప్పుడైనా కొత్త వాళ్ళని వీళ్ళని చూడనీ" ఓరగా చూసి నవ్వాడు.

"ఎవరు ఆ వాళ్ళూ వీళ్ళూ?"

"నీబోటి లేడి కూనలు..."

"ఊ!..."

అయ్యయ్యో తప్పు తప్పు... నీ అందం మరెవరికుంది? నెవకమంచి నువ్వు చాలా అందంగా ఉంటావు కదా!"

అది రోడ్డని కూడా మర్చిపోయి "వెవ్వెవ్వె" అంటూ వాలికతో వెక్కిరించింది.

* * *

పక్కింట్లో... ఓ గదిలో... కొత్తగా అద్దెకి దిగిన శ్రీనాథ్‌ని ఎంతగానో స్పందింపజేసింది స్వరూప... ఆమెకి తెలియకుండానే.

ఏదో ఓ పని మీద పెరట్లోకి వొచ్చినప్పుడెన్నోసార్లు అతని కంట పడేది.

ఆమె పేరేమిటో... ఆమె చదువేమిటో... ఆమెని గురించిన వివరాలేమీ తెలియక ముందునించే ఆమెపట్ల ప్రేమ మొదలైంది అతనిలో.

చాలా రోజుల తర్వాత... పని మనిషి ద్వారా తెల్సింది, ఆమెకి పదిహేనో ఏట పెళ్ళయిందనీ... పెళ్ళినాడే పెళ్ళికొడుకు మృత్యువు వాత పడ్డాడనీ...

అది విని అతనెంతగానో బాధపడ్డాడేతప్ప... అతనిలోని ప్రేమ... ఆరాధన... రవ్వంతకూడా తరగలేదు.

ఓ రోజు ధైర్యం చేసి వెళ్ళాడు సంజీవి దగ్గరికి...

"మీకు, మీ మేనకోడలికి అభ్యంతరం లేకపోతే... ఆమెకి పూర్తిగా ఇష్టమైతే... నేనామెని పెళ్ళి చేసుకుంటాను. ఆమెని నేను ప్రేమిస్తున్నాను..."

సంజీవి గుండెల్లో రాయిపడింది.

పక్క గదిలోనే కూర్చుని ఉన్న స్వరూపకీమాటలు వినిపించి ఉంటాయన్న తలంపుతో కోపం వొచ్చింది ఆ కుర్రాడి మీద.

స్వరూపకి కూడా అతగాడి మీద కోపం కలగాలే తప్ప పొరపాటున కూడా ప్రేమ పుట్టుకురాకూడదు. ఆ రకంగా తనిప్పుడు మాట్లాడాలి...

"చూడు నాయనా! ప్రేమించానంటూ ఆడపిల్లల జీవితాల్తో ఆటలాడుకునే కుర్రాళ్ళ కథలు సవాలక్ష తెల్సు నాకు. నా మేనకోడలు... పాపం! ఎంత దురదృష్టవంతురాలో ఈ



చుట్టుపక్కల అందరికీ తెల్సు. తెలిసికూడా నీ అంతట నువ్వే చేసుకుంటానని వొచ్చావూ అంటే... దానివెనక ఉన్న ఆస్తి చూసే నువ్వీ మాట అంటున్నావని తెలుసుకోలేనంత అమాయకులం కాదు నేను, మా పిల్లానూ... ఆస్తి చూసి పెళ్ళి పేరుతో పిల్లని బుట్టలో వేసుకుందామని వొచ్చావు గానీ... దయచెయ్యి నాయనా... ఏదో... పెద్దవాడిని... పిల్ల

మంచీ చెడ్డా చూడటానికి నేమున్నాను కాబట్టి సరిపోయింది గానీ... లేకపోతే... పిల్లగతేం కాను?..."

ఛెళ్ళున చెంపమీద కొట్టినట్టయింది శ్రీనాథ్ కి. నోట్లోంచి మాట రాలేదు.

తెల్లబోయి చూస్తుండిపోయాడు.

మంచికిపోతే చెడు ఎదురవటం అంటే ఏమిటో అనుభవంలోకి వచ్చినట్టయింది.

ఆమెకి వెనక ఆస్తిపాస్తులున్న సంగతి తనకి తెలియనే తెలియదు...

ఎలాంటి మాట పడవలసి వచ్చింది.

తన స్నేహితుల్ని ఎవర్ని అడిగినా చెప్తారు తనెలాంటి వాడో... తన గుణం ఎలాంటిదో...

ఎప్పుడూ ఎవరిచేతా ఒక్కమాట కూడా అనిపించుకుని ఎరగని తను... ఈ రోజు... ఎటువంటి మాట పడవలసి వచ్చింది?...

మరొక్క క్షణం కూడా అక్కడ నిలబడటానికి మనస్కరించలేదు.

గిరుక్కున తిరిగి, తన గదిలోకి వొచ్చిపడ్డాడు.

"చూశావామ్మా... ఉన్నమాట అనేసరికి... వాడి ప్లానేమిటో మనకి తెలిసిపోయేసరికి... ఎలా తోకముడిచి పారిపోయాడో!... ఈ కాలం కుర్రాళ్ళు సగానికి సగం మంది ఇలాగే ఉంటున్నారు. ఆస్తి ఉన్న పిల్ల కనబడితే చాలు ప్రేమలు పుట్టుకొస్తాయి... ప్రేమలు..." ఈసడింపుగా అన్నాడు సంజీవి, గది గుమ్మం దగ్గిరకొచ్చి స్వరూపతో.

కల్లోల సముద్రమైంది స్వరూప మనసు.

అతను పాపం మంచివాడేనేమో?... మరైతే మారుమాట్లాడకుండా ఎందుకలా వెళ్ళిపోయాడు? అంటే... అంటే... మావయ్య ఉద్దేశం సరియైనదేనని అనుకోవాలా?

ఎందుకో తనకే తెలియదు... చాలారోజుల వరకూ తరచుగా అతనే గుర్తుకొస్తుండేవాడు స్వరూపకి. అతను, మామయ్య ఊహించినటువంటి వాడు కాదేమోనని మనసు ఓ పక్క పీకుతూనే ఉన్నా, మరి ఆ రోజెందుకు నోరు విప్పలేకపోయింది తను...?

ఎందుకలా పిరికితనం ఆవహించింది తనని? తనబోటి ఆడపిల్ల స్వతంత్రించి ఒకమాట మాట్లాడటం తప్పు... ఆడపిల్ల స్వతంత్రంగా ఒక పని చెయ్యడం తప్పు అన్న అభిప్రాయాన్ని అత్తయ్య పదేపదే తన చెవుల్లో నూరిపోసి... తన వ్యక్తిత్వాన్ని అణగదొక్కుతూ.. మనసులో కోరికలకి మనసులోనే సమాధి కట్టుకునేలా చేసిన ఫలితమా ఇది?

అర్థంకాని అయోమయావస్థలో తల్లడిల్లిపోయింది స్వరూప.

రాను,రాను... రోజులు గడుస్తున్నకొద్దీ ఆమెలో ఏదో పోగొట్టుకున్న దిగులు...

ఇంట్లో మనుషులున్నా... ఏదో తెలియని ఒంటరితనం ఎక్కువవుతూ వొచ్చింది.

రోజూ చేసే పనులు యాంత్రికంగా చేసుకుపోయేదే తప్ప మనసు దేనిమీదా నిలిచేది

కాదు.

మావయ్య కూతుళ్ళు వరసగా ఒకరి తర్వాత ఒకరు పురిటికి వస్తూపోతూ వుంటే తనకి చేతినిండా పనే. ఇల్లంతా సందడే... కానీ మనసుకి మాత్రం ఒంటరితనమే... విచిత్రమైన పరిస్థితి... ఏమని అర్థం చెప్పుకోవాలి దీనికి? ఏమిటీ వింత ప్రకృతి?

''ఆ ఎదురింట్లో ఓ కుర్రాడు అద్దెకి దిగాడు చూశారా? మంచి ఉద్యోగంలో ఉన్నాడుట. వివరాలు రాబట్టండి'' ఆర్డరు జారీచేసింది కనకం.

''ఆ...ఆ... నేనూ అదే అనుకుంటున్నాను. ఆ పనిమీదే ఇప్పుడు బయటికి వెళ్ళబోతున్నాను. ఆలస్యం అమృతం విషం అన్నారుగా పెద్దలు... బుద్ధొచ్చింది నాకు''


''బుద్ధి రావడం ఏవిటండీ?''

''ఇదివరకు పక్కింట్లో శ్రీనాథ్ అనే ఓ కుర్రవాడు వుండేవాడు గుర్తుందా?''

''అయ్యో గుర్తులేకేం? ఇప్పుడీ ఊళ్ళో లేడుగా! ఏ ఊరు బదిలీ అయిందో?''

''ఏ ఊరు బదిలీ అయితే మనకెందుకు? అసలు విషయం నేను చెప్పబోయేది అదికాదు... ఆ కుర్రాడుండగా అతనికి తెలియకుండా, అతనెలాంటివాడు ఏవిటి, ఏవేం అలవాట్లున్నాయి, ఏం లేవు ఆ వివరాలన్నీ తెలుసుకున్నాను. అతనంత బుద్ధిమంతుడైన కుర్రాడు మరొకడు దొరకడం అంత తేలిక కాదని కూడా తెలుసుకున్నాను. మెల్లిగా ఓ రోజు వెళ్ళి మన శుభని చేసుకొమ్మని అడుగుదామనుకుంటూ వుండగానే... స్వరూపని ప్రేమించాను, పెళ్ళాడతానంటూ రాలేదూ ఆ ప్రబుద్ధుడు...''

''ఔను... అలాంటప్పుడు... స్వరూపని కాదు, మా శుభని చేసుకొమ్మని ఏవడగ్గలరు... అందుకే ఒళ్ళుమండి బాగా బుద్ధి చెప్పారుగా... మళ్ళీ వెనక్కి తిరిగి చూడకుండా



పోయాడు...''

''మరి ఒళ్ళు మండుకురాదేమిటి? మనకు కావల్సింది మన పిల్ల పెళ్ళి. స్వరూపకి పెళ్లి వెయ్యాలని కల్లోకూడా మనం అనుకోం కదా! దానికి పెళ్ళిచేసి పంపించడం అంటే... వేజేతులా ఆస్తికి నీళ్ళొదులుకోవడమే కదా... చూస్తూచూస్తూ ఆస్తి వొదులుకుంటామా?''

''ఆస్తీ వొదులుకోము... నాకు చెయ్యి ఆసరాగా ఇంట్లో ఉండే పిల్లనీ వొదులుకోము'' మాట పూర్తిచేసింది కనకం.

''దాని ఆస్తి చూసుకునే జల్సాగా, భారంగా ఖర్చుపెట్టడానికి అలవాటుపడిపోయాన్నేను. అయినా కూతుళ్ళ పెళ్ళిళ్ళు అవగానే అయిందా? వొస్తూపోతూ ఉంటారు. పురుళ్ళూ పుణ్యాలూ... ఎంతెంత ఖర్చులుంటున్నాయి... నా జీతంతో ఏం జరుగుబాటవుతుంది... పైగా ఇంకో ఏడాదిలో రిటైర్ అవుతున్నాను. ఇవన్నీ మొదటినించీ ఆలోచించబట్టే కదా ఆ పిల్లకి మళ్ళీ పెళ్ళిచేసే ఆలోచన లేకుండా వున్నాం. అసలు వెనకాల ఆ ఆస్తి వుండబట్టే మరో ఆలోచన అక్కర్లేకుండా దాన్ని మనింటికి తీసుకొచ్చాను''

డాబామీదినుంచి కిందికి దిగివొస్తున్న స్వరూపకి మావయ్య, అత్తయ్యలమాటలు వినబడి నిర్ఘాంతపోయింది. తను నిలబడిన ఆ మెట్లు ఒక్కసారి గిర్రున తిరిగి తను కిందపడిపోతున్నట్లయింది.

తన చెవుల్ని తనే నమ్మలేకపోతోంది.

కానీ...

కానీ...

ఇది నిజం...

తను విన్నదంతా నిజం... కటికనిజం...

ఎంత అన్యాయం?...

ఎంత స్వార్థం?...

ఎంత కపట్రేమ?...

వీళ్ళిద్దరి అసలు రంగు ఇదన్నమాట...!

ఎంత మోసపోయింది తను, వాళ్ళ కపట ప్రేమ నిజమని నమ్మి...

వాళ్ళని తన పాలిటి దేవుళ్ళనుకుంది...

తన మంచీ, చెడ్డా... తన బాగోగులు... తనకంటే ఎక్కువగా వాళ్ళే ఆలోచిస్తారని... మనస్ఫూర్తిగా నమ్మింది.

కానీ... తన వెనక ఉన్న ధనం తప్ప... తన సుఖ, సంతోషాలతో వాళ్ళకి పనిలేదన్న పచ్చినిజం ఊహించనైనా ఊహించలేకపోయింది.

కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి స్వరూపకి.

నెమ్మదిగా అడుగువేసుకుంటూ... తిరిగి మెట్లెక్కి డాబామీదకి నడిచింది. ఎంతసేపలా ఏడుస్తూ కూర్చుందో తనకే తెలియదు. నా అన్నవాళ్ళే...

నమ్మినవాళ్ళే ద్రోహం చేస్తే భరించటం ఎంత కష్టం? గుండెలు మండే బాధ ఇంతకంటే మరొకటి ఏముంటుంది? ఉవ్వెత్తున గుండెల్లో పొంగే ఆవేదన, కంటివెంట ధారగా కురిపిస్తూనే ఉంది కన్నీటిని...

ఆ స్రవంతి ముందు తామెందుకూ పనికిరామని, వడివడిగా కదిలివెళ్ళిపోతున్నాయి ఆకసంలో మబ్బులు. ఈ పసిడిబొమ్మ బాధ మేము చూడలేకపోతున్నామన్నట్టుగా రివ్వున ఎగిరిపోతున్నాయి పక్షులు.

ఉండి, ఉండి, వీస్తున్న పిల్లగాలి... ఈమెని సేద దీర్చలేక పోతున్నానే అన్న చింతతో ఉసూరుమని ముందుకి సాగిపోతోంది.

డాబామీద రాలిపడుతున్న పున్నాగపూలు...

పూవులాంటి మనసున్న ఈ మగువపడే ఆవేదన అర్థం చేసుకుని కూడా తాము ఏమీ చెయ్యలేమని సిగ్గుతో ముడుచుకుపోతున్నాయి...

బాధతో వడిలిపోతున్నాయి...

ఆఖరి శ్వాసలోకూడా అవి విడిచిపెట్టి వెళ్తున్న నిట్టూర్పుల పరిమళాలు... దిక్కుతోచనట్టు పిచ్చిగా పరుగులెడుతున్నాయి నాలుగువైపులా. ఈ స్థితిలో ఈమెకి పగలైనా, రేయైనా ఒకటే కదాననుకుంటూ మెల్లిగా పడమటి కొండల్లోకి జారుకున్నాడు దివాకరుడు.

కన్నీటికి నేస్తాన్ని నేనేనంటూ కొంగు విదిలించి, కాలు చాచింది చీకటి కన్య.

* * *

"ఏవిటి నువ్వనేది?" నమ్మలేనట్లుగా చూశాడు సంజీవి. ఎదురుగా ఉన్నది స్వరూపేనా?



## అంతవద్దు

"నాకంతవద్దు!" ఏడుస్తూ అంది మూడేళ్ళ భావన. వెంటనే ప్లేటులోంచి కొద్దిగా పులిహోర తీసివేసింది ఆ పిల్ల మేనత్త. మళ్ళీ ప్లేటులోంచి ఇంకొంచెం తీసివేసింది. 'నాకంతవద్దు' అంటూ మళ్ళీ ఏడ్చింది. మళ్ళీ మరికొంచెం తీసినా మళ్ళీ అదేమాట!

"అంతవద్దు — అంటే అంతకంటే ఎక్కువ కావాలని దాని మనసులో మాట వదినా!" అంటూ అసలు రహస్యం చెప్పింది భావన తల్లి.

జోకర్ (హైదరాబాద్)

తనంత తానుగా ఆలోచించుకుని ఒక నిర్ణయం తీసుకుని, ఇంత ధైర్యంగా మాట్లాడుతున్నది స్వరూపేనా అన్నట్టుగా ఉన్నాయి అతని చూపులు.

"ఔను మామయ్యా! అలా అని నిర్ణయించుకున్నాను" చెప్పింది ఏమాత్రం తడబాటు లేకుండా.

"బాగా ఆలోచించుకునే చెప్తున్నావా?" పైకి మామూలుగా అడిగినట్టు అడిగినా, లోలోపల పళ్ళు నూరుకున్నాడు.

"బాగానే ఆలోచించుకున్నాను మావయ్యా... మార్పు కావాలనిపిస్తోంది. స్వంత ఊళ్ళో, స్వంత ఇంట్లో ఉండాలనిపిస్తోంది"

"ఒక్కదానివే ఎలా ఉంటావు?" నిజానికి... ఆమె ఒక్కతే ఎలా వుంటుంది పాపం అన్న జాలి కానే కాదు. ఆమెతోపాటూ లక్ష్మీ వెళ్ళిపోతుంది ఇంట్లోంచి అన్న స్వార్థం.

"ఎప్పుడూకూడా రాజన్న కుటుంబం ఔట్‌హౌస్‌లో ఉండనే వుంటుందిగా మామయ్యా ... భయమేముంది? ఒక్కదాన్ని ఉన్నానన్న తలంపే రానివ్వరు వాళ్ళు. రాజన్న పెద్దకూతురూ, అల్లుడూ, వాళ్ళ పిల్లలూ కూడా ఆ ఇంట్లోనేకదా వుండేది... వాళ్ళంత మంది, దొడ్లో సందడిగా బిలబిల్లాడుతూ వుంటున్నప్పుడు భయమెందుకూ? ఆ కూతురూ, కూతురి పిల్లలూ నాకు కాలక్షేపంగానూ, అండగానూ ఉంటారు" స్వరూప అంత నిక్కచ్చిగా చెప్పేసరికి, నీరు కారిపోతూ భార్య ముఖంలోకి చూశాడు సంజీవి.

ఆవిడ పరిస్థితీ అలాగే వుంది.

ఇన్నేళ్ళలో... ఏ ఒక్కసారికూడా నోరు తెరిచి ఏవిషయంలోనూ తన అభిప్రాయాన్ని నిక్కచ్చిగా చెప్పని పిల్లకి... ఈ రోజు... హఠాత్తుగా... ఇదేం మాయరోగం వొచ్చింది అన్నట్లుగా మొహం పెట్టి చూస్తోంది.

అసలీ బుద్ధి ఎందుకు పుట్టిందీ పిల్లకి? ఎలా పుట్టింది? అన్న భావం ఆవిడ కళ్ళల్లో కదలాడింది.

సమాధానం దొరక్క తర్జనభర్జన పడిపోయింది మనసులో.

కత్తివేటుకి నెత్తురుచుక్క లేనట్టున్న ఆ ఇద్దరి మొహాలు చూస్తుంటే...

కాలం ఎప్పుడూ ఒక్కలా వుండదని ఏ బోటి పెద్దలే కదా చెప్పారని గుర్తుచెయ్యాలనిపించింది స్వరూపకి.

* * *

విరగబూసి నవ్వుతున్న మల్లెపందిరి దగ్గరికి వడిచింది స్వరూప.

"నువ్వు ప్రతిరోజూ జడనిండా పూలు ఏడాది పొడుగునా పెట్టుకోవాలి... అందుకని..." చెవుల్లో మారుమోగుతున్న తండ్రి గొంతు.

పంటి బిగువున కన్నీరాపుకుంది.

అడుగుల చప్పుడైంది వెనక.

తిరిగి చూసింది...

రాజన్న పెద్దకూతురు... చిట్టెమ్మ.

"ఊ... ఏం చిట్టెమ్మా... మీ ఆయనెక్కడ పనిచేస్తున్నాడు?" తనకంటే నాలుగైదేళ్ళు పెద్దది. చిన్నప్పుడిద్దరూ కల్సి ఆడుకున్న రోజులు మదిలో మెదిలాయి.

ఎంత బావుండేవి ఆరోజులు.

ఎంత మధురమైనవి ఆ స్మృతులు.

పదిలంగా దాచుకోవల్సినవి...

మరిచిపోలేని..

మరపురాని...

ఓ బంగారుకలగా...

మనస్సు పొరల్లో మిగిలిపోయినవి...

తలపులనే అలల తాకిడికి...

అప్పుడప్పుడు...

ముందుకు తోసుకువొచ్చి...

మధురమైన బాధని అనుభవింపచేసేవి...

"మా అయ్య పనిచేసే బియ్యపు మిల్లులోనే మా ఆయనా పనిచేస్తున్నాడమ్మా"

"ఊ నీ కొడుకూ, కూతురూ భలే చలాకీ అయినవాళ్ళే. ఇందాక పలకరించాను"

సిగ్గుపడుతూ నవ్వింది చిట్టెమ్మ తలవొంచుకుని చీర కొంగు మెలిపెడుతూ.

"పిల్లలిద్దర్నీ స్కూల్ కి పంపుతున్నావుటగా?"

"ఔనమ్మా! నేనసలు చదూకోలేదు. మా ఆయన రెండో తరగతి చదువుతూ మానేశాడు. మా పిల్లలైనా కాస్తెక్కువ చదూకోవాలని నా కోరిక. వాళ్ళు చదూకుని ఏం



## ప్రమోషన్

మన ప్రభుత్వం చనిపోయిన వారిక్కూడా ప్రమోషన్ ఇస్తుందని మీకు తెలుసా! నిజం సార్! నిజంగానే ఇలా జరిగింది. కర్నాటకలోని ధార్వాడ్ స్కూల్‌లో పనిచేస్తున్న కులకోటే అనే ఉపాధ్యాయుడు సంవత్సరం క్రితం చనిపోయాడు. అయితే నెలరోజుల్క్రితం ఆయన ఇంటికో ఆర్డర్ వచ్చిందిట. దాని సారాంశమేమంటే ఆయనను హెడ్మాస్టర్‌గా ప్రమోట్‌చేసి మరొక స్కూలుకు ట్రాన్స్‌ఫర్ చేసారని! పాపం కులకోటే! చనిపోతేగానీ ప్రమోషన్ రాలేదు!!

—జూపిటర్

వెయ్యాలంటుంది మా అమ్మ... దానికెంత చెప్పినా అర్థం చేసుకోదమ్మా...''

చిన్నప్పుడు...

తను స్కూల్ కెళ్తుంటే..

అక్కర్లేదంటున్నా వినకుండా... స్కూల్ గేటుదాకా తన పుస్తకాలు మోసుకొచ్చి అందించే చిట్టెమ్మ కళ్ళముందు కదిలింది.

రాత్రిళ్ళు...

తను హోమ్‌వర్కు చేసుకుంటున్నప్పుడు...

ఎదురుగా కూర్చుని...

రబ్బరు, స్కేలు తన చేతిలో పట్టుకుని...

కావాలన్నప్పుడల్లా తనే అందిస్తూ...

ముచ్చటపడిపోయిన చిట్టెమ్మ...

తన పిల్లలు చదువుకోవాలని తాపత్రయపడుతోంది... చదువు విలువ ఈ చిట్టెమ్మకి తెల్సినంత మాత్రమైనా తను తెలుసుకోలేకపోయిందే?

చదువుకుంటానని నోరు తెరిచి ఒక్కముక్క మావయ్యతో అనలేకపోయిందే?

ఆయనేమో తన స్వార్థం తను చూసుకున్నాడు..

''నువ్వు కుట్టుమిషను కొనుక్కుని బట్టలు కుట్టి బానే సంపాయిస్తున్నావటగా... మురిసిపోతూ చెప్పింది మీ అమ్మ ఇందాకేదో మాటల్లో... చాలా సంతోషం...''

''ఔనమ్మా... వాయిదాల పద్ధతిలో కుట్టుమిషను కొన్నాడు మా ఆయన... పక్కవీధిలో ప్లీడరుగారి కోడలి దగ్గర కత్తిరింపులన్నీ నేర్చుకున్నాను... ఈ చుట్టుపక్కల తెల్సినోళ్ళంతా గౌన్లు, జాకెట్లు, పరికిణీలు నా చేతే కుట్టించుకుంటున్నారు...''

''సరే అయితే... ఇంకనించీ వాళ్ళ లిస్టులో నన్నుకూడా వేసుకో...'' నవ్వింది స్వరూప.

''మా స్వరూపగారికి నేను కుట్టకపోతే ఎలాగమ్మా? మీరొద్దన్నా ఊరుకోను... '' చిన్ననాటి చనువు గుర్తొచ్చి చిట్టెమ్మ కళ్ళు మిలమిలలాడాయి.

''అప్పటికీ ఇప్పటికీ ఈ ఊళ్ళో చాలా మార్పులొచ్చాయికదూ... రైల్వేస్టేషన్నించి వొచ్చేటప్పుడు గమనించాను''

''ఔనమ్మా... కొత్తకొత్త ఇళ్ళు చాలాలేచాయి. ఇదివరకు ఒక్క కాలేజీనే కదా ఉండేది మనూళ్ళో... ఇప్పుడు మరో కాలేజీ పెట్టారు. చిన్నపిల్లల స్కూళ్ళు చాలా వొచ్చేశాయి. కొత్తగా ఇంకో రెండు సినిమాహాళ్ళు కట్టారు.''

''అలాగా... బావుంది.. పార్కు కూడా పెద్దది కట్టినట్లున్నారు. దోవలో కనపడింది''

''కానీ... మీరింతకంటే పెద్దపెద్ద పార్కులెన్నో చూసేవుంటారు బాగా, పెద్దపట్నం

లో కదా మీరిన్నేళ్ళూ ఉన్నది''

చిట్టెమ్మ మాటలకి జవాబు చెప్పలేకపోయింది స్వరూప. ఔను.

ఏం చెప్పాలి?

ఏవని చెప్పాలి జవాబు?

ఇన్నేళ్ళూ నూతిలో కప్పలా ఉన్నానని చెప్పాలా? నా మనసేమిటో నేనే తెలుసుకోలేకపోయానని చెప్పాలా? మంచిదా న్నని అనిపించుకోవాలన్న బలహీనతతో కనీస సరదాలు కూడా కాలదన్నుకున్నానని చెప్పాలా? నా మనసేమిటో నేనే సరిగ్గా అర్థం చేసుకోలేక, ద్వైదీభావంతో ఊగిసలాడుతూ ఇన్నేళ్ళూ గడిపానని చెప్పాలా?

నీపాటి లోకజ్ఞానం కూడా నాకు లేకుండా... ఆ ఇంట్లో ఓ మరబొమ్మలా నేను మసులుకున్నానని చెప్పాలా?

నన్ను నేనే ఒక మనిషిగా ఇన్నాళ్ళకి గుర్తుపట్టానని చెప్పాలా?


ఏ వని చెప్పాలి?

ఎలా చెప్పాలి?

నిట్టూర్పే సమాధానంగా విలబడిపోయింది.

* * *

''బాబుగారూ! అమ్మాయిగారొక్కరూ అక్కడెలా వుంటారు? ఇక్కడ మీ నలుగురి మధ్యా ఇన్నేళ్ళూ అలవాటుపడిపోయారు కదా... అక్కడ నాల్రోజులుండేసరికి బెంగపెట్టు కుంటారేమో? ఇక్కడే ఉండమని మళ్ళీ మీరొకసారి చెప్పి చూడండి అని, బాబుగారితో నేనంటే బాబుగారేవన్నారో తెల్సా ముత్యాలూ?''



''ఏవన్నారు?'' కుతూహలంగా అడిగింది.

''అమ్మాయిగారి ప్రవర్తన సరిగా లేదట... కులంకాని వాడితో ఎవరితోనో సంబంధం... అబ్బ... నా నోటితో చెప్పలేనా పాడు మాటలు... తన బండారం బయటపడిపోవడంతో, ఇక ఆ ఇంట్లో, ఆ ఊళ్ళో ఉండటానికి మొహం చెల్లక, ఈ ఊరొచ్చేసేందుకు తీర్మానం చేసేసుకున్నార్ట అమ్మాయిగారు''

వంటింట్లోకి మంచినీళ్ళు తాగేందుకు వెళ్ళిన స్వరూప చెవుల్లో పడ్డాయి రాజన్న, ముత్యాలు మాట్లాడుకుంటున్న మాటలు. ఇద్దరూ పెరట్లో అరుగుమీద కూర్చుని ఉన్నారు.

అందంగా కట్టుకథ అల్లి, తనమీద నిందమోపిన మావయ్యని తల్చుకుని స్థాణువే అయ్యింది స్వరూప.

ఇప్పటివరకూ ఆస్తిపాస్తులమీద సర్వాధికారాలూ ఆయనవే కదా అని...

ఆ ఇంట్లోంచి తను వొచ్చేస్తే, ఆ లాభం ఆయనకి లేకుండా పోతుందన్నకోపంతో ఎంత అపవాదువేశాడు తనమీద?

ఎంత అన్యాయం?

ఇదేనా, తనమీద ఆయనకి వున్న ఆప్యాయత?

ఇదేనా, నిజమైన మమత?

ఇదేనా, బంధుత్వమంటే?

మంచినీళ్ళు కూడా మింగుడుపడటం కష్టమైంది స్వరూపకి ఆ క్షణంలో.

ఇన్నాళ్ళూ...

తనకి తెలియకుండానే...

మావయ్య, అత్తయ్య అల్లిన అందమైన పంజరంలో బంధించుకుపోయింది.

బందీలా ఉన్నానన్న స్పృహలేకపోవడంవల్ల... తన చుట్టూ అల్లిక ఉందని అర్థం చేసుకోలేకపోవడం వల్ల... మామూలుగానే... నిర్లిప్తంగా ఉండగలిగింది. కానీ... ఎప్పుడైతే తనకి స్పృహ కలిగిందో... ఎప్పుడైతే తనలో స్పందన కలిగిందో...

అప్పుడు తెలిసింది తను ఉన్నది నమ్మకస్తుల రక్షణలో కాదని...

వారి భక్షణకి ఆహారమై ఉన్నదని...

తనకి ఆట్టే చదువులేదు... నిజమే.

లోకంలోని నక్కజిత్తులు కనిపెట్టగలిగే తెలివితేటలు లేవు. అదీ నిజమే.

అంతమాత్రాన తనకొక మనసంటూ లేకుండా పోయిందా?

ఆ మనసుకి... నొచ్చుకోవడం అన్న సహజగుణం లేకుండా పోతుందా?

మనసు గాయపడి...

మావయ్య ఇంట్లో మరి ఉండటం ఇష్టంలేక...



తన దోవన తను బతుకుదామని...
రాజన్న, ముత్యాలు మాత్రమే తనమీద అభిమానం చూపగలరని..
వాళ్ళిద్దరే ఈ లోకంలో తనకి ఆప్తమిత్రులని...
ఆత్మబంధువులని..

ఏవేవో ఊహించుకుని...

మనసు కుదుటపరచుకుని..

ఇక్కడికి వొచ్చేసింది తను..

కానీ... కానీ...

జరిగిందేమిటి?

వాళ్ళిద్దరి దృష్టిలో తనని అల్పంగా చిత్రించి గొప్ప పుణ్యం కట్టుకున్నాడు మావయ్య.

ఆయన మాటలు నమ్మే వీళ్ళు...

తనతో పైకి బాగానే మాట్లాడినా... లోలోపల ఎంతగానో అసహ్యించుకోకుండా ఉంటారా?

భగవంతుడా! ఇక్కడైనా మనశ్శాంతితో, నిశ్చింతగా గడిపే భాగ్యం లేకుండా చేశావా?

ఆపుకోలేని దుఃఖం స్వరూపని కుదిపివేసింది. సున్నితమైన మనసుకి మరో గాయమైంది.

ఎటువంటి గాయాన్నయినా మాన్పగలిగేది కాలమొక్కటేగా? ఔను... ఇటువంటి వాటికి కాలాన్ని మించిన మందేముంది?

* * *

''ఏమండీ... ఏమండీ... ఘోరం జరిగిపోయిందండీ... అమ్మాయి ఇంట్లోంచి వెళ్ళిపోయింది. ఈ ఉత్తరం ఉంది దాని పక్కమీద'' అంటూ భార్య మేలుకొలుపు పాడుతుంటే దిగ్గున లేచి కూచున్నాడు సంజీవి.

''ఏమిటే? ఏవైనా కలగన్నావా?''

''కలా? పాడా? తెల్లారిపోయిందండీ బాబూ. ఇదిగో ఈ ఉత్తరం చూడండి!'' చేతిలో కాగితం అందించింది. సంజీవి చూపులు కాగితమ్మీద చకచకా పరుగులెత్తాయి.

ప్రియమైన అమ్మా, నాన్నగార్లకి,

మీరు నా కోసం వెతకనవసరం లేదు. నేను మనస్ఫూర్తిగా ఇష్టపడిన వ్యక్తితో వెళ్ళిపోతున్నాను. ఈ ఊర్నించి వెళ్ళిపోయి పెళ్ళి చేసుకుంటాం. అతనిది మన కులం కాదు కాబట్టి ఈ పెళ్ళి జరగకుండా మీరు అడ్డుపడతారు. అందుకే ఈ ఊర్నించి వెళ్ళిపోతున్నాం.

ఇట్లు
మీ కూతురు
శుభ

''హా... ఎంత ధైర్యం దీనికి?...'' కూతురిమీద కోపం అంతా చేతిలో కాగితమ్మీద

చూపిస్తున్నాడా అన్నట్లు కసిగా ముక్కలు ముక్కలు చేశాడు దాన్ని.

''ఇదంతా నీ మూలానే అసలు... గారాబం చేసి నెత్తికెక్కించుకున్నావుగా? ఎక్కడికి పడితే అక్కడికి, ఎప్పుడు పడితే అప్పుడు తిరగడానికి పోతుంటే, కాళ్లిరక్కొట్టి మూలకూచోబెట్టక...''

''బావుంది... ఉరుమురిమి మంగలంమీద పడ్డట్టు... నామీదెగురుతారేమిటి?''

''మన పిల్ల చేసిందానికి నీమీద కాకపోతే ఎదురింటావిడమీద కెళ్ళి అరిస్తే ఊరుకుంటుందా? ఛ...ఛ... నలుగుర్లోనూ తలెత్తుకు తిరగడం ఎలా ఇంక? ఇరుగుపొరుగు అడిగే ప్రశ్నలకు ఏం సమాధానం చెప్పుకుంటాం?''

''మీ వరస చూస్తుంటే మొగుడు కొట్టినందుకుకా దు తోడికోడలు నవ్వినందుకు అన్నట్టుంది.... అమ్మాయి కులం కానివాడిని చేసుకున్నందుకు నేను బాధపడుతుంటే...''

అలాంటి పని చేసినందుకేగా వెళ్ళిపోయింది... మళ్ళీ అది వేరే చెప్పాలా ఏమిటి?''

''ఇప్పుడేం చేద్దాం?''

''చేసేదేవుంది? తూర్పు తిరిగి దండం పెట్టడమే...''

''అమ్మాయి కోసం వెతకరా?''

''ఎక్కడని వెతకమంటావు? అసలా అబ్బాయి ఎవరో కూడా మనకి చూచాయగానైనా తెలియదే!''

''ఇలా జరుగుతుందని కల్లోకూడా అనుకోలేదండీ నేను...'' ఏడుపాగలేదు కనకానికి.

''ఎందుకనుకుంటాం? ఎలా అనుకుంటాం?''

''మీకు పుణ్యముంటుంది... ఎలాగైనాసరే అమ్మాయి ఎక్కడున్నా...'' భార్య మాటలు పూర్తికాకుండానే గయ్యిమని లేచాడు సంజీవి.

''దాని మాటెంక నా దగ్గర తీసుకురాకు. మనం అక్కర్లేదనుకుని వెళ్ళిపోయింది...



## బరువుభారం

మూట ఇరవై కిలోలతో శరీరం మోయలేక బరువు తగ్గించుకునే చిట్కా చెప్పమని డాక్టర్ దగ్గరకు వెళ్ళాడు రేవంత్.

''మీరు అతి తక్కువ బరువు ఎప్పుడున్నారు?'' డాక్టర్ అడిగాడు అతడ్ని.

''మూడున్నర కిలోలు డాక్టర్!'' తన పసిరోజుల్ని గుర్తుకు తెచ్చుకుంటూ అన్నాడా అమాయక రేవంత్.

జోకర్ (హైదరాబాద్)

నలుగురే కూతుళ్ళనుకో మనకి...''

''చిన్నపిల్ల... అది పొరపాటు చేస్తే... కన్నబిడ్డలమీదే పగబట్టుకుంటామా?''

''అది చిన్నపిల్లా? చాల్చాల్లే... పైగా... తనంత తనుగా మనస్ఫూర్తిగా ఇష్టపడి వెళ్ళిపోతున్నానని వ్రాస్తే... ఇంక పొరపాటని అనుకోడానికి ఆస్కారం ఎక్కడుంది? అంతా మన ఖర్మ...''

''అలా అని చేతులు దులుపుక్కూచుంటారా?''

గొంతు బొంగురుపోయింది దుఃఖంతో.

''కాకపోతే గంతులెయ్యమన్నావా?'' భార్యమీద విసుగైతే చూపించాడుగానీ, ఆయనకీ బాధగానే వుంది మనసులో.

బాధ, అవమానం కలిసి చిరాకుగా రూపుదాల్చుకున్నాయి ఆయనలో.

కూతురిమీద పీకల్దాకా కలిగిన కోపం కళ్ళల్లో ఎర్రజీరలైంది.

తన కన్నుగప్పి...

తన కూతురు...

ఎవరితోనో స్నేహం చెయ్యడమేమిటి?...

ప్రేమించడమేమిటి...?

అతనితో వెళ్ళిపోవడమేమిటి...?

పెళ్ళి చేసుకుంటాననడం ఏమిటి?...

ఇంత ధైర్యం ఎలా వొచ్చింది దానికి?

తన పెద్దరికం ఎందుకూ పనికిరాకుండా పోయినట్టేగా?...

తనంటే లెక్కలేనట్టేగా?...

అవమానం, కోపం కలిసి మరింత ఎక్కువగా... ఆ రోజు... తాగేలా చేశాయి సంజీవిని... ఈ అలవాటుకి ఏనాడో అయ్యాడు బానిస... మేనకోడలి ఆస్తి తన అరిచేతిలోకి వొచ్చినప్పుడు...

ఇప్పుడో?

ఆస్తి ఆ పిల్లతో వెళ్ళిపోయినా...

అంటిపెట్టుకున్న అలవాటు జిడ్డులా వొదలందే...

పర్యవసానం?... అప్పులు...

పుండుమీద కారంలా...

తన కూతురు చేసిన పని...

ఇటు భార్య చూస్తే...

కూతురెక్కడుందో... ఎలావుందో... ఏం తిప్పలు పడుతోందోనన్న బెంగతో కుమిలి కుమిలి ఏడుస్తోంది. ఇంటి సంగతి సరిగ్గా పట్టించుకోవడం మానేసింది.

పై నలుగురు కూతుళ్ళూ ఒక్కొక్కళ్ళే వచ్చి తల్లికి ధైర్యం చెప్పి వెళ్ళారు. అంతకన్నా వాళ్ళు మాత్రం చేయగలిగింది ఏవుంది?

*  *  *

మీ క్లాసుకి వొచ్చే లెక్చరర్లు అందర్లోకి ఎవరంటే ఎక్కువిష్టం నీకు?'' వర్మని అడిగింది స్వరూప కాలక్షేపానికి ఏవో కబుర్లు చెప్తూ.

కూరా అన్నం కలుపుకుంటున్న వర్మ తలెత్తాడు.

''మా ఇంగ్లీష్ లెక్చరర్‌గారంటే నాకు చాలా ఇష్టమండీ''

''బాగా అర్థమయ్యేలా చెప్తారా పాఠాలు?''

''బాగా చెప్పడం ఒక్కటే కాదండీ... చాలా మంచిమనిషి కూడా... అందుకే నాకే కాదు... చాలామంది స్టూడెంట్స్‌కి ఆయనంటే ఇష్టం... కొత్తగా చేరారు ఈ కాలేజీలో. ఈ ఊరిక్కూడా కొత్తే ఆయన''.

ఆరోజు ఆదివారం.

వర్మకి వారం ఆరోజు స్వరూప ఇంట్లో.

వారం రోజులూ రోజుకొకరికి చొప్పున ఏడుగురు చదువుకునే కుర్రాళ్ళకి తన ఇంట్లో వారాలు ఏర్పాటుచేసింది స్వరూప.

అవసరమైతే... వాళ్ళకి పుస్తకాలు కొనుక్కొందుకు, పరీక్ష ఫీజులు కట్టేందుకు డబ్బుకూడా సర్దుతూవుంటుంది.

ఏదోవిధంగా తనకున్న ధనం సద్వినియోగపడాలన్న తపనే ఆమెది.

వర్మ ఇంటర్ చదువుతున్నాడు.

తక్కిన ఆరుగురు కుర్రాళ్ళలో ఒకడు ఇంటర్, అయిదుగురు టెన్త్ చదువుతున్నారు. అందరూ బుద్ధిమంతులే. బాగా చదివే కుర్రాళ్ళే.




## టెలిగ్రాం రన్నర్స్

'టెలిగ్రాం' అంటే చాలామందికి భయం! మాస్తుంటే అలాటి భయం రష్యన్‌లకు ఉన్నట్లు లేదు— వారు ప్రతి చిన్న విషయానికీ టెలిగ్రాం పంపిస్తారట! రష్యాలో రోజుకు పదమూడు లక్షల టెలిగ్రాంలు అటూ ఇటూ తిరుగుతున్నాయి. రెండవస్థానంలో మనం ఉండడం విశేషం. మనదేశంలో దాదాపు రెండులక్షల టెలిగ్రాంలు రోజూ బట్వాడా అవుతున్నాయి. అమెరికాలో లక్షా ఇరవై మూడువేలూ, జపాన్‌లో లక్షా ఇరవై రెండూవేలూ టెలిగ్రాంలు ఇస్తున్నా... పశ్చిమజర్మనీలో మాత్రం రోజుకి ఇరవైనాలుగువేల టెలిగ్రామ్‌లు మాత్రమే రికార్డు అవుతున్నాయి. అంటే ప్రపంచంలో టెలిగ్రాంల విషయంలో మనం రెండోస్థానంలో ఉన్నామన్నమాట! గుడ్!!

వాళ్ళ కళ్ళకి స్వరూప ఒక దేవతలా కనపడుతూ వుంటుంది.

ఆమె బాహ్యా సౌందర్యాన్ని అంచనా వేసే మనసులుకావు వాళ్ళవి.

అందుకే... ఆమె మంచితనమే కనపడుతూ వుంటుంది వాళ్ళ మంచి మనసులకి.

ఆప్యాయతగా ఆమె కొసరికొసరి వడ్డిస్తుంటే స్వంత ఇంట్లో తింటున్నట్టే ఉంటుంది తప్ప వారాలు చేసుకుంటున్నామన్న భావనే కలగదు వాళ్ళకి.

తోబుట్టువు చేతి భోజనం తింటున్నట్టు అనిపించే ఈ అదృష్టం వాళ్ళ మనసుల్ని నొచ్చుకోనివ్వదు వారాలు చేసుకుంటున్నామన్న చింతతో.

పైపన్లు ముత్యాలు చేస్తుంది.

వంట పని తనే స్వయంగా చేస్తుంది స్వరూప.

అదికూడా చేయకపోతే వేరే కాలక్షేపం ఏముంది...?

సోమరితనమేగా మిగిలేది?...

''నాకు ఇంగ్లీషు నేర్చుకోవాలని వుంది. మీ మేష్టారు నేర్పిస్తారేమో ఇంటికొచ్చి... అడిగి చెప్పగలవా వర్మా?'' ఎంతోసేపు ఆలోచించి చివరికి అడిగింది స్వరూప... ఇంగ్లీషు చదవడం, రాయడం బాగా నేర్చుకోవాలన్న కోరిక ఎప్పటినుంచో మనసులో ఉండబట్టి.

''అడుగుతానండీ... నిన్ననే ఆయన సెలవుపెట్టి ఊరెళ్ళారు. ఊర్నించి వచ్చాక అడిగి చెప్తానండి''

''మర్చిపోకు... ఇంకొంచెం కూరవేస్తానుండు''

''ఇకవద్దండీ... చాలు''

''ఏం చాలు? బాగా తినాలి... అప్పుడేగా చదువుకుందుకు ఓపికా, శ్రద్ధా కలిగేది?''

''ఇప్పటికే ఎక్కువ తిన్నానండి'' పొట్టమీద చేత్తో రాసుకుంటూ నవ్వాడు వర్మ.

కన్నతల్లి గుర్తులేదు.

తోడబుట్టిన అక్క, ప్రేమలో పడి—

ఆ ప్రేమ భగ్నమై అవమానం సహించలేక ఆత్మహత్య చేసుకుంది.

తండ్రి ఏనాడో దూరమయ్యాడు ఈ లోకానికి...

దూరపు చుట్టం... వయసుడిగిన ఓ తాత ఇంట్లో ఆశ్రయం. వారాల భోజనం.

ఈ ఇంట్లో తనకి లభ్యమయ్యేది అన్నం ఒక్కటే కాదు. అపారమైన ఆప్యాయత కూడా...

చేవుడు చూపించిన ఈ అక్క రుణం తీర్చుకోలేనిది.

తృప్తిగా భోజనం ముగించి లేచాడు వర్మ.

* * *

పొద్దున్నే కాఫీ తాగుతూ పూలమొక్కల మధ్య తిరుగుతూ ఒక్కొక్క పూవునీ ప్రేమగా పలకరిస్తున్న స్వరూప గేటువప్పుడై తలెత్తి చూసింది.

ఒక్క క్షణం నమ్మలేకపోయింది...

మరుక్షణం ఆనందంతో...

మమతానురాగాలని వర్షిస్తూ 'శుభా' అన్నాయి పెదవులు.

''రా శుభా... రా.. శుభోదయంలా వచ్చావు. బస్సులో వచ్చావా? ముందు తెలియజేస్తే రాజన్నని బస్సుస్టాండ్‌కి పంపించేదాన్నిగా...'' హడావిడి పడుతూ ముందుకి వొచ్చింది గేటువైపు.

నిర్లిప్తంగా చూసింది శుభ.

''అరే సామానేమీ లేదా?'' శుభ చేతిలో బట్టలసంచీ అయినా లేకపోవడం ఆశ్చర్యం కలిగింది స్వరూపకి.

''లేదు తెచ్చుకోలేదు. మళ్ళీ ఇవాళే వెళ్ళిపోతాను'' చాలా నీరసంగా ధ్వనించింది గొంతు.

''అదేవిటి శుభా... ఇవాళే వెళ్ళిపోవడం ఏవిటి? సరే పద.. వెళ్ళడం సంగతి తర్వాత మాట్లాడుకుందాం... ముందు లోపలికి వెళ్దాం పద'' కాఫీగ్లాసు ఎడమ చేతిలోకి మార్చుకుని కుడిచేత్తో శుభ చేయి పుచ్చుకుంది.


''లోపలికి వెళ్ళేముందు ఒక చిన్న మాట...'' అడుగు ముందుకి వెయ్యకుండా అలానే నిలబడింది.

''ఏవిటి?'' అడిగాయి స్వరూప కళ్ళు.

''నేనిక్కడ్కొచ్చి వుంటున్నది నీకు తప్ప మరెవరికి తెలియడం నాకిష్టం లేదు...''

''అంటే... నువ్వు... నువ్వు ఎక్కడుంటున్నట్టు? నాకేం అర్థం కావట్లేదు''

చిన్నగా నవ్వింది శుభ ''ఇంకా నేనేం చెప్పందే!''



వింతగా చూస్తుండిపోయింది స్వరూప.

గబగబా నాలుగు ముక్కల్లో... తను కిరణ్‌ని ప్రేమించడం, ఊరొదిలిపెట్టి వెళ్ళి పామిద్దరూ గుళ్ళో పెళ్ళి చేసుకోవడం చెప్పింది.

నమ్మలేనట్టుగా చూస్తూ...

అయోమయావస్థలో ఉన్నట్టు అడుగులు వేస్తూ శుభని ఇంట్లోకి తీసుకువచ్చింది స్వరూప.

''బావున్నారా అమ్మాయిగారూ... బాబుగారు కులాసాయేనా?'' కుశల ప్రశ్నలతో రాజన్న, ముత్యాలు ఎదురొచ్చేసరికి మౌనంగా స్వరూప కళ్ళల్లోకి చూసింది శుభ.

అర్థం చేసుకున్నట్టే గబుక్కున మాట మార్చింది. ''ఆ... వేడినీళ్ళు సిద్ధం చెయ్యి ముత్యాలూ... స్నానం చేసేస్తుంది... పద శుభా... వంటింట్లోకి పద... ముందు కాఫీ కలిపి ఇచ్చేస్తాను'' కాఫీ తాగుతూ, మళ్ళీ వివరంగా అన్ని విశేషాలూ చెప్పుకొచ్చింది శుభ.

అన్నీ చెప్పి, చివరికంది ''ఇప్పుడు నేను నీ దగ్గరకొచ్చింది ఎందుకో తెల్సా? నిన్నొక సాయం కోరదామని...''

ఒకప్పుడు నన్నెంత నిర్లక్ష్యంగా చూసేదానివి నువ్వు... అటువంటి నువ్వు...సాయమడిగితే నేనెందుకు చెయ్యాలి? అని అడగలేదు స్వరూప.

నానించి సహాయమేదో కావల్సివొచ్చింది కాబట్టి వొచ్చావుగానీ... లేకపోతే నా మొహమైనా చూస్తావా నువ్వు?! అని అనలేదు స్వరూప.

''ఏవిటో చెప్పు శుభా... సందేహిస్తావెందుకూ?'' భుజమ్మీద చెయ్యివేసి మృదువుగా అడిగింది.

''ఆఫీసు ఎకౌంట్సులో తేడాలొచ్చి... డబ్బు తిన్నాడన్న నిందమోపారు ఏమీ ఎరుగని కిరణ్ మీద... ఉద్యోగంలోంచి తీసేస్తారుట వెంటనే ఆ డబ్బు తెచ్చి కట్టకపోతే... కోర్టుచుట్టూ కూడా తిరగాల్సొస్తుంది అప్పుడు. ముందు ఆ డబ్బు కట్టేస్తే కోర్టుదాకా వెళ్ళక్కర్లేదు... ఆఫీసులోనే ఎంక్వయిరీ నడుస్తుంది. ఇన్వెస్టిగేషన్ సాగుతుంది. నిజానిజాలు బయటపడటానికి మూడునెలలయినా పడుతుందిట కనీసం... ఒకటా రెండా? ఎనిమిదివేలు... ఎక్కడినుంచి తీసుకురాగలం... నువ్వుతప్ప మమ్మల్ని ఆదుకునే వాళ్ళెవరున్నారు? నీకు జీవితాంతం ఋణపడి వుంటాను ఈ సహాయం....''

''పిచ్చిదానిలా వున్నావు... ఈ మాత్రానికే ఋణపడి పోతానంటూ అంతంతమాటలెందుకూ? ఛ... కన్నీరు పెట్టుకోకు... ధైర్యం తెచ్చుకో. అన్నీ సవ్యంగా జరిగిపోతాయి... నీక్కావాల్సిన డబ్బు నేనిస్తాను''

స్వరూప మాటలు పన్నీటి జల్లులా తోచాయి శుభకి.

''నువ్విలా వున్నదీ, ఎక్కడున్నదీ మావయ్యకి కబురు వెయ్యమంటావా''

''వొద్దొద్దు... నాకిష్టంలేదు. అందులో.... ఈ పరిస్థితిలో అసలు మా గురించి వాళ్ళకి

తెలియకూడదు. ప్రేమించి... పెద్దవాళ్లని లెక్కచెయ్యకుండా నేను వెళ్ళినందువల్లే నా తలరాత ఇప్పుడిలా అయ్యిందని దుయ్యబడతారు. ఇష్టం వచ్చినట్టు మాటలంటారు... అసలే మనస్తాపంలో వున్న కిరణ్... వాళ్ళ మాటల్తో మరింత బాధపడాల్సి వస్తుంది... దయచేసి నా గురించి వాళ్ళకి తెలియనివ్వద్దు'' ప్రాధేయపడుతున్నట్టే అంది శుభ. జాలి అనిపించింది స్వరూపకి.

''నీ అంతట నువ్వుగా తెలియజేసుకున్నప్పుడు తప్ప... నాద్వారా ఎవరికీ నీగురించి తెలియదు... సరేనా?...'' హామీ ఇచ్చింది.

అమ్మాయిగార్లిద్దరూ చేరి రహస్యంగా ఆ గుసగుసలేమిటో అంతుపట్టలేదు ముత్యాలుకి.

చిన్నమ్మాయిగారు వెళ్ళిపోయేటప్పుడు కనీసం బస్టాండువరకైనా తనని పంపించకపోవడం...

ఆ వర్మ కుర్రాడికి కబురుచేసి చిన్నమ్మాయిగారితో పాటు సాయంగా ఊరికివెళ్ళి, దింపిరమ్మని ఆ కుర్రాడిని పంపించడం...

అంతా అయోమయంగా అనిపించింది రాజన్నకి. శుభ అడిగిన డబ్బుకాక, పైన మరో పదివేలకి చెక్కు రాసిచ్చింది స్వరూప.

తెల్లబోయి చూసిందప్పుడు శుభ ''ఎందుకూ? ఇంత డబ్బు దేనికి ఇస్తున్నావు?''


''అది నేనిచ్చే నీ పెళ్ళి ప్రెజెంటేషన్... కాదనకు... నువ్వు తీసుకుంటేనే నాకు తృప్తిగా వుంటుంది''

శుభ కళ్ళు చెమ్మగిల్లాయి.

తన అవసరార్థం వొచ్చింది కాబట్టే తన పెళ్ళి వార్త ఇప్పుడు స్వరూపకి తెల్పిందిగానీ...

లేకపోతే... ఇన్నాళ్ళూ తను పెళ్ళి చేసుకున్నట్టే తెలియజెయ్యలేదుగదా ఆమెకి...

అయినా కోపగించుకోలేదుగదా సరికదా... ప్రెజెంటేషన్ అంటూ పదివేలు



గోరింక

రాధను వెంబడిస్తున్నాడు కిశోర్.

''మనం పెళ్లి చేసుకుని చిలకా గోరింకల్లా బ్రతుకుదాం రాధా'' అన్నాడు.

''అలాగా. అయితే మా అన్నయ్యలకి గోరింకల మాంసమంటే భలే ఇష్టం'' తాపీగా చెప్పింది రాధ.

—సి. శ్రీనివాసమూర్తి (హిందూపురం)

ఇస్తోంది...

సిగ్గుతో శుభ తల వంగిపోయింది.

స్వరూప డబ్బుతోనే తను కొత్త బట్టలు కొనుక్కొని తన పాత చీరలు ఆమెకి పడేసేది...

ఇప్పుడు... ఇప్పుడు జరుగుతున్నదేమిటి...

పశ్చాత్తాపంతో గొంతు పూడుకుపోయినట్లయింది. అప్రయత్నంగా వంగి స్వరూప కాళ్ళకి నమస్కరించింది.

"ఛ...ఛ..! ఇదేమిటి... లే... నాకు దండం పెట్టడమేమిటి?" చటుక్కున లేవదీసింది స్వరూప.

పశ్చాత్తాపంతో కూడిన కృతజ్ఞతాభావం ఒకరి కళ్ళల్లో. నాకు చేతనైన సాయమేదో చేశాను. ఇందులో నా గొప్పేం లేదు అన్న చిన్న చిరునవ్వు మరొకరి పెదవులమీద.

"పదివేలా?" నోరెళ్ళబెట్టాడు సంజీవి.

"ఈ పదివేలు ఓ లెక్కకాదు... మీ మేనకోడలిదగ్గరికి నన్ను తీసికెళ్ళి పరిచయం చేసేందుకు మాత్రమే ఈ పదివేలు మీకిస్తున్నాను. మా పరిచయం పెరిగి... ఆమె నన్ను పెళ్ళి చేసుకునేందుకు ఇష్టపడితే మరికొంత ముట్టచెప్తాను మీకు" తన చేతిలో నోట్లకట్టలు సంజీవి చేతిలో పెట్టాడు రాజశేఖరం ఎంతో దర్పం ఒలకబోస్తూ.

ఆశ్చర్యంతో, ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బవుతున్న సంజీవికి నోటమాటే రాలేదు.

డబ్బు చేదుకాదుగా!

అందులో తనబోటివాడికి డబ్బే ప్రాణం... వేలకివేలు ఈ రాజశేఖరం ఇస్తానంటుంటే వొదులుకోడానికి తనేం వెర్రివాడా?

పైగా మరో లాభం కూడా కలగబోతోంది తనకి... ఈ వంకతో మళ్ళీ మేనకోడలికి తనకీ మాటలు కలుస్తాయి... బంధం... జారిపోతున్న బంధం గట్టిపడుతుంది... రాకపోకలు సాగించవచ్చు... డబ్బుకి తడుములాడుకునే పరిస్థితి పోవచ్చు ముందుముందు...

"అందగత్తె అయివుండాలన్న షరతు గుర్తుంది కదా మీకు?"

"అందులో మీకు సందేహం అక్కర్లేదు. అందంగా ఉండనిదైతే మా మేనకోడలి గురించి చెప్తానా మీకు? ఇంక రెండవది... బాగా ఆస్తిపరురాలై ఉండాలని చెప్పారు మీరు... మా మేనకోడలు ఆస్తిపాస్తులున్నదే..."

"సరే ఎప్పుడు వెళ్దాం ఆ ఊరు?"

"మీ ఇష్టం... మీరెప్పుడు వెళ్దాం అంటే అప్పుడు నేను సిద్ధం"

"అయితే రేపే ప్రయాణం..." భార్యని తల్చుకుని వంకర నవ్వొకటి నవ్వాడు రాజశేఖరం.

హఠాత్తుగా మామయ్యొదిగడం ఆశ్చర్యమే అనిపించింది స్వరూపకి. ఏమైనా డబ్బు



అవసరం పడిందేమోననుకుంది. తన ఆశ్చర్యాన్ని బయటికి కనబడనివ్వకుండా చాలా మామూలుగా ఆహ్వానించింది లోపలికి.

మామయ్య వెనకే ఎవరో... నూతన వ్యక్తి...

''బావున్నావమ్మా స్వరూపా?''

తల ఊపింది సమాధానంగా మామయ్య ప్రశ్నకి.

"ఈయన రాజశేఖరంగారని... గొప్ప బిజినెస్ మ్యాన్. హైదాబాద్‌లోనే వుంటారు. ఎటొచ్చీ బిజినెస్ పనిమీద ఎన్నో ఊళ్ళు తిరిగినట్టే తరచుగా ఈ ఊరుకూడా వస్తుంటారు. అలాంటి పనిమీదే ఇప్పుడూ వచ్చారీ ఊరు. మరి... నేనేమో నిన్నోసారి చూసిపోవాలని బయల్దేరానీ ఊరు... ఇద్దరం అనుకోకుండా కలిసాం స్టేషన్లో... నాతోపాటు ఇలా తీసుకొచ్చాను వారినికూడా... నిన్ను పరిచయం చేసినట్టు ఉంటుంది కదా... అసలెప్పటినుం చో నిన్నుచూసిపోదామని రోజూ అనుకోవడం... ఎప్పటికప్పుడు ఏదో పనొచ్చి ప్రయాణం ఆగిపోవడం జరుగుతోంది..." గబగబా పాఠం అప్పచెప్పినట్టే వల్లించేశాడు సంజీవి.

"నమస్తే" చేతులు జోడించాడు రాజశేఖరం, సంజీవి వాక్ప్రవాహం ఆగిపోగానే.

అతని చూపుల్లో ఏ ఆకర్షణ శక్తివుందో... కొద్దిగా తడబడింది స్వరూప.

అందగాళ్ళల్లోనే లెక్క రాజశేఖరం.; తన మాటల్తోనూ, చూపుల్తోనూ ఇట్టే ఆకర్షిస్తాడు ఎవరినైనా... వయసు ముప్పయ్, ముప్పయ్ అయిదు మధ్య ఉన్నా అంతకంటే మూడునాలుగేళ్ళు చిన్నవాడిగానే కనిపిస్తాడు.

తను కూడా చేతులు జోడించి ప్రతి నమస్కారంచేసి, కుర్చీలు చూపించింది కూర్చోమని స్వరూప.

ఆయనంతట ఆయనగా.. మావయ్య... ఎవరినో తీసుకొచ్చి తనకి పరిచయం చెయ్యడం... అందులోనూ ఒక మొగవాడిని... నమ్మలేని నిజంగా... వింతగా... అనిపిస్తోంది ఆమెకి.

కాఫీలు కలిపి అందించింది. కబుర్లు సాగుతున్నాయి...

"అసలు మా స్వంత ఊరు మార్జాలవైరి వాహన మాతాపురం" కాఫీ కప్పు ఎదురుగా బల్లమీద పెడుతూ అన్నాడు రాజశేఖరం, తాగడం పూర్తయ్యాక.

తెల్లబోయి చూసింది స్వరూప అదేం పేరు అన్నట్టుగా. అలాంటి ఊరిపేరు ఎప్పుడూ వినలేదన్నట్టుగా సంజీవి కనుబొమ్మలు ముడుచుకున్నాయి.

"మార్జాలమంటే పిల్లికదండీ... పిల్లీ, ఎలకా శత్రువులు... ఔనాకాదా? మార్జాలవైరి అంటే ఎలక... ఆ ఎలక వాహనంగా గలవాడు..."

"వినాయకుడు" రాజశేఖరం మాట పూర్తి కాకుండానే అందుకున్నాడు సంజీవి.

"ఔనా?... వినాయకుడి తల్లి"

"పార్వతి..."

"అంతే... సింపుల్... పార్వతీపురం అసలు మా స్వగ్రామమన్నమాట...."

"అబ్బా... భలే చెప్పారు కదండీ..." మెచ్చుకోలుగా చూశాడు సంజీవి.

స్వరూపకి కూడా ఎంతో సరదాగా అనిపించాయి అతని మాటలు.

ఎంతోకాలం తర్వాత మనస్ఫూర్తి.గా... ఓ చిన్న చిరునవ్వు చిందించగలిగింది. అది చూసి

కొండంత బలం వొచ్చినట్లయింది సంజీవికి. తమ ప్లాన్ సక్సెస్ అవుతుందన్న ధీమా కలిగింది. అలా పరిచయమైన రాజశేఖరం అప్పుడప్పుడొచ్చి... పరిచయాన్ని స్నేహంలోకి దింపి... మాటల మైకంలో ముంచెత్తి వేస్తుంటే... జీవితం ఎంతో ఆసక్తికరమైనదిగా అనిపించడం మొదలైంది స్వరూపకి.

చిరుగాలికి ఊగిసలాడే సన్నజాజి రెమ్మలా రెపరెపలాడే మనసులో... పిల్లగాలితో కలిసి పరుగులుతీసే పూలపరిమళంలా ఊహలు. కంటికి కనిపించని... మనసు మాత్రమే చూడగలిగే ఊహలు... మనిషి బ్రతుకులో భాగమైపోయిన ఊహలు ఎంత అందమైనవి. భౌతికంగా మనిషి రకరకాల ఆహార పదార్థాలు తింటే... మనిషిలోని మనసుకి తీయని ఊహలొక్కటే కదా ఆహారం.

అమ్మాయిగారిలో మార్పు గమనించారు రాజన్న, ముత్యాలు. ఇదివరకులా... ఎటో శూన్యంలోకి చూసే చూపులు కావిప్పుడు...

ఇదివరకులా... చేస్తున్న పనులమీద కుతూహలంలేని చేతలు కావిప్పుడు... చూసే చూపుల్లో పూర్తి జీవం ఉందిప్పుడు...

చేసే పనులమీద పూర్తిమక్కువ కలుగుతోందిప్పుడు. జీవితం నిరాశలో క్రుంగిపోయేందుకు కాదు...

జీవితం జీవించడానికి అన్న సత్యం తెల్సిన క్షణంలో మానసికంగా కలిగే **బలం** ఎంత గొప్పది!...

* * * * *

తలుపుమీద చిన్నగా వేళ్ళతో కొట్టాడు వర్మ. చదువుతున్న తెలుగు దినపత్రిక పక్కకి జరిపి అటు పక్కకి చూసింది స్వరూప.



## నిజంగా నిజం!

సౌదీ అరేబియా దేశ వైశాల్యం 8,30,000 చదరపు మైళ్ళు ఉన్నా... ఆ దేశం మొత్తం మీద ఒక్క నది కూడా లేదు! అయితే... పెట్రోలు నిక్షిప్తాలకు మాత్రం కొదువలేదు ఆ దేశంలో!

అమెరికాలోని యునైటెడ్ స్టేట్స్ లైబ్రరీ ఆఫ్ కాంగ్రెస్‌లో 73 మిలియన్ సంపుటాలు ఉన్నాయి. అక్కడి పుస్తకాల షెల్ఫ్‌ల పొడవు 350 మైళ్ళు!

—జూపిటర్

''రా వర్మా... లోపలికిరా''

''మా లెక్చరర్‌గారు మీకు ఇంగ్లీషు నేర్పుతారేమో కనుక్కోమన్నారు కదా... ఆయన ఎవరికీ ట్యూషన్స్ చెప్పరు. కానీ మీ గురించి ప్రత్యేకంగా చెప్పి రిక్వెస్టు చేశాను. పరిచయం చెయ్యడానికి ఇప్పుడు వాతో తీసుకువొచ్చాను'' చటుక్కున కుర్చీలోంచిలేచింది స్వరూప.

''అలాగా... మరి బయటే నిలబెట్టేశావేం? రండి లోపలికి రండి...''

''రండి సార్...'' వెనక్కి తిరిగి వినయంగా ఆహ్వానించాడు వర్మ.

వర్మ వెనకే లోపలికి అడుగుపెట్టిన శ్రీనాథ్‌ని చూస్తూనే స్వరూప కళ్ళల్లో కదలాడింది ఆశ్చర్యం.

శ్రీనాథ్ పరిస్థితీ అందుకు విరుద్ధంగాలేదు. వర్మ పరచయం చేస్తుంటే అప్రయత్నంగా చేతులు జోడించిన వారిద్దరి మనసుల్లోనూ ఏదో అలజడి...

మాటలే కరువై... మనసులే మూగపోయి... ఒకరి కన్నుల్లో ప్రశ్నలు మరొకరు చదువుకుంటున్న ఆ రెండుక్షణాలూ కరిగిపోయాయి నిశ్శబ్ద సంగీతంలో. వారి ముఖాల్లో మారిన రంగులు... వారి కన్నుల్లో కదలాడిన ప్రశ్నల గుర్తులు గమనించలేని వర్మ నిశ్శబ్దంలోంచి శబ్దాన్ని విడదీసి కదలిక తెచ్చాడు వారిలో.

శ్రీనాథ్‌కి కాఫీ అందిస్తుంటే కొద్దిగా వణికింది స్వరూప చేయి. ఆమె మనసులో ఆనాటి అతని పలుకుల ప్రతిధ్వనులు. అతని హృదయంలో ఈనాటికీ ఆమెపట్ల చెక్కు చెదరని అనురాగ రాగం... ఆరాధనా భావం...

మర్నాటినుంచీ రోజూ వొచ్చి ఒక గంటసేపు ఆమెకి ఇంగ్లీషు క్షుణ్ణంగా నేర్పిస్తానని చెప్పి సెలవు తీసుకున్నాడు శ్రీనాథ్.

అతను వెళ్ళాక అడగకుండా ఉండలేకపోయింది స్వరూప...

''వర్మా! మీ మాస్టారింట్లో ఎవరెవరుంటారు?''

''ఆయనొక్కరే ఉంటారండీ...''

''ఒక్కరే ఉంటారా? మరి ఆయన భార్య?...''

''మాస్టారింకా పెళ్ళిచేసుకోలేదండీ'' ఈ సమాధానం స్వరూప మనసులో కొద్దిగా కలవరాన్ని రేపినమాట నిజం.

* * *

''చిన్నమ్మాయిగారూ, అమ్మగారూ కులాసానా బాబుగారూ?'' కాళ్ళు కడుక్కుంటున్న సంజీవి వెంటనే జవాబివ్వలేదు రాజన్న ప్రశ్నకి.

''ఆ మధ్యనోసారి ఇక్కడికివొచ్చారు చిన్నమ్మాయిగారు... కానీ వొచ్చిన్రోజే వెళ్ళిపోయారుగా... ఉంటే కదా వాళ్లోజులైనా'' తుడుచుకుందుకు తువ్వాలందిస్తూ రాజన్నే అన్నాడు మళ్ళీ. తుళ్ళిపడ్డాడు సంజీవి ఆ మాటలకి.

శుభ ఇక్కడికొచ్చిందా?...

మరి ఆ విషయం స్వరూప చెప్పలేదేతనకి? ఎందుకు రహస్యంగా ఉంచింది? అంటే... శుభ ఇటువంటి పనిచేయడానికి ఈ స్వరూపే కారణమా? తనమీది కోపంతో తన కూతుర్ని మభ్యపెట్టి పెడదారి పట్టించిందా?... ఔను. అంతే అయి ఉంటుంది... రహస్యంగా... తనకి తెలియకుండా తన కూతుర్ని ఉసికొలిపి ఇల్లు వొదిలిపోయేలా చేసింది ఈ స్వరూపే అయి ఉంటుంది... లేకపోతే శుభవొచ్చి స్వరూపని కల్సుకుని వెళ్ళాల్సిన అవసరం ఏమిటి?

స్వరూప తప్పేమీలేకపోతే... శుభవొచ్చి తనని కల్సుకుని వెళ్ళిందని ఒక్కమాట కూడా అనకుండా ఎందుకు దాస్తోంది? హూ... పైకి నంగనాచిలా ఎంత బాగా నటిస్తోంది?

కోపంతో సంజీవి ముఖం జేవురించింది. పళ్ళు కొరుక్కున్నాడు కసిగా... కానీ... తనంత తనుగా నోరువిప్పి ఈ విషయమై స్వరూపని అడగదల్చుకోలేదు. భోజనం చేస్తున్నప్పుడు పెళ్ళి విషయం మాత్రం కదిపాడు...

''ఆ రాజశేఖరానికి నువ్వు చాలా నచ్చావమ్మా. అతను నా దగ్గర మాట్లాడిన మాటల్ని బట్టి నిన్ను పెళ్ళాడాలని అతనికి ఉన్నట్టు నా కర్థమైంది. నువ్వు ఊ అంటే వేనతనితో మాట్లాడతాను''

మావయ్య నోటివెంట తన పెళ్ళి మాటరావడం ఆశ్చర్యంగా తోచింది స్వరూపకి. నమ్మలేకపోతోంది తన చెవుల్ని తనే. ఒక్కసారిగా ఇంతలా ఎలా మారిపోయాడు?... కారణం అంతుబట్టలేదు.

''ఆలోచించుకుందుకు నాకు కొన్నాళ్ళు వ్యవధి కావాలి మావయ్యా...'' స్థిరంగా చెప్పింది.

ఒళ్ళుమండుకొచ్చింది సంజీవికి... ఆలస్యం చేసినకొద్దీ ఆ రాజశేఖరం మనసు



మారిపోతుందేమోనన్న భయం మరి... ఈవిడగారొప్పుకుంటే తనకింకా కొన్నివేలు ముడతాయి రాజశేఖరం దగ్గర్నుంచి... ఎంత తొందరగా ఆ డబ్బు రాబట్టుకుందామా అని తను చూస్తుంటే... ఆలోచించుకోవాలి, వ్యవధి కావాలి అంటూ ఈ జవాబు లేమిటి?

ఆ రాత్రి... తిరిగి హైదరాబాద్ వెళ్ళిపోబోయేముందు...రాజన్నతో ఒంటరిగా కొంచెం సేపు మాట్లాడాడు.

"అమ్మాయి పెళ్ళి చేసుకుని హాయిగా ఉండాలని నేను కోరుకున్నట్టే నువ్వూ అనుకుంటావుకదూ రాజన్నా?"

"అయ్యో! కాదండీ మరి!"

"అమ్మాయి ఇలా ఒంటరిగా బతక్కుండా పెళ్ళి చేసుకుని సుఖంగా జీవితం గడిపితే మనకి సంతోషమే కదా?"

"తప్పకుండానండీ..."

"అయితే... అమ్మాయి త్వరగా పెళ్ళి చేసుకుందుకు ఒప్పుకోవడమన్నది నీచేతుల్లోనే ఉంది..."

"నా చేతుల్లోనా బాబుగారూ?" ఆశ్చర్యంతో అయోమయంగా చూశాడు రాజన్న.

"ఔను... నేను చెప్పేది జాగ్రత్తగా విను... అమ్మాయి ఒంటరి జీవితానికి స్వస్తి చెప్పి పెళ్ళిచేసుకుని హాయిగా ఉండడమే నాక్కావల్సింది"

సంజీవి చెప్పుకుపోతున్నాడు... చేతులు కట్టుకుని చెవులు అప్పగించాడు రాజన్న.

* * *

అర్ధరాత్రి... అంతటా చీకటికన్య చేస్తున్న నృత్యవిలాసం... ఆమె పాడుతున్న నిశ్శబ్ద సంగీతం... గదిలో మంచమ్మీద పడుకున్నైతే ఉంది గానీ.,.. నిద్ర పోవట్లేదు స్వరూప... మావయ్య తిరిగి ఊరైతే వెళ్ళిపోయాడుగానీ అతను తీసుకొచ్చిన తన పెళ్ళి ప్రసక్తి ఇంకా ఇప్పుడు మాట్లాడుతున్నట్టే అనిపిస్తోంది...

ఆ ఆలోచన్లతోనే... ఒక స్థిరమైన నిర్ణయానికి రాలేక... నిద్రకి దూరమైంది. రాజశేఖరం... శ్రీనాథ్ ఇద్దరూ నిలుస్తున్నారు మనోఫలకం మీద. అందంలోనైతేనేం... మంచితనంలో నైతేనేం ఇద్దరూ సమానంగానే కనిపిస్తున్నారు తన కళ్ళకి. అంతస్థుల్లో మాత్రం తేడా... రాజశేఖరంతోపోలిస్తే శ్రీనాథ్ తక్కువ అంతస్థులోవాడే... అయినా అతనివైపే మొగ్గుతోంది తన మనసు.

కానీ... ఆనాడెప్పుడో అతను తన అభిప్రాయం చెప్పాడు... ఇప్పటికి కూడా... ఇప్పుడు కూడా అదే అభిప్రాయం అతని మనసులో చెక్కుచెదరకుండా ఉంటుందని... ఉందని అనుకోవడం తన అత్యాశ కాదా? ఒకప్పుడే విషయంలోనే అతని మనసు గాయపరిచిన తాము ఇప్పుడు మళ్ళీ ఏ మొహం పెట్టుకుని అతని దగ్గర ఈ ప్రస్తావన తీసుకురాగలరు?... అసహ్యించుకోడూ తమని ఇప్పుడు పెళ్ళిమాట ఎత్తితే?... అయినా ఇదేమిటి?

ఇన్నాళ్ళూలేనిది ఈ రోజిలా పోతున్నాయి ఆలోచనలు పెళ్ళిమీదకి?... మావయ్య ఆ ప్రసక్తి తీసుకరావడమేనా కారణం లేక... ఇన్నాళ్ళూ తనకి తెలియకుండానే తన మనసుపొరల్లో దాగున్న శ్రీనాథ్ ఇప్పుడు తన కంటి ఎదురుగా రోజూ నిలవటమా?...

తుళ్ళిపడింది స్వరూప కిటికీ దగ్గర బయటివైపు ఏదో చప్పుడు అవడంతో. తలతిప్పి కిటికీవైపు చూసింది... అంతే... భయంతో బిగుసుకుపోయింది.

వికృతంగా, భయంకరంగా ఉన్న మొహం... చీకట్లో ఎర్రగా మెరుస్తున్న కళ్ళతో గుండెలదిరేలా చూస్తోంది తనవంక. గట్టిగా అరిచింది స్వరూప...

కానీ ఆ కేక గొంతులోంచి బయటికి వొస్తేగా?... పైన ఫ్యాన్ గిర్రున తిరుగుతున్నా వొళ్ళంతా చెమటతో తడిసిపోతోంది. లేచి లైటు వెయ్యటానికి ధైర్యం చాల్లేదు. ఎత్తుగా పొడుచుకొస్తున్న పళ్ళతో వికృతమైన నవ్వొకటి నవ్వి కిటికీ దగ్గిర్నించి తప్పుకుంది ఆ ఆకారం.

స్వరూప గుండెల్లో దడ కొంచెం కూడా తగ్గలేదు. కాళ్ళూ చేతులూ వొణుకుతూనే ఉన్నాయి. ఆ క్షణంలో పక్కమీద ఎలా ఉందో అలాగే ఉండిపోయింది తెల్లవారేదాకా, బిగుసుకుపోయినట్టు.

* * *

రాత్రి తను చూసిన దృశ్యం ముత్యాలు, రాజవ్వలతో చెప్పడానికి సంశయించింది స్వరూప,

అదంతా భ్రమే అని కొట్టిపారేస్తారేమో... ముత్యాల్ని సాయం పడుకోమని అడిగితే?... అంత భయస్తురాలివి... ఒక్కదాన్నే ఉంటానని మావయ్యా వాళ్ళింట్లోంచి వేరుపడి వొచ్చేశావెందుకన్నట్టుగా చూడరూ? ఏం చెయ్యాలి? ఇప్పుడేది దారి? బిక్కుబిక్కుమం



## కసి

"నిన్నెక్కడో చూసినట్లుగా వుంది!" అడిగాడు ముద్దాయిని జడ్జి.

"మీ శ్రీమతికి సంగీతం నేర్పాను!" బదులిచ్చాడు ముద్దాయి.

అప్పటివరకూ పది సంవత్సరాలు విధించుదామనుకుంటున్న శిక్షను సడన్‌గా ఇరవైకు పెంచేశాడు జడ్జిగారు కసిగా.

—జోకర్ (హైదరాబాద్)

టూనే మొండిగా పగలంతా గడిపింది. కనుచీకటి పడుతుండగా, తెచ్చిపెట్టుకున్న ధైర్యమంతా చిటికెలో జావలా కారిపోయింది.

"ముత్యాలూ"

"ఏంటమ్మా?"

"ఇవాళ రాత్రి నాకు సాయం పడుకుంటావా?" వింతగా చూసింది ముత్యాలు ఎప్పుడూలేనిది ఇదేమిటని... ఆ వెంటనే తల ఊపింది "అలాగేనమ్మా... రాత్రేవన్నా పీడకలొచ్చిందామ్మా?"

నవ్వడానికి ప్రయత్నించి ఓడిపోయినట్టుగా చూపింది స్వరూప. మరి ప్రశ్నించలేదు ముత్యాలు.

* * * * *

ఆ రాత్రి కావాలనే నిద్రని దూరం చేసుకుంది స్వరూప. అదే గదిలో చాపమీద పడుకున్న ముత్యాలు గాఢనిద్రలో ఉంది. కళ్ళు మూసుకున్నా తెరిచినా భయంతో గుండెలదురుతూనే ఉన్నాయి స్వరూపకి.

పన్నెండయింది... ఏ నిమిషంలో ఏం జరుగుతుందోనన్నట్టు ప్రాణాలుగ్గబట్టుకుని, చెవులు రిక్కించి, క్షణాలు లెక్కిస్తోంది. కిటికీకి అవతల ఎండుటాకులమీద ఎవరో నడిచిన సవ్వడి. ఉలిక్కిపడింది... కుడి అరిచేత్తో మంచం అంచుని గట్టిగా నొక్కి పట్టుకుంది. ఎడమ అరిచేయి గుండెలమీదకి వెళ్ళింది... భయం భయంగా ఓరగా కిటికీవైపు చూసింది...

అంతే... పళ్ళు గిట్ట కరుచుకుపోయినట్టయింది... ఒంట్లోని రక్తమంతా గడ్డ కట్టుకుపోయిన అనుభూతి...

గట్టిగా అరుద్దామన్నా గొంతులోంచి ఏ చిన్న శబ్దమూ బయటికి రాదే?... పైనించి కిందవరకూ ముసుగులో ఉన్న ఆకారం కిటికీ బయట... పైనించి కిందవరకూ భయంతో చెమటతో తడిసి ముద్ద అవుతున్న పరిస్థితి గదిలో...

దభ్‌మని పడినట్టే మంచమ్మీంచి కిందికిజారింది స్వరూప. గట్టిగా, గబగబా కుదిపేసింది నిద్రలో ఉన్న ముత్యాల్ని.

ఒక పట్టాన మెలుకువ రాదే ఆమెకి?... నిస్సహాయస్థితిలో నిండుకడవలే అయ్యాయి స్వరూప కళ్ళు. పగలంతా పనితో అలిసిపోయి రాత్రిళ్ళు మొద్దునిద్రపోయే ముత్యాలికి మెలుకువ తెప్పించడం గగనమే అయింది స్వరూపకి.

ఎలాగైతేనేం కాసేపు గట్టిగా చేత్తోకొట్టి తోసిపడేసినంత పనిచేశాక మెల్లిగా బరువుగా నిద్రమత్తులో కనురెప్పలు విడదీసింది...

భయంవల్ల నోట్లోంచి మాటేరాక, తలవొంచుకుని, కిటికీవైపు చూసేందుకు ధైర్యం రాక... చేత్తో ఆవైపు చూపించింది స్వరూప. చటుక్కున లేచి కూచుని అటుపక్కకి

చూసింది ముత్యాలు. ఏవీ అర్థం కాలేదు.

స్వరూప భుజమ్మీద చెయ్యివేసి నింపాదిగా అడిగింది "ఏంటమ్మా. కలేమన్నా వొచ్చిందా? ఉండండి... కాపిని మంచినీళ్ళిస్తాను. తాగి పదుకోండి"

చటుక్కున ముత్యాల్ని పట్టేసుకుని లేవనియ్యకుండా కూర్చోపెట్టి అనుమానంతో కిటికీవైపు చూసింది. అక్కడ ఎవరూలేరు... ఏవీలేదు...

"ముత్యాలూ... ముత్యాలూ..." ఇంక అంతకంటే మరోమాట రావట్లేదు స్వరూప నోటెనించి. మనిషి వొణికిపోతోంది. నెమ్మదిగా స్వరూప చేతులు విడిపించుకుని లేచి వెళ్ళి గ్లాసుతో మంచినీళ్ళు తెచ్చి అందించింది ముత్యాలు.


గడగడా అవి తాగేసి, కిటికీ దగ్గర తాను చూసిన ఆకారం గురించి చెప్పి, ముత్యాలు భుజమ్మీద వాలిపోయింది స్వరూప.

"ఊరుకోండమ్మా... మీరేదో భ్రమపదుతున్నారు... ఎవ్వరూలేరు... ఎవరన్నా వింటే నవ్విపోతారు మీ మాటకి. ఈ ఊళ్ళో దొంగల భయం ఎక్కడుంది. పైగా ఇన్నేళ్ళలో ఒక్కనాడైనా ఏ దొంగా ఈ ఇంట్లోకి తొంగిచూసే ధైర్యం చెయ్యలేదు..."

"కాదు ముత్యాలూ నేను చెప్పేది నిజం... నిన్నరాత్రి కిటికీ బయట వికృతమైన మొహం ఒకటి కనిపించింది... భయంతో రాత్రంతా నిద్రపోలేదు నేను.. అందుకే ఇవాళ నిన్ను సాయం పదుకోమని అడిగాను"

జాలిగా చూసింది ముత్యాలు "అక్కడ మీ మావయ్యగారింట్లో నలుగురి మధ్యా ఉంటం అలవాటైపోయి ఇక్కడ ఒంటరిగా ఉండటం మూలాన ఇలాంటి భ్రమలూ, భయాలు కలుగుతున్నాయనుకుంటానమ్మా మీకు... నేనూ నా పెళ్ళికాకముందు అప్పుడప్పుదు చీకటిపడితే చాలు లేనిపోని భ్రమలతో మా అమ్మని కాల్చుకుతినేదాన్ని"

ముత్యాల్ని నమ్మించడం ఇంక తనవల్ల కాదనిపించింది స్వరూపకి. ఒకవేళ... తనని




## అమెరికా ది గ్రేట్

ప్రపంచంలో అతి ఎక్కువ రైల్వేలైన్లు ఏ దేశంలో ఉన్నాయో తెలుసా? అమెరికా ఈ విషయంలో అగ్రగామి. మూడులక్షల ముప్పై వేల కిలోమీటర్ల పొడువైన రైల్వేలైన్లతో అమెరికా మొదటిస్థానాన్నీ, రష్యా రెండులక్షల అరవైఆరువేల కిలోమీటర్లు, కెనడా డెబ్బైవేల కిలోమీటర్లు, ఇండియా అరవై వేల కిలోమీటర్లతో రెండు, మూడు, నాలుగవ స్థానాల్నీ ఆక్రమిస్తున్నాయి. ప్రపంచం మొత్తం మీద 14 లక్షల కిలోమీటర్ల పొడవైన రైల్వేలైన్లు ఉన్నాయి. వాటిమీద ప్రతిరోజూ మనుషులకంటే 75 రెట్లు భరువైన రకరకాల వస్తువులే తిరుగుతున్నాయి.

—జూపిటర్

భయపెట్టడం కోసం ఎవరైనా ఇలా చేస్తున్నారా? ఎందుకు? ఎవరికుంది ఆ అవసరం? దానివల్ల లాభం ఏవిటి? అర్థం కాని ప్రశ్నలే అయ్యాయి.

ఇరుగుపొరుగు ఎవరికీ ఈ విషయం తెలియకపోవడం మంచిది... తెల్సిందంటే అందరూ తలోరకంగా కథలల్లుతారు తన మీద....

* * * * *

"మీరేమీ అనుకోనంటే మిమ్మల్ని ఒకమాట అడుగుతాను" శ్రీనాథ్ మాటతో తడబడిపోయింది స్వరూప. చేతిలో ఉన్న ఇంగ్లీషు గ్రామర్ పుస్తకం కిందపడింది. వొంగుని పుస్తకం తీసుకుంటుంటే చేయి వొణికింది.

ఏమడుగుతాడు? తన మనసులో అతనికి చోటిమ్మని అడుగుతాడా? ప్రేమించగలవా అని అడుగుతాడా? పెళ్ళి చేసుకొమ్మని అడుగుతాడా? అతని మనసులో తనకి పీఠం వేసినందువల్లే ఇప్పటివరకూ పెళ్ళి చేసుకోకుండా ఉండిపోయానని చెప్పి, ఇప్పుడా పీఠాన్ని అధిష్ఠించమని అడుగుతాడా?...

గుండెవేగంగా కొట్టుకోడం స్పష్టంగా తెలుస్తోంది స్వరూపకి.

"రెండురోజులుగా మీరెందుకో అదోలా ఉన్నారు... కారణం ఏమిటో తెలుసుకోవచ్చు నా? ఒంట్లో బాగులేదా?"

అనుకున్నదొకటి అయినది ఒకటి... స్వరూప గుండెల్లో కలుక్కుమంది. అతన్నించి తను ఆశించింది ఈ ప్రశ్న కాదు... ఏదో చెప్పలేని నిస్సహాయత శరీరాన్ని ఆవహించినట్లయింది... తన మీద తనకే కోపం వొచ్చింది... ఏడవాలనిపించింది.

"స్వరూపా... ఇప్పటికీ నా మనసులో నీకు చోటుంది... ఇప్పటికీ నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను... నన్ను పెళ్ళి చేసుకుంటారా" అని... ఒక్కటంటే ఒక్కమాట అడగకూడదూ? తల్లడిల్లిపోతున్న ఈ బేల మనసు అతన్ని అల్లుకుపోదూ? తోడులేని ఈ ఒంటరి బ్రతుకులోకి నిండుమనసుతో అతన్ని ఆహ్వానించదూ?...

"మీరు వొచ్చింది నాకు ఇంగ్లీషు నేర్పించటానికి... అంతేకానీ... నేనెలా ఉన్నదీ ఏవిటీ చూసేందుకూ అడిగేందుకూ కాదేమో!" స్వరూప ఇచ్చిన ఈ జవాబుకి కోపగించుకోలేదు శ్రీనాథ్, ఉడుకుమోత్తనంతో బుంగమూతిపెట్టి మరింత ముద్దుగొలిపే ముద్దులగుమ్మలా తోచింది అతని కళ్ళకి ఆమె.

అస్పష్టంగా ఓ చిన్న చిరునవ్వొకటి విరిసింది అతని పెదవుల మీద.

"నవ్వుతున్నారా? ఏం? నన్ను చూస్తే అంత నవ్వొస్తోందా?" ఉక్రోషం, బేలతనం ఆవహించిన ఆ క్షణంలో ఏం మాట్లాడుతోందో తనకే తెలియదు స్వరూపకి.

"సారీ... మీ మనసు నొప్పించాను..." శ్రీనాథ్ గొంతులో సిన్సియారిటీ.

"ఫర్వాలేదులెండి... మొదటినించీ కూడా నొచ్చుకోడానికే అలవాటుపడిన మనసిది..."



ఆమె కళ్ళల్లోకి చూసేందుకు ప్రయత్నించి విఫలుడయ్యాడు. మధ్యలో చిన్నవాక్కుతో ముచ్చట గొలుపుతూ నన్నే చూడు అంటున్నట్టున్న ఆ చుబుకాన్ని పట్టి మృదువుగా ఎత్తి, ఎన్నో ఎన్నెన్నో కలలు దాగున్న ఆ వల్లని కళ్ళమీద అతి నాజూగ్గా ముద్దాడాలనిపించింది.

'ఐ లవ్ యూ' అని మనస్ఫూర్తిగా... చెవిలో గుసగుసలాడాలనిపించింది...

నన్ను నీ వాడిని చేసుకొమ్మంటూ ఆ గుండెల్లో ఒదిగిపోవాలనిపించింది... అప్పటికీ, ఇప్పటికీ ఎప్పటికీ నువ్వే ఈ గుండెల్లో ఉంటావంటూ ఉన్నమాట చెప్పెయ్యాలనిపించింది. .. బలవంతాన నిగ్రహించుకుని నిశ్చలంగా కూర్చున్నాడు... రాజశేఖరమే ఆమెకి సరియైన జోడీ... ఆస్తి, అంతస్థుల్లో ఆమెకి సరితూగుతాడు... అతనితో మాట్లాడుతున్నప్పుడు ఆమె ముఖంలో తొణికిసలాడే వెన్నెల వెలుగుల్లాంటి చిరునవ్వుల దొంతర్లు గమనించాడు తను చాలాసార్లు... భగవంతుడంటూ ఉంటే ఆ పసిడి జిలుగుల నగవుల పరిమళాలతో ఆమె జీవితం కడవరకూ గుబాళించిపోవాలి.

* * *

"ఏవండీ... ఓ అయిదువేలు కావాలి పంపించమంటూ గీత ఉత్తరం రాసిందండీ" మూడో కూతురు రాసిన ఉత్తరాన్ని భర్తచేతికి అందిస్తూ అంది కనకం.

అప్పుడే బయటినించి వొచ్చిన సంజీవి, పడక్కుర్చీలో వెనక్కి వాలుతూ విసుక్కున్నాడు ఆ ఉత్తరం చదవకుండానే.

"ఎందుకుటా?"

"ఏమో... అదేం రాయలేదు. పెళ్ళిళ్లయి వెళ్ళినప్పటినించీ మన పిల్లలు అప్పుడప్పుడు ఇంతకావాలి అంతకావాలి అంటూ ఉత్తరాలు రాయడం, లేదా, ఇక్కడికొచ్చినప్పుడు అడిగిపట్టుకుపోటం చేస్తూనే ఉన్నారు... ఎందుకో ఏవిటో వాళ్ళూ చెప్పరు మనమూ అడగలేదు"

"ఇదివరకటి సంగతివేరు. అప్పుడు స్వరూప ఆస్తిపాస్తులు నా చేతుల్లో ఉండేవి... ఇప్పుడెక్కడినించివొస్తుందీ... నా దగ్గర ఏంలేదు..."

"అలా అంటే ఎలా అండీ... అల్లుడికి కోపం రాదూ?"

"అయినా మన అల్లుళ్ళు డబ్బు తక్కువ వాళ్ళు కారు కదా? ఎందుకిలా పీడిస్తారు మనల్ని?"

"ఒక లక్ష ఉన్నవాడికి ఇంకోలక్ష కావాలనిపిస్తుంది... ఒక కోటి ఉన్నవాడికి మరో కోటి రూపాయలు కావాలనిపిస్తుంది. డబ్బుచేదా? ఇంతకీ ఎప్పుడు పంపిస్తారు చెప్పండి"

"నా దగ్గరిప్పుడు లేదన్నానుగా. నీకంతగా పంపించాలని ఉంటే మెళ్ళో అన్ని నగలు దిగేసుకున్నావుగా... ఒకటమ్మేసి పంపించు"

"పడ్డాయి కళ్ళు! నా నగల మీదేపడ్డాయీ.... చచ్చినా అమ్మను. మీరు జల్సాలకి తగలేసుకోడానికి వేలకి వేలు జేబుల్లో ఉంటాయిగానీ... కూతురికి పంపించడానికి లేవా?"

"నేను మొగవాడిని... నా ఇష్టం... జల్సాలకి తగలేసుకుంటాను. ఆడదానివి నోరుమూసుకుని పడుండు ఎదురు మాట్లాడకుండా. ఛీ... ఛీ... అసలిదంతా ఆ స్వరూప

మూలంగానే వొచ్చింది. అది ఇంట్లోంచి వెళ్ళిపోడం కాదుగానీ... మనిద్దరం రోజూ డబ్బు గురించి కీచులాడుకుని ఛస్తున్నాం.... అది ఇంట్లోంచిపోవడమే కాక... కోపంతో మన పిల్లని మనకి కాకుండా చేసిపోయింది''

''ఏవిటండీ మీరనేది?'' ఆశ్చర్యపోతూ, భర్తమీదికోపాన్ని మర్చిపోయింది కనకం.


''కులం కాని వాడితో మన శుభ వెళ్ళిపోడానిక్కారణం ఆ స్వరూపే. అదే మన పిల్లని ఉసికొల్పింది... అదే మనపిల్లకి పాడుబుద్ధులు నేర్పింది. ఆ మధ్య మనపిల్ల స్వరూప దగ్గరకి వెళ్ళిందిట. ఇద్దరూ రహస్యంగా కల్సుకుంటూనే ఉన్నారనే కదా అర్థం. మన మేనకోడలు మంచిపిల్లే అయితే శుభ ఎక్కడ ఉన్నదీ ఏవిటీ మనతో చెప్పకుండా దాస్తుందా?''

''ఏవిటీ? ఇన్నాళ్ళూ అమాయకురాలు అనుకుంటూ వొచ్చాను... ఇంత గడుసుపిండం అనుకోలేదు... ఉండండి... ఇప్పుడే బయల్దేరి ఆ ఊరెళ్ళి నాలుగూ దులిపేసొస్తాను దాన్ని'' ఆవేశపడిపోయింది కనకం.

''నువ్వెళ్ళి దులపా అక్కర్లేదు... దుయ్యబట్టా అక్కర్లేదు... దాన్ని ఎలా అవమానాలపాలు చెయ్యాలో ప్లాను వేసుకున్నాను నేను''

ఆ ప్లాను ఏవిటో కాస్త నా చెవినా కూడా వెయ్యండి. విని సంతోషిస్తాను''

''ఓ బిజినెస్ మ్యాన్ దాన్ని పెళ్ళాడాలనుకుంటున్నాడు. వాడికి ముందే పెళ్ళయింది. భార్య బతికే ఉంది. ఆ భార్యకి తెలియకుండా దీని దగ్గరకి రాకపోకలు సాగిస్తున్నాడు. అసలు, వాడు పెళ్ళయిన వాడు అన్న విషయం దీనికి తెలియదు. దీనితో వాడి పెళ్ళి జరగబోతున్న సమయంలో ఆ మొదటి భార్య పెళ్ళి మండపంలోకి వొచ్చి సిగపట్లు పట్టేలా ఆకాశరామన్న ఉత్తరం రాసి జరిపిస్తాను. ఇక మేక వన్నెపులి మూలంగా తను మోసపోయినందుకు,



నలుగురి ముందూ తన పరువుమంట కలిసినందుకూ అది జీవితాంతం కుళ్ళికుళ్ళి ఏడవాల్సిందే. మనల్ని కాదని, మన పెద్దరికాన్ని లెక్కచెయ్యకుండా మన ఇంట్లోంచి వెళ్ళిపోయినందుకు, మన పిల్లని కులం కాని వాడిని కట్టుకునేలా పెడదారులు పట్టించినందుకూ దానికాశిక్ష పడాల్సిందే'' కోపం ఎర్రరంగు చిమ్మింది కళ్ళల్లోకి... పటపటలాడించింది పళ్ళని... గట్టిగా బిగించింది పిడికిళ్ళని.

* * *

చీకటిపడబోయేముందు దిగాడు రాజశేఖరం. నల్లమబ్బులు ఆకాశమంతా కమ్ముకుని ఉన్నాయి. ఏ నిమిషంలో వానదంచుతుందో అన్నట్టు ఉంది వాతావరణం.

రాజశేఖరం కబుర్లు చెప్తుంటే ఎదురుగా కూర్చుందన్నమాటేగానీ స్వరూప మనసు మనసులో లేదు. చీకటిపడుతోందంటే భయం. ముత్యాల్ని సాయం పడుకోమని లాభం ఏమిటి? మొద్దునిద్ర... కుంభకర్ణుడి చెల్లెల్లా నిద్రపోతుంది...

''ఏవిటో ఆ దీర్ఘాలోచన?''

ఆ ప్రశ్నతో తడబడింది కొంచెం ''ఆ ... అబ్బే... ఏవీలేదు...''

వడ్లపుగింజలో బియ్యపు గింజేనా?''

''ఊ...'' ఓ నవ్వు నవ్వింది బలవంతాన తెచ్చిపెట్టుకుని.

''అబ్బా! ఇంతసేపటికి మెరుపుమెరిసింది''

''ఎక్కడా?'' అప్రయత్నంగా అడిగింది.

''ఇక్కడే... నా ఎదుట'' చిలిపిగా అతను నవ్వుతుంటే ఇబ్బందిగా కదిలింది సోఫాలో. ఆమెలోని ప్రతి కదలికా అతనిలో గిలిగింతలు కలిగిస్తున్నట్టే హోరుమంటూ వీస్తోంది గాలి.

అతనిలోని కోరికని రెచ్చగొడుతున్నట్టే జోరున మొదలైంది వాన.

''ఈ వర్షం చూస్తుంటే ఇప్పట్లో తగ్గేలా లేదు. ఈ రాత్రికి నేను మీ ఇంట్లో ఉండిపోవల్సి వొస్తుందేమో... ఇంత వర్షం,. చలి గాలిలో బయటికి వెళ్ళాలని లేదు... ఏవంటారు?''

''ఆ... దానిదేవుంది... ఉండండి...'' అంతకంటే మరింకేవనగలదు.

గబగబా అతనికీ వొండింది వంట.

పోన్లే ఇతనుంటాడు కాబట్టి... అధైర్యపడకుండా నిద్రపోవచ్చు ఈ పూట...

కాస్త మనశ్శాంతి చిక్కినట్టయింది.

ముత్యాల్ని సాయంపడుకుందుకు రమ్మని పిలవలేదింక... భోజనం చేస్తున్నంతసేపూ అతని ధోరణిలో అతను కబుర్లు చెప్తూనే ఉన్నాడు రాజశేఖరం.

తీరా భోజనాలైపోయే సమయానికి అప్పుడు రిక్షాదిగాడు సంజీవి.

''ఇవాళ శనివారం... రాత్రి భోజనం చెయ్యను కదా నేను... వొచ్చేటప్పుడు దోవలో

టిఫిన్ తినే వొచ్చాను...'' వంటప్రయత్నం చేస్తుంది మేనకోడలని, లోపల అడుగుపెడుతూ వే ముందుగా చెప్పాడు.

''ఓ... ఇవాళ ఫలహారమేనా? సెవెన్‌హిల్స్ వాడి మొక్కా?'' రాజశేఖరం ప్రశ్నకి తలఅడ్డంగా ఊపాడు సంజీవి.

''సెవెన్‌హిల్స్ వాడి మొక్కూ కాదు... ఎయిటీన్ స్టెప్స్ వాడి మొక్కూ కాదు... మా ఆవిడ ట్రిక్కు... శనివారం రాత్రి తను ఫలహారమేతింటుంది... తన కోసం ఏది చేసుకుంటే అదే నాకూ చేసిపడెయ్యచ్చని నాకూ ఇలా అలవాటు చేసేసింది... అంతే...''

''హోటల్లో ఏం లాగించి వొచ్చారు? కొక్కొరోకో పలావా?'' గొంతు తగ్గించి చాలా మెల్లిగా అడిగాడు రాజశేఖరం.

''ఉష్...'' మేనకోడలికి వినపడిపోతుందేమోనని కంగారుపడ్డాడు.

మావయ్యకీ, రాజశేఖరానికీ ఇద్దరికీ చెరోగదిలోనూ పక్కలువేసింది స్వరూప.

వాళ్ళు పక్కలమీద వాలాక తన గదిలోకి వొచ్చింది. గాలీ, వానా హోరు ఇవతలిగదిలో పిలిస్తే అవతలి గదిలోకి వినపడనంతగా ఉంది.

కళ్ళు మూసుకుపడుకుందేగానీ నిద్ర దరిదాపుల్లోకి రావట్లేదు.

ఏవేవో ఆలోచనలు చుట్టుముడుతున్నాయి.

ఈ రోజెందుకో మరీ మరీ గుర్తుకొస్తున్నాడు తండ్రి. బాల్యం తలపుకొస్తే బరువెక్కిపోతుంది గుండె.

వేదనలూ ఆవేదనలూ దించుకున్న గుండె...

ఒంటరి జీవితానికి విలవిలలాడిపోతున్న గుండె... ఈ గుండె ఆగిపోదెందుకనీ హఠాత్తుగా....

ఆలోచనల్లో పన్నెండు అవనే అయింది. ఎక్కడో చిన్నగా చప్పుడు మొదలైంది...



## పరిచయం

ఇద్దరు లాయర్లు ఆవేశంగా కోర్టులో వాదించుకుంటు న్నారు.

''నువ్వొబ్బు రలేని బదుద్దాయివి!'' మొదటివాడు.

''నువ్వో తెలివితక్కువ మరుగుజ్జువి!'' రెండో లాయర్.

''మీరు ఒకరిగురించి ఒకరు పరిచయం చేసుకోవడం అయింది కాబట్టి... ఇక కేసుగురించి మాద్దాం!'' అన్నారు జడ్జి వెంటనే

—జోకర్ (హైదరాబాద్)

అ(పయత్నంగా మంచం అంచుని గట్టిగా పట్టుకుంది. భయం వెయ్యకుండా ఉంటుందని రెండు కిటికీల తలుపులు గడియలు బిగించింది పడుకునేముందు.

ఈ చప్పుడు ఎక్కడినించి? మెల్లిగా కళ్ళువిప్పింది... చిత్తరువే అయింది ఎదురుగా కనిపించిన దృశ్యానికి... ఎదుట వెంటిలేటర్లోంచి దూసుకొచ్చింది ఓ చెయ్యి. ఇంతలావున... ఇంతంత పొడుగువేళ్ళతో... గోళ్ళతో... రాక్షసుడి చెయ్యిలా ఉంది... ఏమిటిది?... ముత్యాలు అన్నట్టు ఇదంతా తన (భమేనా? నిజమా?

ఇంతలో... (భమకాదు నిజమేనని నిరూపిస్తున్నట్టు కనిపించింది వెంటిలేటర్లోంచి వికృతమైన మొహం.

చలిజ్వరమొచ్చిన దానిలా వొణికిపోతూ కెవ్వున కేకపెట్టింది స్వరూప.

ఇంట్లో మావయ్య, రాజశేఖరం ఉన్నారన్న ధైర్యంతోకాబోలు గొంతులోంచి బయటికి వొచ్చింది ఆ కేక ఈ రోజు. ఇన్నాళ్ళుగా ఒంటిమీద చెయ్యివెయ్యనీయకుండా ముసులుకుంటున్న... తనని ఊరిస్తున్న... ఈ స్వరూపని ఇవాళ ఏమైనా సరే లొంగదీసుకోవాలన్న కోరికతో ని(దపోలేక, లేచి, అప్పుడే ఆమె గదిలో అడుగుపెట్టే చప్పుడు కాకుండా తలుపు గడియబిగిస్తున్న రాజశేఖరం గడియవేసి వెనక్కి తిరిగిచూశాడు.

వెంటిలేటరువైపు చూస్తూ వొణికిపోతోంది స్వరూప. తనూ చూశాడు అటువైపు... ఏమీలేదక్కడ... తన భయంలో తమన్న స్వరూపకి అతను తలుపు గడియవేయడం తెలిస్తేగా?

తను భయపడి వేసిన కేక విని అతనులోపలికి వొచ్చాడనుకుంది. ఒక్క ఉదుటున మంచం దిగింది. వొచ్చే ఏడుపుని దిగమింగుకుంటూ తను చూసినది చెప్పాలని (పయత్నించింది. ఆమెకేదో పీడకలవొచ్చి ఉంటుంది. అందుకే అంతలా భయపడిపోయింద ని తీర్మానించేసుకున్న రాజశేఖరం ఆమె చెప్పేది వినేస్థితిలో లేడు. జారిపోయిన ఆ చీరలో అందాలు... అదురుతున్న ఆ లేత పెదవులు... వెలుగుతున్న చిన్ని నీలిరంగు బల్బు కాంతిపడి మెరుస్తున్న ఆ మన్నని బుగ్గలు... మరి ఒక్కక్షణం కూడా నిలవలేకపోయాడు.

ధైర్యం చెప్తున్నట్టుగా కౌగిట్లోకి తీసుకున్నాడు ఆమెని. అతి సుతారంగా మంచం దగ్గరికి నడిపించుకెళ్లాడు. జరగబోతున్నదేమిటో తెలిసేసరికి... ఒక్కసారిగా భయం గియం ఎగిరిపోయాయి స్వరూపలో. (పతిఘటించింది...

బతిమాలింది... మొరపెట్టుకుంది... ఏడ్చింది...

ఎదిరించగల ఓపిక సన్నగిల్లింది... అలిసిపోయింది... చి(తహింస అనుభవించింది... నరకాన్ని చూసింది... చివరికి స్పృహకూడా పోగొట్టుకుంది...

"కాసేపటికి అదేవొస్తుంది తెలివి... రాకేం చేస్తుంది..." తనలోతనే గొణుక్కుంటూ ఆ గదిలోంచి బయటికి వెళ్ళిపోయాడు రాజశేఖరం.


* * *

తెల్లవారబోతున్న సమయంలో స్పృహవొచ్చింది స్వరూపకి. బరువుగా కనురెప్పలు విప్పిచూసింది. ఎంతో అస్వస్థత చేసినట్లుగా అనిపిస్తోంది ఒంట్లో. ఒక్కక్షణం అయోమయంగా అటూ ఇటూ చూసింది. వానాగాలీ తగ్గిపోయినట్టున్నాయి... ఎక్కడా చడీచప్పుడూ లేదు... రాత్రి జరిగిన సంఘటన మెల్లిమెల్లిగా రూపుదిద్దుకుంది మనోఫలకం మీద... చరాలున లేచి కూచుంది మంచమ్మీద. దుఃఖం ఆగలేదు... రెండుచేతుల్లో మొహం దాచుకుని ఏడుస్తూ ఉండిపోయింది కాసేపు.

తరంగాలు తరంగాలుగా ఎగిసిపడుతున్న దుఃఖోద్రేకాన్ని అదుపులో పెట్టుకుందుకు అమిత ప్రయత్నం చేస్తూ లేచింది. రెండు అడుగులు వేసేసరికి తూలినట్టయింది ఒళ్ళు. ఎదురుగా నిలువుటద్దంలో ప్రతిబింబం వెక్కిరించింది. చెరిగిపోయిన బొట్టు... ఊడిపోయిన జడ... విరబోసుకున్నట్టున్నాయి వెంట్రుకలు. భుజమ్మీద చిరిగిపోయిన జాకెట్టు... కుచ్చిళ్ళు ఊడిపోయి మంచమ్మీంచి నేలమీదికి జీరాడుతున్న చీర నామమాత్రంగా ఒంటిమీద ఓ పక్కగా కాస్త అంటిపెట్టుకుని ఉంది...

చెంపలమీద చారికలు కట్టిన కన్నీరు... పదిలంఖణాలు చేసినంతగా నీరసించిపోయిన మొహం. తన ప్రతిబింబాన్ని తనే నమ్మలేనట్టుగా చూసుకుంది స్వరూప... నెమ్మదిగా అడుగులో అడుగువేసుకుంటూ గదిలోంచి బయటికి వొచ్చింది. మావయ్య పడుకున్న గదిలోంచి మెల్లిగా మాటలు వినపడుతున్నాయి... అంటే... రాజశేఖరం కూడా ప్రస్తుతం ఆ గదిలో ఉన్నాడన్నమాట... తనకి తెలియకుండానే నడిచింది ఆ గదివైపు చప్పుడు చెయ్యకుండా. వాళ్ళ సంభాషణలో వినపడింది తన పేరు.

తలుపుపక్కన... గోడవారగా ఆ చీకట్లో నిలబడిపోయింది. మీరు చెప్పేదేవిటి? నాకేం అర్థం కావట్లేదు... మీరేకదా అన్నారు స్వరూప మిమ్మల్ని పెళ్ళిచేసుకుందుకు ఒప్పుకునేలా నేను చేస్తే నాకు వేలకివేలు ముట్టచెప్తానని?



## రోజుకి ముగ్గురు...

ప్రస్తుతం ప్రపంచంలో ఎంతమంది 'మిలియనియర్'లు ఉన్నారో తెలియదు కానీ... ప్రతిరోజూ ముగ్గురు మాత్రం ఈ మిలియనియర్ల జాబితాలో చేరుతున్నారు.

ఆ ముగ్గురిలో ఒకరు అమెరికన్ కావటం విశేషం! అందుకేనేమో... మన వాళ్ళంతా అమెరికా వెళ్ళి సెటిల్ అవుదామని ఉబలాటపడిపోతూ ఉంటారు! కంగ్రాట్స్ టూ టుడేస్ త్రీ న్యూమిలియనియర్స్!!

—జూపిటర్

"ఔను... అప్పుడలా అన్నాను... నిజమే... కాదనటం లేదు... నా భార్య మీద పంతంతో పట్టుదలతో అన్నాను. ఆ పంతంతోనే స్వరూప చుట్టూ తిరుగుతున్నాను. అంతేగానీ, మీ మేనకోడలి మీద ప్రేమ పొంగిపోయి మాత్రం కాదు..."

"మీరు మాట్లాడేది నాకు చాలావింతగా ఉంది"

"వింతగా ఉన్నా లేకపోయినా ఉన్నమాటే నేను చెప్తున్నాను. నా భార్య చాలా అందగత్తె. వాళ్ళమ్మా నాన్నలకి ఒక్కతే కూతురవటంవల్ల వాళ్ళ లక్షల ఆస్తికి తనే వారసురాలు. కొన్నాళ్ళుగా నాకూ, తనకీ పడటంలేదు. ఒకరోజు మా దెబ్బలాట చిలికి చిలికి గాలివాన అయింది. ఇద్దరం ఎలాపడితే అలా మాటలనేసుకున్నాం. నేను కాళ్ళ మీదపడి బతిమాలినా... తనలాంటి అందగత్తె, ఆస్తిపరురాలు నా బోటివాడిని చచ్చినా పెళ్ళిచేసుకోద ని, తనుకాబట్టి పిచ్చిదానిలా మోసపోయి నన్ను పెళ్ళిచేసుకున్నాననీ వాగింది నా భార్య నోటికొచ్చినట్టు. అందం, ఆస్తీ ఉన్న అమ్మాయిని నీ కళ్ళెదురుగానే మళ్ళీ పెళ్ళిచేసుకుంటా ను చూడమని సవాలు చేశాను. కోపంతో ఆవిడగారు పుట్టింటికి వెళ్ళిపోయింది. నేనొచ్చి పిలుస్తాననీ, బతిమాలుతాననీ ఎదురుచూస్తూ అక్కడే ఉండిపోయింది. నా పంతం కోసం నేను మీ మేనకోడలితో చనువుపెంచుకున్నాను. రెండురోజుల క్రిందట మా మావగారు కూతుర్ని తీసుకునివొచ్చాడు... కూతురి ప్రవర్తనకి తను క్షమాపణ చెప్పుకుంటూ నా కాళ్ళుపట్టుకున్నంత పనిచేశాడు. నేను బిజినెస్ టూర్ మీద విదేశాలకి వెళ్ళడానికి కావల్సినంత డబ్బు ఇస్తానన్నాడు... ఏర్పాట్లు అన్నీ తనే చేస్తానన్నాడు... నేనడిగితే కొండమీది కోతినైనా తెచ్చి ఇస్తానన్నాడు... తన కూతుర్ని మాత్రం ఏలుకోమన్నాడు. నా భార్య కూడా క్షమాపణ చెప్పుకుంది. అందుకని నా సవాల్ని వెనక్కి తీసుకున్నాను" గర్వంగా చెప్పుకున్నాడు రాజశేఖరం.

"అయ్యో రామ... ఒంటరిగా ఉండడానికి భయంపుడితే, మిమ్మల్ని పెళ్ళిచేసుకుందు కు తొందరగా సమ్మతిస్తుందన్న ఆశతో రాజన్నని ఓ నాటకం ఆడమన్నాను. ఆవిడగారెంత తొందరగా ఒప్పుకుంటే అంతత్వరగా మీరు నాకు ముట్టచెప్తానన్నది ముదుతుంది కదా..."

"ఇంతకీ ఏవిటా నాటకం?" కుతూహలం ధ్వనించింది రాజశేఖరం గొంతులో.

"మొదట రాజన్న ఒప్పుకోలేదు... కానీ... నేను సామదానభేదదండోపాయాలుపయోగి ంచి వాడిని నా దార్లోకి తెచ్చుకున్నాను... ఇంతకీ ఆ నాటకం ఏవిటంటే... రోజూ... అర్ధరాత్రుళ్ళు ఆ స్వరూప గది బయట చేరి చప్పుళ్ళు చేయటం... భయం పుట్టించేవేషాలు వేసుకుని బెదరగొట్టటం... దానిక్కావల్సిన సరంజామా వాడికి నేనే కొనిచ్చాను"

"భయంతో షాక్ తగిలి గుండె ఆగిపోతే?" మీ నాటకం బెడిసికొడితే ఏం చేసి ఉండేవాడివి అన్న భావం ఆ ప్రశ్నలో. నవ్వాడు సంజీవి. అలా జరిగితే... అపుడూ నాకు లాభమేగా? దాని తరపు కావల్సిన వాళ్ళు, దగ్గరివాళ్ళు నేను తప్ప ఎవరున్నారు? అదిపోతే

ఆస్తంతా నేనే స్వాహా చెయ్యచ్చుగా! అయినా... కష్టపడి నేను ప్లాన్‌వేస్తే మీరిలా తేల్చి చెప్పేస్తున్నారేవిటి పెళ్ళి చేసుకోవని...''

''నా సంగతి ఇప్పుడు నేనూ మీకు చెప్పానుగా? అయినా... పెళ్ళిచేసుకోకపోతే మాత్రవేంలెండి... ముందుముందు కూడా... ఇలాగే... మా ఆవిడకి తెలియకుండా రాకపోకలు సాగిస్తూనే ఉంటాను ఈ ఇంటికి... నేనంటే పడి చస్తుందిగా మరి స్వరూప... పైగా... ఇప్పుడు తనని పెళ్ళిచేసుకోడానికి ఎవడొస్తాడు?... నేనేదిక్కు తనకి...''

''అదికాస్త మొండిది... అలా ఇలా లొంగేఘటం కాదు''


''ఈ రాజశేఖరమూ తక్కువవాడేం కాదు... అందుకే రాత్రి దాన్ని లొంగదీసేసుకున్నాను... ఇంకనించీ నేనేదైవం దానికి...'' గర్వంగా మీసం మెలేశాడు రాజశేఖరం. నోరెళ్ళబెట్టాడు సంజీవి.

అంతావిన్న స్వరూప కళ్ళల్లోకి రక్తం ఉబికి వొచ్చింది... కోపంతో నరాలుచిట్లిపోతున్నట్టే ఉంది... గుండె దహించుకుపోతోంది...

మనసు మండిపోతోంది...

ఆ గదిలో మాట్లాడుకుంటున్న ఆ ఇద్దర్నీ పశువులతో పోల్చుకుందుక్కూడా మనస్కరించలేదు.

నిద్రలో నడుస్తున్న దానిలా ఊగిపోతూ వంటింట్లోకి నడిచింది. మూలనున్నకత్తిపీట



తీసింది. ఒక చేత్తో అది పట్టుకుంది. మరోచేత్తో చిన్న రోకలిబండ అందుకుంది. ఆవేశంతో పూనకం పూనినదానిలా అయిపోయింది.

ఒకప్పుడు అమాయకురాలు... నిర్మలమనస్కురాలు... నోరువిప్పిగట్టిగా ఎవరినీ గదమాయించలేనిది... ఎవరి బాధలూ కష్టాలూ చూడలేని సున్నితమైన హృదయం...

కానీ... కానీ... ఇప్పుడు... కోపం, బాధ, అవమానం, ఛీత్కారం, ఆవేశం అవధులుదాటిన హృదయం రగులుకుంటోంది కక్షతో... తట్టుకోలేక పోతోంది మనసు ఈ పరిస్థితిని... ఇంత మోసాన్ని... మేనకోడలన్న దయాదాక్షిణ్యాలు కూడాలేక తన జీవితంతో ఆడుకుంటున్న ఆ సంజీవి... కట్టుకున్న భార్యతో పంతాలుపట్టింపులకిపోయి మరో ఆడదాన్ని సర్వనాశనం చేసే ఆ రాజశేఖరం...

మనషులా వీళ్ళు?... కాదు... కాదు... మనుషుల రూపాల్లో ఉన్న పరమ కిరాతకులు... బతకడానికివీల్లేదు... వీళ్ళు బతకడానికి వీల్లేదు... భద్రకాళిలా విరుచుకుపడింది స్వరూప...

మరి కాసేపట్లో మహిషాసురుల మరణమందిరమైంది ఆ ఇల్లు. మృత్యువు వికటాట్టహాసం భయంకరంగా ప్రతిధ్వనించింది. మహిషాసుర మర్దనిలా వీరవిహారం చేసిన స్వరూప రెండు చేతుల్లో మొహం దాచుకుని కుప్పలా కూలిపోయింది ఆవేశం ఆవిరైపోయాక.

* * *

కటకటాల్లోపల స్వరూప... కటకటాలకివతల శ్రీనాథ్ ... ఒకరి మొహంలోకి ఒకరు చూసుకుంటూ... ఒకరి కళ్ళలో భావాలు మరొకరు చదవడానికి ప్రయత్నిస్తూ...

అతని చేతిలో కాగితాలు...

ఆమె జైలునించి విడుదలైవొచ్చేవరకూ ఆస్తిపాస్తుల వ్యవహారాలన్నీ చూసే సర్వహక్కులూ అతని చేతుల్లో పెడుతున్నట్టుగా ఆమెరాసి సంతకం పెట్టిన కాగితాలు... అవి అతనికి ఎంతో బరువుగా తోస్తున్నాయి...

కానీ... ఆమె కోసం... ఏనాటినించో తన హృదయంలో పదిలంగా ప్రతిష్ఠించుకున్న ఆమె కోసం... తన ఆరాధ్యదేవత కోసం ఎంత బరువునైనా... ఎటువంటి బరువునైనా స్వీకరించడానికి మనసా వాచా కర్మణా సంసిద్ధుడే అతను...

ఎటొచ్చీ... వాళ్ళిద్దరూ ఎక్కవలసిన బస్సు ఒక జీవితకాలం లేటు.

యావజ్జీవ ఖైదు ఆమెకి...

యావజ్జీవ నిరీక్షణ అతనిది.

(అయిపోయింది)